అనుదినం... జనస్వరం

మెదక్-సిద్దిపేట-సంగారెడ్డి

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మన గజ్వేల్ - మన కాంగ్రెస్

నియోజకవర్గ ప్రత్యేక అనుబంధం




08 పేజీలు | గురువారం 14 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com









వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- పేదలకు అన్ని సంక్షేమ పథకాలు అమలు
- రాహుల్ గాంధీ నేతృతంలో దేశం, రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్..
- టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

ఏఐసీసీ నేత సోనియా గాంధీ సూచనలు, సలహాలు పాటిస్తూ.. యువనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో జరుగుతున్న సభలు సమావేశాల్లో ప్రజలకు వివరిస్తున్నారు. గతేడాది కాలంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో దేశంలో పుంజు కుందన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర వల్ల దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పవనాలు వీస్తున్నాయని అధికారం మాదేనని చెప్పుకొస్తున్నారు. టీపీసీసీ అధ్యక్షులుగా బాధ్య తలు చేపట్టిన రేవంత్‌రెడ్డి.. గజ్వేల్ పట్టణంలో తొలిసారిగా లక్ష మందితో దళిత గర్జనలు ఏర్పాటు చేశారు. తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఎండగట్టారు. రాష్ట్ర వ్యాప్తంగాఅనేక కార్యక్రమా లను తీసుకుంటూ ముందు వెళు తున్నామని పలు సభల్లో రేవంత్‌రెడ్డి స్పష్టం చేస్తున్నారు. వరంగల్‌లో రైతు డిక్లరేషన్, హైదరాబాదులో యూత్ డిక్లరేషన్, మేడ్చల్ జిల్లా చేవెళ్లలో దళిత డిక్లరేషన్ ప్రకటిం చారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, గిట్టుబాటు ధర వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నదని ఘంటాపథంగా చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామని రైతన్నకు భరోసానిస్తున్నారు. ఇందిరమ్మ, రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామన్నారు. భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఏడాదికి ఎకరాకు రూ.12,000 ఇస్తామన్నారు. భూమిలేని నిరుపేదలకు ప్రతేడాది రూ.12,000 ఇస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అన్ని పంటలకు గిట్టుబాటు ధర చెల్లించి కొనుగోలు చేస్తామని హామీలు ఇస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమంలో పూర్తిగా విఫలమైందని పలు సభల్లో ప్రజలకు వివరిస్తున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం పేదలకు అందడం లేదన్నారు. అధికారంలోకి వచ్చి పదేండ్లు అవుతున్నా పేదల సంక్షేమాన్ని పట్టించుకోలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాల అమలు చేస్తామని రేవంత్‌రెడ్డి హామీ ఇస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వంలో ఏ పథకం కూడా ప్రజలందరికి చేరడం లేదన్నారు. దళితులను పూర్తిస్థాయిలో మర్చిపోయింద న్నారు. గతంలో రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడే దళిత సంక్షేమ అమలు చేశారని గుర్తు చేస్తున్నారు. ధరణి తీసుకొచ్చి ప్రజలను, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నా రని మండిపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేస్తామన్నారు. ధరణి మూలంగా రైతులకు ఒరిగిందేమీ లేదన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి కల్పించలేదన్నారు. నిరుద్యోగ సమస్య తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గజ్వేల్ నియోజక వర్గంలో మల్లన్న సాగర్ నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం రావాల్సిన ప్యాకేజీ ఇంతవరకు అందలేదన్నారు. నిర్వాసితులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం వారిని పట్టించుకోవడం లేదన్నారు. నిర్వాసితు లను వారి గ్రామాల నుంచి ఖాళీ చేయించి.. గజ్వేల్ పట్టణ ంలో నాణ్యతాలేమిగా నిర్మించిన ఇండ్లలో పడేశారని మండి పడ్డారు. మల్లన్న సాగర్ ఉద్యమాన్ని కాంగ్రెస్ పార్టీ ముం దుండి నడిపించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోనే నిర్వాసితులకు సరైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకుంటున్నారన్నారు.

అవకాశం ఇస్తే.. సేవ చేస్తా

- బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యం..
- అన్ని వర్గాల ప్రజలకు సేవ చేస్తా
- నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యం..
- ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటా

నవతెలంగాణతో మాదాడి జశ్వంత్‌రెడ్డి





కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గజ్వేల్ నియోజకవర్గం అసెంబ్లీ టికెట్ నాకు కేటాయిస్తే.. ప్రజల దీవెనతో గెలుపొంది నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరంగా సేవ చేస్తా. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తా. కాంగ్రెస్ పార్టీ సలహాలు, సూచనలు పాటిస్తూ.. ప్రతినిత్యం ప్రజాసేవలో ఉంటాను.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంతో రాజకీయంగా తన కుటుంబా నికి అనుబంధం ఉన్నదని పీసీసీ డెలిగేట్ సభ్యులు మాదాడి యశ్వంత్‌రెడ్డి తెలిపారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ తనకు గజ్వేల్ నుంచి ఎమ్మెల్యే టికెట్‌ను కేటాయిస్తే.. ప్రజా ఆశీర్వాదంతో విజయం సాధిస్తానని.. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానన్నారు. నవతెలంగాణకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ..

తన తండ్రి రంగారెడ్డికి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక రాజకీయ అనుబంధం ఉన్నది. అమెరి కాలో ఉద్యోగం చేస్తున్న నేను.. ఓ బిజినెస్ ట్రిప్‌లో భాగంగా 1996లో ఢిల్లీకి వచ్చాను. పవర్ లాంప్ కనెక్షన్‌లో భాగంగా 1998లో హైదరాబాద్‌కు వచ్చాను. ఆ రెండు పర్యటనల్లో రాజకీయంపై ఆసక్తి వచ్చింది. ఈ నేపథ్యంలో 1999లో మెదక్ పార్లమెంట్ స్థానం కోసం ప్రయత్నించగా.. వేరే వారికి అవకాశం దక్కింది. నాటి నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ వచ్చాను. ప్రస్తుతం పీసీసీ డెలిగేట్ స్థాయి చేరుకుని.. కొనసాగుతున్నాను.

నా తండ్రి మాజీ ఎమ్మెల్సీ మాదాడి రంగారెడ్డి ప్రత్యేక దృష్టితో గజ్వేల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. పాత తాలూకా పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేసింది. గజ్వేల్ పాత తాలూకా పరిధిలో జరిగిన అభివృద్ధిపై రంగారెడ్డి (నా తండ్రి) ముద్ర ఎనలేనిది. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి ఇందిరా గాంధీకి నా తండ్రి అత్యంత సన్నిహితులుగా ఉండేవారు. దీంతో గజ్వేల్ అభివృద్ధి అద్భుతంగా జరిగింది.

గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని..

గజ్వేల్ ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో 2009 నుంచి గజ్వేల్ నియోజ కవర్గంలోని ప్రజలకు అందుబాటులో ఉంటున్నాను. నియోజకవర్గంలో 175 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నది. పదేండ్లు అధికారం లేనప్పటికీ అధికా రం చెక్కుచెదరలేదు. కాగా నియోజకవర్గంలోని ఉమ్మడి ఏడు మండలాల్లో పార్టీ ఆదేశాలను, కార్యక్రమాలను విజయ వం తం చేస్తూ ముందుకు వెళ్తున్నాను. 2023 అధికారమే లక్ష్యం గా కాంగ్రెస్ పార్టీ కార్య కర్తలు, నాయకులు పనిచేస్తు న్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఆరు నెలల పాటు భారత్ జోడో యాత్ర అద్భు తంగా సాగింది. పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలతో యాత్ర ముందుకు సాగింది. నియోజకవర్గంలో పార్టీ క్యాడర్ ఎంత బలంగా ఉన్నదో ఆ యాత్రను చూస్తే అర్థం అవుతుంది.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. నిరుపేద లందిరికీ ఇండ్లు నిర్మించి ఇస్తాం. చాలా గ్రామాల్లో ఇప్పటికి రోడ్లు లేవు.. అన్ని గ్రామాలకు రోడ్లు నిర్మించి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తాం. దళితులకు, బీసీలకు, మైనార్టీలకు, ప్రత్యేక పథకాలు తీసుకొస్తాం. అన్ని సామాజిక వర్గాలకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుంది. ముఖ్యంగా దళితుల అభ్యున్నతికి పార్టీ పాటుపడుతుంది. నాకు అవకాశం ఇస్తే గజ్వేల్‌లో ఎమ్మెల్యేగా గెలిచి

మిగతా 2లో

అవకాశం ఇస్తే.. సేవ చేస్తా

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను అమలు చేస్తా. నేను చేస్తున్న పార్టీ కార్యక్రమాలతో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు దగ్గరవుతున్నది. నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిషలు కృషి చేస్తున్నా. కార్యకర్తల సాధక బాధలు తెల్సుకు ంటూ అందరికీ అండగా ఉంటున్నా. కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో పూర్వ వైభవం తీసుకొస్తా. ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో ప్రజల నుండి పార్టీకి అపూర్వ స్పందన వస్తున్నది. అంతేకా కుండా నేను మాజీ ఎమ్మెల్సీ మాదాడి రంగారెడ్డి కొడుకుగా ఇంటిం టికి వెళ్లిన ప్పుడు ప్రజలు దీవిస్తున్నారు. నా తండ్రి హాయంలో జరిగిన అభివృద్ధిని నాకు వివరిస్తున్నారు.నియోజకవర్గంలో పార్టీకి రోజురోజుకూ మైలేజ్ పెరుగుతున్నది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందాయని.. ఇందిరమ్మ ఇల్లు వచ్చాయని పేదలు గుర్తు చేస్తున్నారు. నియోజకవర్గంలో అనేక గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు ఇప్పటికి ఉన్నాయని.. అందులోనే నివసిస్తున్నామని చెప్పినప్పుడు ఎంతో సంతోషం అనిపి స్తున్నది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రతి పేదవారికి న్యాయం జరిగింది. గ్రామాల్లో బడి, గుడి, ప్రభుత్వ కార్యాల యాల నిర్మాణాలు అప్పుడే జరిగాయని స్థానిక ప్రజలు గుర్తు చేస్తున్నారు. అంతే కాకుండా ఆది నుంచి కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజక వర్గంలో ఎక్కువసార్లు అధికారంలో ఉండి చేసిన సేవలను ప్రజలు గుర్తు చేస్తున్నారు. 2023లో కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకొస్తే చేపట్టే అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ఇంటింటి కాంగ్రెసులో భరోసా ఇస్తున్నాం. నిత్యం ప్రజల్లో ఉండి.. వారి సమస్యలు తెలుసుకుంటున్నాను. ప్రభు త్వ అధికారులపై ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో ఒత్తిడి తీసుకొస్తున్నాను. అధికారం ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల మధ్యే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. తన తండ్రి రంగారెడ్డికి అతి సన్నితులుగా ఉన్న కుటుం బాలు ఇంకా కాంగ్రెస్ కుటుంబాలు గానే ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆ కుటుంబాలన్నీ అండగా ఉంటాయి. గజ్వేల్ నియోజకవర్గంలో 35 వేల వరకు కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు ఉన్నది. కొత్త రాజ కీయ పార్టీలు ఎన్ని వచ్చినా ఇక్కడ కాంగ్రెస్ పార్టీ చెక్కు చెదరలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం మాత్రం ఖాయం.









ఇంటింటికీ కాంగ్రెస్.. భారత్ జోడో యాత్రలో

ప్రజలను పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం..

కేంద్ర బీజేపీ సర్కార్.. ప్రజలను పట్టించుకోవడం లేదు. ధరలను విపరీతంగా పెంచుతూ సామాన్య ప్రజల నడ్డీ విరుస్తున్నది. పదేండ్లుగా అధికారంలో ఉండి పెట్టుబడి దారులకు, కార్పొరేట్ అనుకూలంగా వ్యవహరిస్తున్నది. ఎర్ర తివాచీలు పరిచి వారికి ఆహ్వానం పలుకుతున్నది. కానీ పేదలను మాత్రం పట్టించుకున్న పాపాన పోలేదు. గ్యాస్, పెట్రోల్ ధరలు విపరీతంగా పెంచి.. ఎన్నికల సీజన్ రాగానే కొంత మేర తగ్గిస్తుండడం ప్రజలు గమనిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్తారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ జోడో యాత్రలో ప్రజలకు వివరించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో రాహుల్ గాంధీ జోడోయాత్ర విజయవంతంగా సాగింది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించాలి..

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్క రించాలి.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలి. గజ్వేల్ నియోజకవర్గంలో పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి. ఇప్పటివరకు పంచిన డబల్ బెడ్ రూమ్‌లు నాణ్యతగా లేవు. యువతకు ఉపాధి కోసం పరిశ్రమలు తీసుకురావాలి. ప్రాజెక్టులలో భూములు, ఇల్లు కోల్పోయిన వారికి నిర్మించిన మల్లన్న సాగర్ కాలనీలో అనేక సమస్యలు ఉన్నాయి. వారికి భూమికి భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కొస్తే మల్లన్న సాగర్ నిర్వాసితులకు అన్ని వసతులు కల్పిస్తాం. మల్లన్న సాగర్ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీ కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. మల్లన్న సాగర్ నిర్వాసితుల న్యాయమైన డిమాండ్‌లు పరిష్క రించాలని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా పని చేసిన దామోదర్ రాజనర్సింహ ఉద్యమించారు. తెలంగాణ ప్రభుత్వ వైఫల్యాలపై రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు ధర్నా లు, రాస్తారోకోలు, సభలు సమావేశాలు నిర్వ హించి ఉద్యమాలు చేపట్టాం. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల వైఫల్యం చెల్లిందని గజ్వేల్‌లో దళిత గర్జన ఏర్పాటు చేసి.. గుర్తు చేశాం. దళితులకు మూడెకరాల స్థలం ఇస్తానని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని దళితులకు ఇవ్వలేక పోయారు. కాబట్టి ప్రజలు క కాంగ్రెస్ ప్రభుత్వాన్నే కోరుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకే వస్తేనే అభివృద్ధి జరుగుతుందని వారికి అర్థమైంది. 2023లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం పక్కా.

పేదలను అక్కున చేర్చుకుంటున్న జశ్వంత్‌రెడ్డి



చేయూతగా..



నవతెలంగాణ-గజ్వేల్

పేదలంటే జశ్వంత్‌రెడ్డికి ప్రాణం.. పేదల సాధక బాధలు విని వారిని ఆర్థికంగా, సామాజికంగా అక్కున చేర్చు కుంటున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో 2009 నుండి నిరంతరం అందుబాటులో ఉంటూ.. అన్ని గ్రామాల్లో పార్టీ కార్య కర్తలే కాకుండా, పేదల కష్టసుఖాలు తెలుసుకుంటున్నారు. ఆర్థికంగా లేకపోతే తగిన సాయం అందించి వారికి కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తుంటారు. బియ్యం, నిత్యవసర వస్తువులు, ఇంటి నిర్మానులకు సాయం అందిస్తున్నారు. కోవిడి సమయంలో అనేకమంది పేదలకు ఆయన సాయం అందించారు. నియోజ కవర్గంలో అన్ని మండలాలకు వెళ్లి పార్టీ కార్యకర్తలకు వచ్చే కష్టాల్లో పాలు పంచుకొని వారు కావలసిన ఆర్థిక సాయం అందిస్తారు. అదే గ్రామంలో పేదల పరిస్థితిని అడిగి తెలుసుకుని వారికి సాయం చేస్తారు. పేద ఇంటిలో పెళ్లి జరిగితే లక్ష రూపాయల వరకు సాయం అందించిన సందర్భాలు కోకొల్లలుగా ఉన్నాయి. అంగవైకల్యం ఉన్నవారికి కావాల్సిన ద్విచక్ర వాహనాలు, సైకిళ్లు చాలా మందికి ఇప్పించారు. రంజాన్, దసరా, బతుకమ్మ ఇతర పండుగలకు పేదలకు బట్టలు పంపిణీ చేయడమే కాకుండా పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని తగిన సాయం కూడా అందించారు. గ్రామాల్లో జశ్వంత్ రెడ్డి రాక కోసం ప్రజలు ఎదురుచూస్తుంటారు. దీంతో కాంగ్రెస్ పార్టీకి నియోజకవర్గంలో మైలేజ్ వస్తుందనే చెప్పాలి. ప్రతిరోజు ఏదో ఒక గ్రామాన్ని, మండలంలో పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. వర్షాకాలంలో ఇల్లు కూలిపోయిన సందర్భాల్లో లక్షల రూపాయలు పేదలకు పంపిణీ చేసి ఇల్లు నిర్మించిన సంఘటనలు ఉన్నాయని చెప్పాలి. బాధిత కుటుంబాలకు బాసటగా నిలుస్తున్నారు. మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డి రాజకీయ వారసుడిగా రంగంలో ఉండి ఆయన పేరును ప్రతిష్టలను మరింత పెంచుతున్నారు. రంగన్న కొడుకు అంటూ ఆప్యాయత అనురాగంతో గ్రామాల్లో పిలుస్తున్నారు. దనీక, పేద అన్న తేడా లేకుండా అందరు ఇండ్లలోకి వెళ్లి కుటుంబ సభ్యుల్లో కలిసిపోయి మాట్లాడుతుంటారు. 2009 నుంచి ఇప్పటివరకు నియోజకవర్గంలో ఉంటూ పేదలు ఆదుకుంటున్నారు. చదువుకునే పేద విద్యార్థులకు పుస్తకాలు, ఆర్థిక సాయం అందిస్తుంటారు. ముఖ్యంగా పేద విద్యార్థులంతా పై చదువు చదవాలని ఆ కుటుంబాలకు సూచిస్తూ ఆర్థిక సాయం అందించారు. దేవాలయాలకు, కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు లక్ష రూపాయలు సాయం అందిస్తారు. మంచితనంతో గ్రామాలకు వెళ్తున్న జశ్వంత్ రెడ్డి ఆకట్టుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ శ్వాసగా ముందుకు వెళున్నారు. బడుగు బలహీన వర్గాల ఆప్యాయతగా పలకరిస్తూ వారికున్న కష్టాలను అడిగి తెలుసుకుంటున్నారు. అందుబాటులో ఉన్న కమ్యూనికేషన్ మూలంగా గ్రామాల్లో ఏ చిన్న విషయం జరిగిన క్షణాల్లో జశ్వంత్ రెడ్డికి కార్యకర్తలు చేరవేస్తున్నారు. రాత్రింబవళ్లు అనకుండా అక్కడికి చేరుకొని వారి కష్టాలను పంచుకుంటున్నారు. పెళ్లిళ్లకు, పేరంటాలకు తగిన సమయం కేటాయించి వెళుతున్నారు. కార్యకర్తలకు ఆపద వస్తే సొంత వాహనం ఇచ్చి ఇంటికి పంపిస్తుంటారు. ఏ కష్టమొచ్చిన క్షణాల్లో అక్కడు ఉంటున్నారు. ప్రజల్లో మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇస్తే ప్రజలకు అందుబాటు ఉండి మరిన్ని సేవలు చేస్తానని ఆయన చెబుతున్నారు. అన్ని సామాజిక వర్గాలకు కష్టం వచ్చినప్పుడు పెద్దన్న పాత్ర పోషిస్తున్నారు. మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డి కుమారుడిగా అందరికీ సుపరిచితుడు కావడంతో ఆయనకు కలిసి వస్తుందని చెప్పాలి. గ్రామంలో జరిగే దసరా, దీపావళి ,బతుకమ్మ, పీర్ల పండుగ, రంజాన్, బక్రీద్, సంక్రాంతి తదితర పండుగలకు కార్యకర్తల పిలుపుమేరకు వెళుతుంటారు. కార్యకర్తల చేత ఆప్యాయత అనురాగంతో అన్నయ్యా అని పిలుస్తుంటారు.

సంక్షేమ పథకాల డిక్లరేషన్





సరూర్‌నగర్ డిక్లరేషన్..

నవతెలంగాణ-మర్కుక్, ప్రజ్ఞాపూర్

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ తమ పార్టీ డిక్లరేషన్ ప్రకటించింది. పార్టీ అధికారంలోకి రాగానే అమలు పరిచే కార్యాచరణను అందులో పొందుపరిచింది. ఈ డిక్లరేషన్‌ను ఏఐసీసీ సంయుక్తంగా బలపరిచింది. కాగా డిక్లరేషన్ కార్యక్రమానికి ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున ఖర్గే, తెలంగాణ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డితో పాటు పార్టీ ముఖ్య కార్యవర్గం, రాష్ట్ర నాయకులు హజరయ్యారు.

హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన యువ సంఘర్షణ సభలో.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ సమక్షంలో టీపీసీసీ రేవంత్ రెడ్డి యూత్ డిక్లరేషన్ ప్రకటించారు. ఈ డిక్లరేషన్‌లో ప్రధానంగా 5 హామీలను కాంగ్రెస్ పార్టీ ప్రస్తావించింది. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేసిన రేవంత్‌రెడ్డి.. సర్కారు ఏర్పాటు చేశాక నిరుద్యోగులు, యువత, అమరవీరుల కోసం ఎలాంటి హామీలు అమలు చేయనున్నారో వివరించారు.

అమరవీరుల కుటుంబాలకు గౌరవ పెన్షన్..

తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో ప్రాణాలు అర్పించిన యువతీ, యువకులను ఉద్యమ అమరవీరులుగా గుర్తించి, వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు, తల్లి లేదా తండ్రి లేదా భార్యకు రూ. 25 వేల నెలవారీ అమరవీరుల గౌరవ పెన్షన్ అందజేయనున్నట్టు ప్రకటించారు. దీంతో పాటు, ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన కేసులను ఎత్తివేస్తామని ప్రకటించారు. వాళ్లందరికీ జూన్ 2న తెలంగాణ ఉద్యమకారులుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు అందజేస్తామని తెలిపారు.

ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాల భర్తీ..

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. మొదటి ఏడాదిలోనే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ చేస్తామని హామీ ఇచ్చింది. ప్రతీ ఏడాది జూన్ 2 నాటికి అన్ని శాఖలలోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి, సెప్టెంబర్ 17 లోపు నియామకాల పూర్తి చేస్తామన్నారు.

రూ.4 వేల నిరుద్యోగ భృతి..

నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే వరకు ప్రతి నెలా రూ. 4,000 నిరుద్యోగ భృతి చెల్లిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. ప్రత్యేక చట్టంతో టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేసి యూపీఎస్సీ తరహాలో పునరుద్ధరణ చేస్తామన్నారు. కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు సెంట్రలైజ్డ్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌ను ఏర్పాటు చేసి,7 జోన్లలో ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లను, ప్రతీ జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను నెలకొల్పుతామన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ రాయితీలు పొందిన ప్రైవేట్ కంపెనీల్లో తెలంగాణ యువతకు 75 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని డిక్లరేషన్‌లో ప్రకటించారు. తెలంగాణలోని విద్య, ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు యూత్ కమిషన్‌ను ఏర్పాటు చేసి, రూ. 10 లక్షల వరకు వడ్డీ లేని రుణ సదుపాయ కల్పిస్తామని తెలిపారు. ప్రత్యేక గల్ఫ్ విభాగం ఏర్పాటుతో గల్ఫ్ ఏజెంట్ల నియంత్రణ, గల్ఫ్ దేశాల్లో మెరుగైన ఉపాధి కల్పనతో పాటు, గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఫీజు రియంబర్స్‌మెంట్ , మెరుగైన ఉన్నత విద్య..

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల విద్యార్థులందరికీ ఫీజుఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకంతో పాటు, పాత బకాయిలు పూర్తిగా చెల్లిస్తామన్నారు. పాలమూరు, తెలంగాణ, మహాత్మా గాంధీ, శాతవాహన యూనివర్సిటీలను ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీలుగా మార్చడంతో పాటు, ఆదిలాబాద్, ఖమ్మం, మెదక్ లో నూతన ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీల ఏర్పాటు చేస్తామన్నారు. బాసరలోని రాజీవ్ గాంధీ ట్రిబుల్ ఐటీ తరహాలో 4 నూతన ట్రిబుల్ ఐటీలను ఏర్పాటు చేసి, గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు. అమెరికాలోని ఐఎంజీ అకాడమీ తరహాలో అన్ని వసతులతో కూడిన ప్రపంచస్థాయి క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసి, గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం. పోలీసు, ఆర్టీసీ ఉద్యోగుల పిల్లల కోసం వరంగల్, హైదరాబాద్లలో 2 విద్యాలయాలను ఏర్పాటు చేసి, 6వ తరగతి నుండి పట్టభద్రులయ్యేవరకు నాణ్యమైన విద్యను అందించనున్నట్లు తెలిపారు.

విద్యార్థినులకు ఫ్రీ స్కూటీల పంపిణీ..

రాష్ట్రంలో యువ మహిళా సాధికారత కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, అందుకోసం18 ఏండ్లు పైబడి చదువుకొనే ప్రతీ యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ల అందజేయనున్నట్లు డిక్లరేషన్‌లో పేర్కొన్నారు.

వరంగల్ రైతు డిక్లరేషన్..

వరంగల్‌లో నిర్వహించిన రైతు సంఘర్షణ సభలో అగ్రనేత రాహుల్‌గాంధీ సమక్షంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రైతుల కోసం వరంగల్ డిక్లరేషన్‌ను ప్రకటిం చారు. అందులోని ప్రధానంశాలు.. రూ.2 లక్షల రుణమాఫీ చేస్తాం. కాంగ్రెస్ 'వరంగల్ రైతు డిక్లరేషన్'లో హామీలు.. కౌలు రైతులకూ ఏటా రూ.15 వేలు పెట్టుబడి సాయం అం దిస్తాం. ప్రధాన పంటలన్నింటికీ మెరుగైన మద్దతు ధరలు కల్పిస్తాం. చట్టపరమైన అధికారాలతో 'రైతు కమిషన్' ఏర్పాటు.



ఏకకాలంలో రూ.2 లక్షల రైతు రుణమాఫీ..

భూమి ఉన్న రైతులు, కౌలు రైతులకు ఇందిరమ్మ రైతు భరోసా పథకం పేరిట ఏటా ఎకరానికి రూ.15 వేల చొప్పున పెట్టుబడి సాయం అందజేస్తామన్నారు. ఉపాధి హామీ పథకం కింద నమోదు చేసుకున్న భూమి లేని రైతులకు ఏటా రూ.12 వేల ఆర్థిక సాయం చేయనున్నట్లు పేర్కొన్నారు. వరి, పత్తి, మిర్చి, చెరుకు, పసుపు తదితర పంట లకు మెరుగైన గిట్టుబాటు ధర.. రైతు పండించిన చివరి గింజ వరకు రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోళ్లు చేస్తామన్నారు. మూసివేసిన చెరుకు కర్మాగారాలను తెరిపిస్తామని, గత ప్రభు త్వాలు ఇచ్చి మరచిన పసుపు బోర్డు హామీ ఏర్పాటుకు తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు పరిచి రెండు పంటలు పండించే రైతులకు ప్రయోజనం చేకూర్చేలా చర్యలు చేపడతామన్నారు. మెరుగైన పంటల బీమా పథకం అమలు చేస్తూ, శరవేగంగా పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు సత్వరమే పరిహారం అందేలా తగు ఏర్పాట్లను చేస్తామ న్నారు. రైతుకూలీలు, భూమి లేని రైతులకు కూడా రైతు బీమా వర్తింపు చేస్తామన్నారు. వ్యవసాయానికి ఉపాధి హామీ పథకం అనుసంధానం చేసి రైతులకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. పోడు భూములు, అసైన్డ్ భూములకు యాజమాన్యహక్కుల కల్పించి పట్టాలను అందజేస్తామన్నారు. రైతుల పాలిట శాపంగా మారిన 'ధరణి' పోర్టల్ ను అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని, అన్ని రకాల భూములకు రక్షణ కల్పించే విధంగా సరికొత్త రెవెన్యూ వ్యవస్థ ఏర్పాటు చేస్తామన్నారు. రైతుల ఆత్మహత్యలకు కారణమైన నకిలీ విత్తనాలు, పురుగు మందుల విక్రేతలపై కఠిన చర్యలు, పీడీ యాక్ట్ కింద కేసులు. సదరు సంస్థలు, వ్యక్తుల ఆస్తులను జప్తు చేసి నష్టపోయిన రైతులకు అందించేలా నిబంధనలను వర్తింప చేస్తామన్నారు. అవినీతికి తావు లేకుండా నిర్దిష్ట కాల పరిమితిలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి చేసి, రైతు హక్కుల పరిరక్షణ కోసం చట్టపరమైన అధికారాలతో రైతు కమిషన్' ఏర్పాటు చేస్తామన్నారు. భూముల స్వభావం, వాతావరణ పరిస్థి తులకు అనుగుణంగా తగిన పంటల ప్రణాళిక. వ్యవసాయాన్ని పండుగగా మార్చేలా ప్రణాళికలు తయారు చేసి అమలు చేస్తామని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామన్నారు.

కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్..

కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల సభలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించింది. సోనియా గాంధీ సూచనలతో ఎస్సీ, ఎస్టీ డిక్లకేషన్ ప్రకటిస్తున్నట్టు రేవంత్ రెడ్డి తెలిపారు. అన్ని ప్రభుత్వ కాంట్రాక్టులలో ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. దళితులు, గిరిజనులను ఆదుకోవడానికి ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటిస్తునా ్నమన్నారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే సమక్షంలో రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ప్రకటించారు. ఎస్సీల రిజర్వేషన్లు 18 శాతానికి పెంపు, ఎస్సీ వర్గీకరణ కోసం చర్యలు తీసుకుంటాం. ఇందిరమ్మ పక్కా ఇళ్ల పథకం ద్వారా ఇళ్లులేని ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.6 లక్ష లు అందజేత. అసైన్డ్ భూముల పునరుద్ధరణ-సమాన హక్కులు, బీఆర్ఎస్ ప్రభుత్వం గుంజుకున్న ఎస్సీ, ఎస్టీల అసైన్డ్ భూములను తిరిగి లబ్ధిదారులకు అన్ని హక్కులతో పునరుద్ధరణ. భూసేకరణ చట్టం 2013 ప్రకారం భూముల ను సేకరించినప్పుడు, అసైన్డ్ భూములకు పట్టా భూములతో సమానంగా పరిహారం. పోడు పట్టాల పంపిణీ - సోనియా గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ తెచ్చిన అటవీ హక్కుల చట్టా న్ని పటిష్టంగా అమలు చేసి, అర్హులైన అందరికీ పోడు భూవ ఖల పట్టాలు పంపిణీ. మూడు ఎస్సీ కార్పొరేషన్ల ఏర్పాటు -మాదిగ, మాల, ఇతర ఎస్సీ ఉపకులాలకు కొత్తగా 3 ఎస్సీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి, ప్రతి ఏడాది ఒక్కో కార్పొరే షన్‌కు రూ.750 కోట్ల నిధుల మంజూరు. సమ్మక్క సారలమ్మ గిరిజన గ్రామీణాభివృద్ధి పథకం కింద ప్రతి గూడెం, తండా గ్రామ పంచాయతీలకు ఏటా రూ.25 లక్షలు కేటాయింపు. అన్ని ప్రభుత్వ కాంట్రాక్టులలో ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం. ప్రతి ఏడాది ఒక్కో కార్పొరేషన్‌కి రూ.750 కోట్ల నిధులు కేటాయింపు. అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు 12 లక్షల ఆర్థిక సాయం. రాష్ట్రంలో కొత్తగా ఐదు ఐటీడీఏలు ఏర్పాటు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు పదో తరగతి పాస్ అయితే రూ.10 వేలు ఆర్థిక సాయం. రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టల్స్, విదేశాల్లో విద్య - ప్రతి మండలంలో ఒక గురుకులం ఉండేలా ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు. గ్రాడ్యుయేషన్, పీజీ చదివే ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు వసతి కల్పిస్తాం.

1. **ఎస్సీ రిజర్వేషన్లు పెంపు :** జనాభా దామాషా ప్రకారం.. ఎస్సీల రిజర్వేషన్లు 18 శాతానికి పెంపు. ఎస్సీ రిజర్వేషన్లల్లో ఏ,బీ,సీ,డీ వర్గీకరణకు చర్యలు.
2. **అంబేద్కర్ అభయ హస్తం :** ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు 12 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేత. వచ్చే అయిదేళ్లల్లో ప్రతి బడ్జెట్‌లోనూ దీనికి సరిపడేలా నిధులు కేటాయింపు. పూర్తిస్థాయిలో పథకం అమలు.
3. **ప్రత్యేక రిజర్వేషన్లు :** ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్, అన్ని కాంట్రాక్టుల్లో ఎస్సీ-18, ఎస్టీ-12 శాతం రిజర్వేషన్లు. ప్రైవేటు విద్యా సంస్థలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందే ప్రైవేట్ కంపెనీల్లో రిజర్వేషన్ల కల్పన.
4. **ఇందిరమ్మ పక్కా ఇళ్ల పథకం :** ఈ పథకం కింద ఇళ్లు లేని ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికీ ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి ఆరు లక్షల రూపాయల ఆర్థిక సాయం.
5. **అసైన్డ్ భూముల పునరుద్ధరణ-సమాన హక్కులు** కింద బీఆర్ఎస్ ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఎస్సీ, ఎస్టీల అసైన్డ్ భూములను తిరిగి వారికే కేటాయింపు. ప్రజా ప్రయోజనార్థం భూసేకరణ చట్టం 2013 కింద సమాన పరిహారం.
6. **అటవీ హక్కుల చట్టం** అమలు. అర్హులైన లబ్ధిదారులందరికీ పోడు భూముల పట్టాల పంపిణీ.
7. **సమ్మక్క సారక్క గిరిజన గ్రామీణాభివృద్ధి పథకం** ద్వారా ఏటా ఒక్కో తండా, గూడెం గ్రామ పంచాయతీలకు 25 లక్షల రూపాయలు మంజూరు.
8. **ఎస్సీ కార్పొరేషన్ల ఏర్పాటు :** మాదిగ, మాల, ఇతర ఎస్సీ ఉప కులాలకు కొత్తగా మూడు ఎస్సీ కార్పొరేషన్లు ఏర్పాటు. వాటికి ప్రతి సంవత్సరం రూ.750 కోట్ల చొప్పున నిధులు మంజూరు.
9. **ఎస్టీ కార్పొరేషన్ల ఏర్పాటు :** తుకారాం ఆదివాసీ కార్పొరేషన్, సంత్ సేవాలాల్ లంబాడా కార్పొరేషన్, ఎరుకల కార్పొరేషన్ల ఏర్పాటు. ప్రతి సంవత్సరం రూ.500 కోట్ల కేటాయింపు.
10. **కొత్త ఐటీడీఏలు :** మైదాన ప్రాంత ఎస్టీల కోసం నల్లగొండ, మహబూబాబాద్, ఖమ్మం, నిజామాబాద్, మహబూబ్ నగర్‌లల్లో కొత్త ఐటీడీఏల ఏర్పాటు. అన్ని ఐటీడీఏ కేంద్రాల్లో సూపర్ స్పెషాలిటీల నిర్మాణం.
11. **విద్యాజ్యోతుల పథకం** కింద ఎస్సీ,ఎస్టీ విద్యార్థులు 10వ తరగతి ఉత్తీర్ణులైతే 10,000,ఇంటర్ పాసైతే 15,000, గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే 25,000 పీజీ పూర్తి చేస్తే లక్ష రూపాయలు అందజేత. ఎంఫిల్, పీహెచ్‌డీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ యువతకు అయిదు లక్షల రూపాయలు.
12. **రెసిడెన్షియల్ స్కూళ్లు :** ప్రతి మండలంలో ఒక గురుకులం ఉండేలా ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు. ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాన్ని పునరుద్ధరించడంతో పాటు హాస్టల్ వసతి కల్పన. విదేశాల్లోని యూనివర్సిటీల్లో ప్రవేశం పొందిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థికి ఆర్థిక సాయం అందజేత.







నవతెలంగాణ

చీటీ రాస్తే ఉద్యోగాలు వచ్చేవి



నవతెలంగాణ-గజ్వేల్


ప్రస్తుత పరిస్థితిలో ప్రభుత్వ ఉద్యోగం రావాలంటే ఎంత కష్టమో తెలియనిది కాదు. డిగ్రీలు పొందిన వేలాది మంది యువతి, యువకులకు ఉద్యోగాల లేవనే చెప్పాలి. కానీ గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్సీ మాదాడి రంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని నాడు ఎంతోమంది యువతీ యువకులకు ప్రభుత్వ, ప్రైవేటు, ఉద్యోగాల కోసం వచ్చిన యువకులకు వివిధ శాఖల్లో ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టుల్లో నియమించేందుకు తన చేతి రాతతో చీటీ రాసి.. సంబంధిత అధికారులకు సిఫారసులు చేసేవారని, దీంతో అర్హులైన వారికి వెంటనే ఉద్యోగం వచ్చేదని గజ్వేల్ ప్రాంత ప్రజలు చెప్పుకుంటున్నారు. అటెండర్ ఉద్యోగం నుండి ఉపాధ్యాయ ఉద్యోగాలు వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న వాటిని భర్తీ చేయించే వారిని ఈ ప్రాంత ప్రజలు చెప్పుకుంటున్నారు .ఆయన చేతి రాత చీటీతో ఇప్పటికి ఉద్యోగంలో ఉన్న వారు ఉన్నత స్థాయికి చేరారు. వారందరూ ఇప్పుడే గుర్తు చేస్తుంటారు మాదాడి రంగారెడ్డి గజ్వేల్ పాత తాలూకా పరిధిలోని గ్రామా ల్లో ఆయన మాటకు ఎదురులేదని ఇప్పటికీ ఆయా గ్రామాల ప్రజలు చెప్పుకుంటుంటారు. ప్రజలకు ఏమైనా కష్టాలు, తగాదాలు పోలీస్ కేసులు, తలపెట్టినప్పుడు రంగారెడ్డి ఇంటిని ఆశ్రయించేవారు. వివిధ శాఖల అధికారులను తన ఇంటికి పిలిపించి సమస్యలను తమ ఇంటి వద్దే పరిష్కారించే వారు. గజ్వేల్ పట్టణంలోని ఇందిరా గాంధీ చౌరస్తా సమీపంలో రంగారెడ్డి ఇల్లు ఉండేది. ప్రతినిత్యం ఆయన ఇంటి వద్ద వందలాది మంది ప్రజలు వివిధ సమస్యలపై వచ్చేవారని, వారందరికీ ఆయన పెద్దదిక్కుగా ఉండేవారు. గజ్వేల్ అసెంబ్లీ నియోజవర్గం 1957 నుంచే ఎస్సీ రిజర్వుడ్ స్థానంగా ఉండటంతో ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేయలేకపోయారు. దీంతో ఆయన సొంత గ్రామమైన గజ్వేల్ మండలంలోని కొడక ండ్లకు చెందిన తన ప్రధాన అనుచరుడు దళిత నాయకులు గజ్వేల్ సైదయ్యను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా 1962లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయించి గెలిపించుకున్నారు. అప్పటినుంచి సైదయ్య సైతం రంగారెడ్డి సూచనలు సలహా లతో ఎమ్మెల్యే బాధ్యతలను నిర్వర్తించేవారు. ఈ క్రమంలో వారిద్దరి మధ్య ఉన్న బంధం మరింత పెనవేసుకుంది. సైదయ్య సైతం రంగారెడ్డి మాట జవదాటే వాడు కాదు. ఇప్పటికీ ప్రజలు నాయకులు చెప్తుంటారు. అనంతరం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగు పర్యాయాలు సైదయ్యనే కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయించి గెలిపించుకున్నారు. ఎమ్మెల్యేగా సైదయ్య ఉన్నప్పటికీ తెర వెనుక పూర్తి బాధ్యతలు రంగారెడ్డి కనుసన్నులో జరిగేవని ప్రచారం ఉంది. ప్రజా సమస్యలే ప్రధాన అంశంగా వారిద్ద కలయిక గజ్వేల్ పాత తాలూకా గ్రామాల ప్రజలకు కలిసి వచ్చిందని చెప్పుకుంటారు. అప్పట్లో ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు అంతంత మాత్రంగానే విడుదల చేసేది. వచ్చిన నిధులు ప్రాధాన్యత క్రమంలో వాటిని వినియోగించే వారని మౌలిక సదుపాయాలు కోసం ప్రాధాన్యత ఇచ్చేవారని చెప్తుంటారు. అప్పట్లో నిర్మించిన పంచాయతీ భవనాలు ,రోడ్లు మంచినీటి ట్యాంకులు ,విద్యుత్ వెలుగులు, రవాణా సౌకర్యం , పాఠశాల భవనాలు, ఉపాధ్యాయ పోస్టులు, ఆసుపత్రులు తది తర ప్రజా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మన్ననలను పొందారు. ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. దేశవ్యాప్తంగా వెట్టిచాకి నిర్వహణ పథకం బాండెడ్ లేబర్ స్కీమ్ అమలులోకి వచ్చింది .దీనిలో భాగంగా గజ్వేల్ పాత తాలూకా పరిధిలోని దాదాపు అన్ని గ్రామాలలో లేబర్ స్కీమ్ ద్వారా వేలాదిమంది నిరుపేదలకు ఎడ్లు బండ్లు,బర్రెలు, గొర్రెలు




మేకలతోపాటు ఆర్థిక సాయం అందించి ఆదుకున్నారు. ఈ పథకం ద్వారా నాడు ఎంతోమంది వెట్టిచాకిరి నుండి విముక్తి పొందారు. అదేవిధంగా బడుగు బలహీన అట్టడుగు వర్గాల వారికి ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సర్ఫేస్ బావుల తవ్వకం చాలామందికి తోడ్పాటునిచ్చింది. దీంతో సమిష్టి వ్యవసాయం కొనసాగింది. ప్రజలకు ఉపాధి లభించింది. ఈ పథకాలను ప్రజలకు అందేలా చేయటంలో సైదయ్య రంగారెడ్డి కృషి ఎనలేనిదంటారు. గజ్వేల్ పాత తాలూకా పరిధిలో గల గ్రామాల్లో ఇప్పటికీ నాడు నిర్మించిన ఎస్సీ ,బీసీ కాలనీలు దర్శనమిస్తాయి .గజ్వేల్ పట్టణంలో నిర్మించిన ఎస్సీ కాలనీ నేడు అధునాతన కాలనీగా ఆ ప్రాంతం అభివృద్ధి చెందింది.


రంగారెడ్డి నివాసమే క్యాంప్ ఆఫీస్..

గజ్వేల్ పట్టణంలోని ఇందిరాగాంధీ చౌరస్తాలో గల మాదాడి రంగారెడ్డి నివాసం ఇల్లు ఉండేది. సైదయ్య రంగారెడ్డి అనుచరుడు కావడంతో తెర వెనుక సైదయ్యకు రంగారెడ్డి అన్ని తానై ముందుకు తీసుకెళ్లేవాడు. ప్రజా సమస్యలపై అధికా రులతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలన్నా.. ఇతర శాఖలపై అధికారులకు దిశా నిర్దేశం చేయాలన్నా నాడు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లు లేవు. దీంతో రంగారెడ్డి ఇల్లు వేదికగా ఉండేది. నిరంతరం అధికారులతో ప్రజలతో ఆ ఇల్లు కిటకిటలాడేది. ఏ స్థాయి అధికారి అయినా ఆయన ఇంటికి రావాల్సిందే. అక్కడే సమీక్షలు ఉండేవని.. నాడు ఆయనకు సన్నిహితంగా ఉన్న అధికారులు నేడు చెప్తుంటారు. అక్కడే అన్ని వసతులు వారికి కల్పించే వారిని చెబుతారు. ఇదిలా ఉండగా రాష్ట్రస్థాయి నాయ కులు సైతం రంగారెడ్డి ఇంటికి వచ్చేవారన్నారు. అప్పటి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రంగారెడ్డికి ఎంతో గౌరవం ఇచ్చేవారని చెబుతుంటారు. రంగారెడ్డి మీద ఉన్న అభిమానంతో నాటి ప్రధాని ఇందిరా గాంధీ ఎన్నికల ప్రచారం కోసం గజ్వేల్‌లో జరిగిన సభకు



హాజరవడం విశేషం. మెదక్ ఎంపీగా ఇందిరాగాంధీ పోటీ చేసినప్పుడు రంగారెడ్డి ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షులుగా ఉన్నారు. ఇందిరాగాంధీ గెలుపు కోసం రంగారెడ్డి అహర్నిశలు శ్రమించారని.. దీంతో ఢిల్లీకి వెళ్లినప్పుడు రంగారెడ్డికి ప్రధాని ఇందిరాగాంధీ అపాయింట్మెంట్ వెంటనే దొరికేది. రాజకీయ దురంధరుడుగా పేరొందిన రంగారెడ్డి తన చిరకాల కోరిక తీర్చుకోలేకపోయారు. ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష మేరకు అసెంబ్లీలో అడుగు పెట్టాలని లేదా ఉమ్మడి మెదక్ పార్లమెంట్‌కు పోవాలని ఆశించారు. కానీ చివరిదాకా ఆయన ఆ స్థానాన్ని అందుకోలేక పోయారు. డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీగా ప్రజలకు సేవలు అందిం చారు. ఏదేమైనా గజ్వేల్ పాత తాలూకా మండలాలైన గజ్వేల్, తూప్రాన్, వర్గల్, ములుగు, జగదేవపూర్, దౌల్తాబాద్ మండలా ల్లోని అన్ని గ్రామాల ప్రజల్లో మాదాడి రంగారెడ్డి జ్ఞాపకాలు.. నాటి తరం పెద్ద మనుషులు, ప్రజాప్రతిని ధులు, నాయకులు, అధికారులు నేటికీ నెమరు వేసుకు ంటున్నారు. రంగా రెడ్డి కుమారుడు జశ్వంత్ రెడ్డి గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీలో రాజకీ యంగా క్రియా శీలకంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ డెలిగే ట్‌గా వ్యవహ స్తు న్నారు. గజ్వేల్ జనరల్ సీట్ కావడంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రె స్ పార్టీ నుంచి టికెట్ ఆశిస్తు న్నా రు. తన తండ్రి చేసిన అభివృద్ధి పనులు.. గ్రామాల్లో తమ కుట ుంబం పట్ల ఉన్న విధేయత తనకు కలిసొస్తుందని.. తన తండ్రి ఆశయాల కోసం రాజకీయ వారసుడిగా రావాలని.. అన్ని వర్గా ల ప్రజల, ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని చెబుతున్నారు.





తొలిదశ తెలంగాణ ఉద్యమ నేత
మాదాడి రంగారెడ్డి

- 77 రోజులు జైలు జీవితం
- ఇందిరా కాంగ్రెస్ ఆవిర్భంలో ముఖ్యమైన పాత్ర
- జాతీయ, రాష్ట్ర నేతలతో ఆత్మీయ బంధం



నవతెలంగాణ-గజ్వేల్

తొలి దశ తెలంగాణ ఉద్యమంలో మాజీ ఎమ్మెల్సీ మా దాడి రంగారెడ్డి ముఖ్యపాత్ర పోషించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడాలని తొలిదశలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఉద్యమంలో ముఖ్య నేతగా ఉద్యమంలో పాల్గొన్నారు. తొలి దశ తెలంగాణ ఉద్యమంలో గజ్వేల్ పట్టణంలో జరిగిన పోలీస్ కాల్పుల్లో ఐల నర్సింలు అమరుడయ్యారు. అదే దశలో సదాశివపేటలో మరో వ్యక్తి అమరుడయ్యారు. దీంతో తెలంగాణ తొలి దశ ఉద్యమం ఉధృత స్థాయికి చేరింది. ఇందులో చాలామంది మెదక్ జిల్లా నాయకులు పోరాటంలో పాల్గొన్నారు. ఉద్యమంలో పాల్గొన్న నాయకుల్లో మాదాడి రంగారెడ్డి ఒకరిని చెప్పాలి. రాష్ట్రంలో పలుచోట్ల పోలీసులు ఉద్యమంలో పాల్గొన్న నాయకులు అరెస్టు చేసి వివిధ జైలకు తరలించారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి 77 రోజులు జైలు జీవితాన్ని గడిపారు. రంగారెడ్డి తో పాటు 8 మంది జైలు జీవితాన్ని అనుభవించారు. దేశంలో నూతన పార్టీని ఏర్పాటు చేద్దామని అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ రంగంలో కొందరు జనతా పార్టీలోకి వెళ్దామని సూచించగా దానికి రంగారెడ్డి మరికొందరు ముఖ్యులు జనతా పార్టీలకు వద్దని.. తామే ఒక పార్టీ పెట్టాలని నిర్ణయించారు.

ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో వచ్చిన విభేదాల మూలంగా కాంగ్రెస్ పార్టీ ఐ ఏర్పాటయింది. పార్టీ స్థాపనలో రంగారెడ్డి ఒకరు అని చెప్పాలి. జాతీయస్థాయిలో నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ఇతర నేతలతో అనేక చర్చలు జరిపారు. ఇందులో ఉమ్మడి మెదక్ జిల్లాలో రంగారెడ్డి తనకంటూ ఒక ప్రత్యేక ముందుకు సాగారు. ముఖ్య భూమిక పోషించారు. ఈ నేపథ్యంలోనే ఇందిరాగాంధీని మెదక్ పార్లమెంటు నుండి పోటీ చేయించిన ఘనత రంగారెడ్డికే దక్కింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో గతంలో జరిగిన అభివృద్ధిలో కీలకపాత్ర పోషించినట్లు ఇప్పటి నాయకులు చెప్తుంటారు. అదేవిధంగా

ఇందిరా గాంధీ, కాసు బ్రహ్మానందరెడ్డి, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి, మరి చెన్నారెడ్డి, జనార్ధన్ రెడ్డి, బాగా రెడ్డి తదితరు లతో రాష్ట్ర రాజకీయాలతో పాటు ఉమ్మడి మెదక్ జిల్లా రాజకీ యాల విషయంలో నిర్ణయాలు తీసుకోవడంలో అప్పట్లో రంగారె ండ్డికి పూర్తి బాధ్యత ఇందిరాగాంధీ ఇచ్చింది. గజ్వేల్ లో ఇంది రాగాంధీ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి లక్షలాది మంది ఈ సభకు హాజరయ్యారు. ఈ సభలో ఇందిరాగాంధీ మాట్లా డుతూ.. దేశ రాజకీయాల్లో కూడా ఇక్కడి రంగారెడ్డి కీలకపాత్ర పోషిస్తున్నాడని ఆమె గుర్తు చేశారు. ప్రధానమంత్రి హోదాలో గజ్వేల్ ప్రాంతానికి ప్రజా కి ఇందిరాగాంధీ అనేక సార్లు వచ్చా రు. అనేక సంక్షేమ పథకాలను ఉమ్మడి మెదక్ జిల్లా లో అప్పట్లో అమలు చేశారు. ప్రతి గ్రామానికి ఇంద్ర ఆవాస్ గ్రామాలుగా 150 గృహాలను నిర్మించి పేదలకు అందించే అందించిన ఘన త రంగారెడ్డికి దక్కిందని చెప్పాలి. ఇప్పటికే గజ్వేల్ నియోజక




వర్గంలోని పలు గ్రామాల్లో ఇందిరా ఆవాస్ యోజన పథకం ద్వారా ఇండ్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించి సొంతింటి కలను నిజం చేశారు. ఇప్పటికే ఇందిరమ్మ పేరు గ్రామాలు నిలబడ్డదంటే ఈ గృహాలతోనే అని పెద్దలు గ్రామా ల్లో చర్చిం చుకుంటారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో రంగారెడ్డితో పాటు బాగారెడ్డి కుటుంబాలు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి జరిగిందని చర్చించుకుంటారు. ఇద్దరు నేతలు ఉమ్మడి మెదక్ జిల్లాలో రాజకీయ చక్రాన్ని తన చుట్టూ తిప్పుకున్నారు.

ఏ పదవులు రావాలన్న రంగారెడ్డి అభిప్రాయం తీసుకునే వారు. అప్పట్లో మండల వ్యవస్థలు లేకపోయేది. తాలూకా స్థాయిలో సమితి అధ్యక్షులుగా ఉండేవారు. సమితి అధ్యక్షుల పదవులు, సర్పంచ్ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. అప్పట్లో ఎన్నికల ఖర్చులు చాలావరకు తక్కువగా ఉండేటి. గజ్వేల్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన గజ్వేల్ సైదయ్య అప్పట్లో పదివేల రూపాయలతోనే ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగుపె ట్టారు. ఎన్నికల సమయంలో గోడలపై రాతలు కూడా ఎర్రటి జాజుతో ఇనుప ప్లేటుతో గోడలకు అచ్చు వేసే వారమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెప్పుకుంటున్నారు.

గజ్వేల్ గడ్డ.. కాంగ్రెస్ అడ్డా





నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల సరళి పరిశీలిస్తే ఆది నుంచి కాంగ్రెస్ పార్టీకి అడ్డగా ఉంది. 1957 నుంచి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 9 పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలవడం విశేషం. 1957 లో జరిగిన గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాలరావు గెలుపొం దారు. 1962 జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామానికి చెందిన గజ్వేల్ సైదయ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుపొందారు. 1967, 1972 1978 జరిగిన గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల్లో సైదయ్య కాంగ్రెస్ అభ్యర్థిగా గెలుపొందారు. 1978 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వెంకటస్వామి పై గజ్వేల్ సైదయ్య స్వతంత్ర అభ్యర్థిగా గెలు పొంది కాంగ్రెస్‌లో చేరారు. నాలుగు పర్యాయాలు గజ్వేల్ సైదయ్య గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలు పొంది రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారు. 1980లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సీనియర్ నాయకులు మాదాడి రంగారెడ్డి ఎమ్మెల్సీ పదవికి ఎంపికయ్యారు. అదేవిధంగా 10 సంవత్స రాల పాటు ఉమ్మడి మెదక్ జిల్లాకు డిసిసి అధ్యక్షులుగా పని చేశారు. 1983లో అల్లం సాయిలు సైదయ్య పై గెలుపొంది రాష్ట్ర రాజకీయ పరిణామాలు భాగంగా తెలుగుదేశం పార్టీలో చేరారు. 1985 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బి సంజీవరావు గెలుపొందారు. 1989లో గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల్లో డాక్టర్ జై గీతారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి సంజీవరావు పై గెలుపొందారు. 1994లో జరిగిన గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల్లో డాక్టర్ విజయరామారావు, గీతారెడ్డి పై విజయం సాధించారు . 1999 జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గీతారెడ్డిపై సంజీవరావు విజయం సాధించారు. 2004లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి నంది దుర్గయ్య పై కాంగ్రెస్ అభ్యర్థి గీతా రెడ్డి విజయం సాధించారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజన లో భాగంగా గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు స్థానం నుండి జనరల్ స్థానంగా మారింది. 2009లో జరిగిన గజ్వేల్ అసెంబ్లీ ఎన్నికల్లో తూముకుంట నర్సారెడ్డి కాంగ్రెస్ అభ్యర్థిగా విజయం సాధించారు. 2014లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తో జరిగిన తొలి రాష్ట్ర ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి గా కల్వకుంట్ల చంద్రశేఖర రావు గజ్వేల్ అసెంబ్లీ నియో



జకవర్గం నుంచి పోటీచేసి గెలుపొందారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిచేముఖ్యమంత్రి అయ్యారు. 2018లో జరిగిన ఎన్నికల్లో కేసీఆర్ టీఆర్ఎస్ అభ్యర్థిగా గజ్వేల్ అసెంబ్లీ నియోజ కవర్గం నుండి తిరిగి పోటీ చేసి గెలుపొంది రెండోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టారు.1957 నుండి 2009 వరకు గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గ ఎస్సీ రిజర్వ్ ఉంది. 2009 ఈ నియోజకవర్గము జనరల్ స్థానంకి మారడంతో రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేకత సంతరించుకుంది.



గజ్వేల్ లో ఎక్కువసార్లు గెలిచింది గజ్వేల్ సైదయ్య

గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం ఆవిర్భావం నుండి ఇప్పటివరకు 13 సార్లు ఎన్నికల జరగగా ఇందులో కాంగ్రెస్ అభ్యర్థిగా స్థానికులు గజ్వేల్ సైదయ్య నాలుగు సార్లు ఎస్సీ రిజర్వేషన్ గెలుపొంది రికార్డ్ సాధించారు. అదేవిధంగా గీతారెడ్డి రెండుసార్లు, బెజ్జం సంజీవరావు రెండుసార్లు గెలిచారు.. ముఖ్యమంత్రి కేసీఆర్ రెండు సార్లు గెలిచారు. ఒక్కొక్కసారి గెలిచిన వారిలో ముత్యాలరావు, అల్లం సాయిలు, డాక్టర్ విజయ రామారావు లు ఉన్నారు.

ఊరు పేరే.. ఇంటి పేరుగా



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ఆయన ఊరు పేరే ఆయన ఇంటి పేరుగా మారింది. అదే కొడకండ్ల రంగన్న అని అందరూ పిలుచుకునే పేరే మాజీ ఎమ్మెల్సీ మాదాడి రంగారెడ్డి అని చెప్పాలి. ఉమ్మడి మెదక్ జిల్లాలోనే కాకుండా ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో ఒక్క వెలుగు వెలిగిన మాజీ ఎమ్మెల్సీ దివంగత మాదాడి రంగారెడ్డి పేరును అందరూ ఆయన గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామం కావడం వల్ల అందరూ కొడకండ్ల రంగన్న గా పిలుచుకునేవారు. ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు ఆయన ఇంటికి వచ్చే ముందు గజ్వేల్ లో రంగన్న ఇంటికి వెళ్లి వద్దాం రండి అంటూ పిలుచుకొని వచ్చేవారు. దీంతో రాష్ట్రస్థాయిగా కొడకండ్ల రంగన్నగా పేరు ప్రతిష్టలు వచ్చాయి. కొడకండ్ల రంగన్నకి ఎంత పేరు వచ్చిందో అదే స్థాయిలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే దివంగత గజ్వేల్ సైదయ్య కూడా అదే స్థాయిలో పేరు వచ్చేలా మాజీ ఎమ్మెల్సీ రంగారెడ్డి కృషి చేశారని చెప్పుకుంటారు. ఇద్దరిది ఒకటే గ్రామం కావడం వల్ల జాతీయస్థాయిలో ఇద్దరికీ గుర్తింపు వచ్చింది. నాలుగు సార్లు గజ్వేల్ సైదయ్యను ఎమ్మెల్యేగా గెలిపించిన ఘనత కూడా రంగారెడ్డికే దక్కింది. గజ్వేల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థుల ఖరారు విషయంలో రంగారెడ్డి అభిప్రాయం తీసుకునేవారు. అదేవిధంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో కూడా అదే స్థాయిలో అయిన అభిప్రాయాన్ని తీసుకొని అసెంబ్లీ స్థానాలు అభ్యర్థులను ప్రకటించేవారు. గజ్వేల్ ప్రాంత అభివృద్ధికి రంగారెడ్డి ఎంతో కృషి చేశారని ఇప్పటికి చర్చించుకోవడం కనిపిస్తుంది. కొడకండ్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు. ఆ రోజుల్లో ఉన్న నిధుల ను సమకూర్చి అభివృద్ధి చేశారని గ్రామస్తులు చెప్పుకుంటారు. కొడకండ్ల గ్రామంలో రంగారెడ్డికి వ్యవసాయ భూమి చిరాస్తులు ఉన్నాయి. ఆయన కుటుంబ సభ్యులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు.



సైదయ్య జీవితం ఆదర్శప్రాయం

- ఇసుక లారే ఆయనకు ప్రత్యేక వాహనం
- నిరాడాంబర జీవితంతో ఎందరికో స్ఫూర్తి

నవతెలంగాణ-మర్కుక్

గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సైదయ్య నిరాడంబర జీవితం ఎందరికో ఆదర్శప్రాయం. ఇసుక లారీనే ప్రత్యేక వాహనంగా చేసుకుని.. రాష్ట్ర రాజదాని హైదరాబాద్‌లోని అసెంబ్లీకి సైతం ఆ లారీలోనే వెళ్లేవాడు. గజ్వేల్ ఎస్సీ రిజర్వేషన్ నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఆయన గెలుపొందారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలంటే ఆ రోజుల్లో ప్రత్యేక వాహనాలు ఉండేవికావు. దీనికితోడు సైదయ్య కూడా ఆర్థికంగా లేకపోవడంతో గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామం వద్ద ఇసుక లారీలు ఎక్కి.. అసెంబ్లీకి, సెక్రటేరియట్‌కి వెళ్లేవారు. నాడు ఆర్థికంగా ఉన్న కొంత మంది మాత్రమే కారులో వచ్చేవారు. గజ్వేల్ సైదయ్య మాత్రం నాలుగు సార్లు శాసనసభకు ఎన్నికైనప్పటికీ.. ఆయన ఏనాడూ కారు ఉపయోగించలేదు. అప్పుడున్న పరిస్థితుల్లో ఇసుక లారీలే ఆయన ప్రత్యేక వాహనాలుగా మారాయి. ఇసుక లారీల డ్రైవర్‌కు కిరాయి ఇచ్చేందుకు ప్రయత్నించగా.. లారీ డ్రైవర్లు మాత్రం తీసుకునేందుకు వెనకాడే వారు. నేను ఇక్కడ ఎమ్మెల్యేను అని కూడా చెప్పేవారు కాదు. లారీలు ఎక్కిన తర్వాత కొడకండ్ల గ్రామంలో ఉన్న వారందరూ ఆయన



ఇక్కడ ఎమ్మెల్యే అంటూ లారీ డ్రైవర్లకు చెప్పే వారు. లారీ ఎక్కి డ్రైవర్లతో క్లీనర్లతో నవ్వుతూ ముచ్చట పెట్టేవాడని గజ్వేల్ లారీ డ్రైవర్లు ఇప్పటికీ చర్చిం చుకోవడం కనిపిస్తుంది. అంతేకాకుండా తన వద్దకు వచ్చిన ఫైళ్లు, బిల్లుల సంబంధించిన పత్రాలపై ఎలాం టి డబ్బులు తీసుకోకుండా సైదయ్య సంతకాలు చేసేవారు.



కాంగ్రెస్‌తోనే ప్రజలకు న్యాయం..

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

పీసీసీ మహిళాప్రధాన కార్యదర్శి బత్తుల మమతారెడ్డి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు సంపాదించి అధికారంలోకి వస్తుంది. కాంగ్రెస్ పార్టీ అధికారం సాధించిన వెంటనే రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాల వారికి న్యాయం చేసేందుకు కంకణబద్ధంగా ఉంది. తెలంగాణ తొలి మలిదశ ఉద్యమాల్లో ప్రాణాలను అర్పించిన యువతీ యువకులకు ఉద్యమ అమరులుగా గుర్తిస్తాం. పారదర్శక ప్రభుత్వమంటే కాంగ్రెస్ పార్టీ వైపు చూసేలా మేనిఫెస్టోను రూపొందించాం. కాంగ్రెస్ హయాంలో నిరుద్యోగ రహిత రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతాం. అంతేకాకుండా సెంట్రలైజ్డ్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పోర్టల్ ఏర్పాటు చేస్తాం. ఏడు జోన్లలో ఎంప్లాయిమెంట్‌ను చేయడం ప్రతీ జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నెలకొల్పుతాం. ప్రభుత్వ రాయితీలు పొందే ప్రైవేట్ కంపెనీలో యువతి యువకులకు 75 శాతం రిజర్వేషన్ కల్పిస్తాం. విద్య ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు యూత్ కమిషన్ ఏర్పాటు చేస్తాం. అంతేకాకుండా రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాన్ని కల్పిస్తాం. అదేవిధంగా ప్రత్యేక గల్ఫ్ విభాగం ఏర్పాటు చేసి గల్ఫ్ ఏజెంట్లను నియంత్రిసాం. గల్ఫ్ దేశాల్లో మెరుగైన ఉపాధి కల్పనతో పాటు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి అన్ని చర్యలు చేపట్టే బాధ్యత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తీసుకుంటుంది. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉంది. అంతేకాకుండా పాలమూరు, తెలంగాణ, మహాత్మా గాంధీ, శాతవాహన యూనివర్సిటీలను, ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీలుగా మారుస్తాం. ఆదిలాబాద్, ఖమ్మం, మెదక్‌లో నూతన ఇంటిగ్రేటెడ్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తాం. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సామాన్య వ్యక్తులతో సహా అందరికీ న్యాయం జరుగుతుందని వచ్చే ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధిస్తుంది.

అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



బడుగు బలహీన అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ తినలేని కృషి చేసింది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగింది. కాంగ్రెస్ పార్టీ దేశానికి అనేక పథకాలు తెచ్చింది. వాటి వల్లే నేడు ప్రజలు అనుభవిస్తున్న సంక్షేమ పథకాలే నిదర్శనం. సంక్షేమ పథకాలతో పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి దోహదపడ్డాయి. ఇందిరాగాంధీ కుటుంబం చేసిన కృషి మరువలేనిది. ప్రత్యేక రాష్ట్రంలో గడిచిన 10 ఏండ్లలో అన్ని ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదు. అభివృద్ధి పేరిట జరుగుతున్న ప్రచారాలలో వాస్తవం లేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం సాధిస్తుంది. ప్రజలకు మేలు జరిగే కార్యచరణ కాంగ్రెస్ పార్టీ మొదలుపెట్టింది.

- దేవేందర్ చౌదరి, కిసాన్ సెల్ నాయకులు

రైతుల జీవితాల్లో వెలుగు నింపడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



రాష్ట్ర రైతుల జీవితాల్లో వెలుగు నింపడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుంది. ప్రజల ఆకాంక్షలు అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది. రైతే రాజుగా తీర్చిదిద్దిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ కార్యక్రమాన్ని సంపూర్ణంగా అమలు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరిగింది. ప్రస్తుతం బీఆర్ ఎస్ ప్రభుత్వ పాలన ఒకే కుటుంబానికి పరిమితమైంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వ్యవసాయ రంగానికి పూర్వ వైభవం తెస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏకకాలంలో రూ.2 లక్షలు రైతులకు రుణ మాఫీ చేస్తామని మేనిఫెస్టోలో పొందుపరచడం జరిగింది. ప్రతి రైతుకి సమన్యాయం జరిగేలా ఎలాంటి అవకతవకలకు అన్యాయాలకు తావివ్వకుండా చర్యలు తీసుకుంటాం. అంతే కాకుండా ఇందిరమ్మ రైతు భరోసా పథకాన్ని కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన వెంటనే అమలు చేస్తుంది. భూమి ఉన్న రైతులతో పాటు, కౌలు రైతులకు ప్రతి ఏటా ఎకరాకు 15 వేలు అమలు చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయంగా పెట్టుకుంది. భూమిలేని ప్రతి రైతుకి, ఉపాధి హామీ కూలీలకు ప్రతి ఏడాది రూ.12 వేలు అందజేస్తాం. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేస్తాం. పోడు భూముల రైతులకు, అసైన్డ్ భూముల లబ్ధిదారులకు క్రయ,విక్రయాలతో సహా అన్ని యజమాన్యాకులు కల్పిస్తాం. నకిలీ విత్తనాలు, పురుగుల మందుల విక్రయదారులపై ఉక్కు పాదం చూపి, రైతులకు మేలు జరిగేలా కాంగ్రెస్ పార్టీ బాధ్యత తీసుకుంది. నిర్దిష్ట సమయ ప్రణాళికతో అవినీతి రహితంగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి, ప్రతీ ఎకరాకు సాగునీరును అందించే కార్యాన్ని పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేస్తాం. రైతుల సమస్యలపై నిరంతరం పోరాడే కాంగ్రెస్.. అధికారంలోకి రావడం ఖాయం.

- జిల్లా కిసాన్ సెల్ కార్యదర్శి ఎం.డి అజ్గర్

గజ్వేల్ కంచుకోటగా కాంగ్రెస్..

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



గజ్వేల్ నియోజకవర్గం అంటే కాంగ్రెస్ పార్టీకి నిలయంగా ఉండేది. గతంలో గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగించింది. మళ్లీ ఈసారి పార్టీకి పూర్వ వైభవం వస్తుంది. పార్టీ పురుడు పోసుకున్న గడ్డగా గజ్వేల్‌కు ఘన చరిత్ర ఉంది. 50 ఏళ్లుగా రాష్ట్ర దేశ రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఆదరణ మళ్లీ పుంజుకుంటుంది. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల పనిచేస్తున్నారు. రానున్న ఎన్నికల్లో గజ్వేల్ శాసనసభ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం ఖాయమన్నారు.

-వంటేరు కృష్ణారెడ్డి, గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు

యూత్ డిక్లరేషన్ అమలు చేస్తాం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు యువతకు యూత్ డిక్లరేషన్ అమలు చేస్తాం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే యువత అన్ని వర్గాల్లో ముందుంటుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే యువత అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తామని ఆశపడ్డారు. వారి ఆశను ప్రస్తుత ప్రభుత్వం నిరాశగా మిగిల్చింది. ఉద్యోగం ఉపాధి లేక యువత నిర్వీర్యం అవుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో నిరుద్యోగ ఉపాధి కల్పనకు పెద్దపీట వేస్తాం. గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం లో యువత అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుందని, వచ్చే ఎన్నికల్లో ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

- నాగరాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు

రైతుల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ..

నవతెలంగాణ-మర్కుక్



వరంగల్ రైతు సంఘర్షణ సభ వేదికగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రైతు డిక్లరేషన్‌ను అధికారంలోకి రాగానే అమలు చేయనున్నది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సమక్షంలో... టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఈ డిక్లరేషన్‌ను ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తాం. భూమి ఉన్న రైతులతోపాటు కౌలుదారులకు ఏడాదికి రూ. 15 వేల పెట్టుబడి సాయం, భూమిలేని రైతు కూలీలకు ఏడాదికి రూ. 12 వేలు ఆర్థిక సాయం అందిస్తాం. రైతులు పండించిన అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు, చెరుకు పరిశ్రమలు తెరిపిస్తామని పార్టీ ఇప్పటికే ప్రకటించింది. పంటబీమా ద్వారా పరిహారం, రైతు కూలీలకు రైతుబీమా ఇస్తాం. ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం, ఎస్సీలు, గిరిజనలకు ఇచ్చిన అసైన్డ్‌భూములకు హక్కులు కల్పిస్తాం. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణిని రద్దు చేస్తాం. బీఆంఎస్, బీజేపీ సర్కార్‌లు రైతుల్ని దగా చేస్తున్నాయి. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానన్న మోడీ.. ఎరువుల ధరలను రెట్టింపు అయ్యేలా చేశారు. కేసీఆర్ హామీ ఇచ్చి ఏండ్లు గడిచినా, లక్ష రూపాయల రుణమాఫీ ఇప్పటికీ పూర్తి కావడం లేదు. ఎనిమిదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ ఒక్క ఎకరాకు నీళ్ల ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను రద్దు చేసి... రైతుబంధు పేరుతో ప్రజల్ని మాయచేస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలపై పాదయాత్రలు తలపెట్టి, అనేక పోరాటాలు చేశాం. అందులో భాగంగా ప్రగతి భవన్‌ను కూడా ముట్టడించాం.

- కోన్యాల బాలకృష్ణరెడ్డి, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు

ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తాం

నవతెలంగాణ-గజ్వేల్



ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తాం.. సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తాం. ప్రస్తుతం ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, హామీలు మరిచింది. వాటి అమలు కోసం ప్రభుత్వం పై వత్తిడి తీసుకొస్తాం. సీఎం కేసీఆర్ తాను ప్రాతి నిథ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో నేటికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందించలేకపోయారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు రోడ్డెక్కి పోరాటాలు చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. సంక్షేమ పథకాల ముసుగులో ప్రజల్ని వంచిస్తున్నది. దళిత బంధు, బీసీబంధు తదితర పథకాలు అమలు కావడం లేదు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలతో కలిసి పోరాటాలు నిర్వహిస్తాం. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల్ని చైతన్యవంతం చేస్తాం.

- సందబోయిన ఎల్లయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

కాంగ్రెస్‌తోనే సబ్బండ వర్గాలకు న్యాయం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే.. అన్ని వర్గాల వారికి సమన్యాయం జరగడంతో పాటు పైరవీలకు పని లేకుండా పోతుంది. రైతు కూలీలు, కవులు, రైతులకు బీమా పథకం వర్తింప చేయడమే బాధ్యతగా పార్టీ నిర్ణయం తీసుకుంది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయనుంది. రైతుల జీవితాలతో చెలగాటలాడే నకిలీ క్రయ విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకొని.. వారి ఆస్తులను జప్తు చేసి రైతులకు నష్టపరిహారంగా అందించనున్నది. అలాగే వారిపై పీడీ యాక్టులు పెట్టేలా అలాంటి వ్యక్తులపై పిడి యాక్ట్ కేసులు పెట్టె విధంగా కార్యాచరణ రూపొందింది.

- కొండపాక మండల నాయకులు రమేష్

కాంగ్రెస్ పార్టీ విజయం తథ్యం..

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి రావడం తథ్యం. రాష్ట్ర ప్రభుత్వం అనుసరి స్తున్న ప్రజా వ్యతిరేక విధానాలే కాంగ్రెస్ పార్టీ గెలుపునకు దోహదపడతాయి. గడిచిన పదేండ్ల కాలంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవు తున్నారు. స్వరాష్ట్రంలో ఇబ్బందులు పోతాయని భావించిన ప్రజలు మరింత ఇబ్బందులకు గురవుతున్నారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి అమలుపరిచిన సంక్షేమ పథకాలకు ప్రస్తుత ప్రభుత్వం తిలోదకాలు ఇచ్చింది. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే.. పేదల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో మరిన్ని ఆరోగ్య సేవలు కల్పిస్తాం.

- అక్కారం ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు

కాంగ్రెస్సే రైతాంగాన్ని ఆదుకుంటుంది..

నవతెలంగాణ-మర్కుక్



రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం. కాంగ్రెస్ పార్టీకి రైతాంగం పట్ల ఎనలేని అనుబంధం ఉన్నది. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు రైతుల సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టి, అమలు చేశాయి. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ హయాంలో రైతులకు ఉచిత విద్యుత్ రుణమాఫీ, సబ్సిడీలను కల్పించి ఆదుకున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతు డిక్లరేషన్ అమలు చేస్తాం.

- చేతిరెడ్డి శ్రావణ్ కుమార్‌రెడ్డి, పార్టీ కిసాన్ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు

కులమత నిభేదాలకు తావు ఉండదు

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కులమత విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరికి సమన్యాయంగా సంక్షేమ పథకాలు అందే విధంగా పాలన కొనసాగింది. ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వం సామాన్యులకు కాకుండా పార్టీ కార్యకర్తలకు మేలు చేసే విధంగా పరిపాలన కొనసాగిస్తుంది. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తారు. అంతేకాకుండా సీఎం కేసీఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో అన్ని వర్గాల వారికి సంపూర్ణ న్యాయం జరగలేదు. రోడ్లు, భవనాలు, ఆఫీసులు నిర్మించారే గాని.. సామాన్య ప్రజల కనీస అవసరాలను తీర్చలేకపోయారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సామాన్య వ్యక్తులతో సహా అందరికీ న్యాయం జరుగుతుంది.

- కొండపాక మండల నాయకులు సుదర్శన్

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



పేద, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి. కాంగ్రెస్‌తోనే సబ్బండ వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుంది. కుల మత బేధాలు లేకుండా అణగారిన వర్గాల వారికి సమన్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల వారికి లబ్ధి చేకూరింది. ఇందిరమ్మ ఇళ్లతో పేదవాడికి కూడు, గుడ్డ, అనే నినాదంతో పార్టీ ముందుకు సాగింది. కడు పేదరికంలో కాలం వెళ్లదీస్తున్న కార్మికులకు, కర్షకులకు పార్టీ అండగా నిలిచింది. ఆరోగ్యశ్రీ, 108 పథకాలతో పేద వారికి ప్రమాద సమయంలో ఎంతో చేయూతను అందించింది. వైద్యం కోసం డబ్బులు లేని నిరుపేదలకు.. పైసా తీసుకోకుండా ఎంత పెద్ద వైద్యాన్ని అయినా సునాయాసంగా నాటి ప్రభుత్వ హయాంలో చేశారు. ఆ పేదలకు సైతం కార్పొరేట్ స్థాయి వైద్యం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. ఇప్పటికే గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు ఆదరణ పెరిగింది. ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వంపై విసుగు చెంది ఉన్నారు. గజ్వేల్‌లో ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలువడం ఖాయం.

- కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త

యువత భవితే కాంగ్రెస్ నినాదం

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



యువత బంగారు భవిష్యత్తుకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుంది. యువతకు సముచిత స్థానం కల్పించేందుకు పార్టీ చర్యలు తీసుకుంటున్నది. నిరుద్యోగ భృతిని అమలు చేసేందుకు కార్యచరణ రూపొందించింది. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య చాపకింద నీరులా పాకింది. ఇలాంటి సమయంలో యువత భవితే లక్ష్యంగా.. ముఖ్యంగా ప్రత్యేక ప్యాకేజీలలో యువతను చేయుతనిచేందుకు కాంగ్రెస్ పార్టీ ముందుంది. వచ్చే అసెం బ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది.

- తూప్రాన్ మండల పార్టీ నాయకులు ప్రసాద్‌గౌడ్

కార్మిక చట్టాలు అమలు చేస్తాం



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే.. కార్మికులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించడంతో పాటు.. కార్మిక చట్టాలను అమలు పరుస్తాం. ప్రస్తుత ప్రభుత్వంలో కార్మిక చట్టాలు అమలు కావడం లేదు. కనీస సౌకర్యాలు, హక్కుల కోసం పోరాడినా ఎలాంటి స్పందన రావడం లేదు. కార్మికుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనుకూల పవనాలు వీస్తున్నాయి. ఇక్కడి కార్మికుల ందరినీ రానున్న ఎన్నికల్లో సంఘటితపరిచి కాంగ్రెస్ ఓటు బ్యాంకు పెంచుతాం.

- వీరబోయిన గోవర్ధన్, ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ ఇన్‌చార్జ్

ప్రచార చిరునామా..

రంగన్న చౌరస్తా









- ప్రచార కూడలిగా సైదయ్య చౌరస్తా
- గజ్వేల్‌లో అడుగడుగునా మహనీయుల విగ్రహాలు

నవతెలంగాణ-గజ్వేల్

మాజీ ఎమ్మెల్సీ దివంగత మాదాడి రంగారెడ్డి చౌరస్తా, అలాగే దివంగత మాజీ ఎమ్మెల్యే సైదయ్య చౌరస్తా ఎన్నికల సమయంలో సభలు సమావేశాలకు చిరునామాగా మారుతున్నది. ఎన్నికలు వచ్చాయంటే పార్టీల నేతలందరూ ఆ చౌరస్తా నుంచి ప్రచార హోరు పెంచుతున్నారు.

గజ్వేల్ పట్టణంలో ప్రధాన కూడలీలను ఎన్నికల చౌరస్తాలుగా పిలుస్తారు.40 ఏండ్లకు పైగా ఎన్నికల చౌరస్తాలుగా ఇవి గుర్తింపు పొందాయి. 2011 వరకు మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న గజ్వేల్ 2012లో మున్సిపల్‌గా మారింది. దీని ద్వారా ఈ చౌరస్తాలకు మరింత గుర్తింపు పొందింది. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు కరపత్రాలు, బ్యానర్లు ఏర్పాటులో సైతం ఈ చౌరస్తాల పేర్లు పొందుపరుస్తుండడం గమనార్హం. గత 40 ఏండ్లకు పైగా గజ్వేల్ పట్టణ నడిబొడ్డున ఇందిరా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఇందిరాపార్క్ చౌరస్తాగా అనేక కార్యక్రమాలు ఇక్కడ నిర్వహిస్తారు. ఎన్నికల సమయంలో ప్రచార సభలు సమావేశాలు నిర్వహించుకుంటారు. అంతేకాకుండా మిగతా రోజుల్లో కూడా ఈ చౌరస్తాలకు మంచి ప్రాధాన్యత ఉంటుంది. ఆ తర్వాత క్రమంలో అంబేద్కర్ చౌరస్తా ఏర్పడి పాపులర్ అయింది. ఇక్కడ రాజకీయ నాయకులు సభలు సమావేశాలు నిర్వహించుకుంటారు. గజ్వేల్ పట్టణం బస్టాండ్ సమీపంలో ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ఎమ్మెల్సీ దివంగత మాదాడి రంగారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయగా అదే సమీపంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే దివంగత గజ్వేల్ సైదయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఎన్నికల సమయంలో సభలు, సమావేశాలు నిర్వహించుకుంటారు. అంతేకాకుండా గజ్వేల్ బస్టాండ్‌కు వచ్చే ఇతర ప్రాంతాల ప్రయాణికులు, ప్రజలు గుర్తింపు కోసం కొడకండ్ల రంగారెడ్డి విగ్రహం వద్ద లేదా మాజీ ఎమ్మెల్యే గజ్వేల్ సైదయ్య విగ్రహం వద్ద ఉన్నామని సూచికప్రాయంగా సమాచారం ఇస్తారు. దశాబ్దాల కాలంగా ఈ విగ్రహాలకు ప్రాధాన్యత సంతరించుకుంది. గజ్వేల్ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు గెలుపొందిన మాజీ ఎమ్మెల్యే సైదయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వల్ల దళిత సామాజిక వర్గాలు ప్రత్యేక ఆయనకు పూలమాలవేసి నివాళ్లర్పిస్తారు. మాజీ ఎమ్మెల్సీ దివంగత మహానేత మాదాడి రంగారెడ్డి జయంతి, వర్ధంతులకు పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు పూలమాల వేసి నివాళులర్పిస్తారు. రాజకీయ రంగంలో తనకంటూ ఒక పేరు ఉన్న కొడకండ్ల రంగారెడ్డిగా పిలవబడతారు. ఎన్నికల సమీపంలో ఈ విగ్రహాల చోటనే సభలు సమావేశాలు నిర్వహించి ముందుకు వెళ్తారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధానంగా విగ్రహాలకు ఎన్నికల సమయంలో నామినేషన్ సందర్భంగా పూలమాల వేసి నామినేషన్ వేస్తారు. నియోజకవర్గ కేంద్రం గజ్వేల్ లో 3 కిలోమీటర్ల పొడవునా అడుగు అడుగున రాజకీయ నాయకులు, ఇతర మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేశారు.

ఇకపోతే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వివేకానంద విగ్రహం ఏర్పాటు చేసిన తర్వాత.. అక్కడ కూడా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ప్రజాసంఘాలు, రాజకీయ పక్షాలు ర్యాలీలు నిర్వహించి.. ఫలానా వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించామని సమావేశాలు నిర్వహించామని రాజకీయ పక్షాలు వివరిస్తాం ు.. ఆ తర్వాత గాంధీ విగ్రహం ఉంటుంది. కోర్టు ముందు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

అదేవిధంగా తూప్రాన్, చేగుంటకు వెళ్లే సర్కిల్లో బాబు జగజీవన్ రావు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆ వైపు నుండి వచ్చే ప్రజల కు ముఖద్వారం వద్ద బాబు జగజీవన్ రావు విగ్రహం కనిపిస్తుంది. ప్రధాన చౌరసా_్తగా మారింది. బసవేశ్వర విగ్రహం సైతం ప్రము ఖంగా స్థానిక ప్రజలు చెప్పుకుంటారు. అనేక కార్యక్రమాలు నిర్వహించి నివాళులర్పిస్తారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆ పార్టీ వారు జాతీయ మహానేతలకు నివాళులర్పిం చిన తర్వాత తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలవేసి నామినేషన్ వేస్తుంటారు. గజ్వేల్ పట్టణ ముఖద్వారం ద్వారా మహానాయకుడు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ విగ్రహం ఉండగా ఆ పార్టీ నాయకులు ఎన్టీఆర్ అభిమానులు ప్రత్యేక జయంతి వర్ధంతి కార్యక్రమం నిర్వహించడమే కాకుండా రాజకీయ ర్యాలీలు సభలు సమావేశాలు ఆ విగ్రహం మీదుగా అంబేద్కర్ విగ్రహం గుండా ఇంద్ర పార్క్ చేరుకుంటాయి. గజ్వేల్ పట్టణంలో ఉన్న విగ్రహాలు 2023 ఎన్నికల నాటికి ఎన్నికల కూడలిగా మారుతాయి. రాజకీయ పక్షాలు నిర్వహించే ర్యాలీలు బ్యానర్లపై ఈ విగ్రహాలకు నామకరణం చేసి కరపత్రాలు ప్రచురిస్తారు. ఫలానా రంగారెడ్డి విగ్రహం నుంచి సైదయ్య విగ్రహం గుండా ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని కరపత్రాల్లో బ్యానర్ ప్రచురిస్తారు. సమీపిస్తున్న ఎన్నికల నేప థ్యంలో గజ్వేల్ పట్టణం పూర్తిగా కార్యకర్తలు నాయ కులు ప్రజలతో నిండిపో తుంది. మరోపక్క బస్టాండ్ కూడా సమీపంలో ఉండట ంతో ప్రయాణికులు కూడా నిత్యం 25 వేల మందికి పైగా రాకపోకలు సాగిస్తున్న విద్యార్థులు మరో 25 వేల మంది వరకు రాకపోకలు సాగిస్తున్నారు. దీంతో ప్రధాన చౌరస్తాలన్నీ నిండిపోయి కనిపిస్తాయి. ఈ నేపథ్యంలో విగ్రహాలను గుర్తుపట్టేవారు ఫోన్ల ద్వారా ఫలానా చోట ఉన్నట్లు సమాచారం ఇస్తారు. ఆ చోటుకు వారు చేరుకొని తిరిగి వెళ్ళిపోతారు. ప్రతి బుధవారం సంత జరుగుతున్న నేపథ్యంలో పట్టణ ప్రజలు, ఇరుగుపొరుగు గ్రామాల ప్రజలు గజ్వేల్ సంతకు వచ్చినప్పుడు ఈ విగ్రహాలను చిరునాముగా పెట్టుకొని అక్కడికి చేరుకుంటారు

నియోజకవర్గంలో బలపడుతున్న కాంగ్రెస్..

మర్కుక్‌లో బలపడుతున్న కాంగ్రెస్

- కాంగ్రెస్ అభ్యర్థి ప్రకటన తర్వాత మారనున్న తీరు
- కొత్త మండలం పై కాంగ్రెస్ నజర్

నవతెలంగాణ-మర్కుక్

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ బలపడుతున్నది. మండల పరిధిలోని 16 గ్రామాలుండగా.. 2011 లెక్కల ప్రకారం మండలంలో 47,150 జనాభా ఉన్నది. అందులో 24,120 మంది అక్షరాస్యులుగా ఉన్నారు. ఓటర్ల 17, 505 మంది ఉండగా.. 8,733 మంది పురుషుల, 8,772 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అయితే మహిళల ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక కార్యచరణ, ప్రణాళికను రూపొందించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. టీపీసీసీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు రహస్య సమావేశాలు నిర్వహించి.. పార్టీని బలోపేతం చేస్తున్నారు. ఇందుకు తోడు బీఆర్ఎస్‌లో గ్రూపు రాజకీయాలు కాంగ్రెస్ పార్టీకి కల్సిస్తోందని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. 2016లో జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 2016 అక్టోబరు 11న జగదేవపూర్ మండలంలోని చేబర్తి, అంగడికిష్టాపూర్, నర్సన్నపేట,గణేష్ పల్లి, ఎర్రవల్లి, వరదరాజు పూర్,శివారు వెంకటాపూర్, ములుగు మండలంలోని మర్కుక్, దామరకుంట, కర్కపట్ల, కాశిరెడ్డిపల్లి, బావానందపూర్, గంగాపూర్-యూసుప్ ఖాన్‌పల్లి, వర్గల్ మండలంలోని పాములపర్తి, పాతూరు,ఇప్పల గూడెం గ్రామాలతో మర్కుక్ మండలం నూతనంగా ఏర్పాటైంది. ఈ మండలంలో గ్రామాల్లో నాటినుండి కాంగ్రెస్ పార్టీకి బలమైన క్యాడర్ ఉండటంతో నజర్ పెట్టింది. ఆ స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి ఓటింగ్ శాతం కూడ ఉంది. మర్కుక్‌లో అంతర్గతంగా పావులు కదుపుతున్నారు. కాంగ్రెస్ పార్టీ మర్కుక్‌లో లోపల రాజకీయం చేస్తూ, తమ మార్క్ రాజకీయం చేస్తూ పార్టీ బలోపేతం చేస్తున్నారు. బీఆర్ఎస్‌లో అంతర్గత గ్రూపు దగాతలు, కుమ్ములాటలు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీకి విజయానికి కలిసోస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి బలమైన నేతలు వచ్చే అవకాశాముందని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. ఏదేమైనా గజ్వేల్ గడ్డ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని కాంగ్రెస్ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

వర్గల్‌లో బలపడపుతున్న కాంగ్రెస్ క్యాడర్..

నవతెలంగాణ-వర్గల్

వర్గల్ మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గతంలో బలంగా ఉండేది. తెలంగాణ రాష్ట్ర అవతరణ తరువాత కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక కొంత బలహీనపడింది. గతం నుంచి మండల వ్యాప్తంగా 27 గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఎక్కువగానే ఉండేవారు. సరైన నాయకత్వం లేకపోవడంతో క్రియాశీలకంగా ఎవ్వరు పనిచేయలే కపోయారు. గజ్వేల్ పట్టణంలో రేవంత్‌రెడ్డి భారీ బహిరంగ సభ నిర్వహించిన తరువాత కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం మరింతగా పెరిగింది. ఈ బహిరంగ సభ తరువాత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో మరింత ఉత్సాహం నింపింది. ఇటీవల రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ద్వారా కాంగ్రెస్ నేతల్లో కొత్త ఆశలు చిగురించాయి. కర్ణాటక ఎన్నికల ఫలితాల తరువాత పూర్తి స్థాయిలో కాంగ్రెస్ నేతలు ప్రజల్లో మమేకమై ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతున్నారు.

వర్గల్ మండలంలోని అవుసులోనిపల్లి శివారులో భూములు కోల్పోయిన రైతులు నిరసనలు తెలుపుతూ రెండు నెలలు ఉద్యమాన్ని నడిపిస్తే.. కాంగ్రెస్ నేతలే వారికి అండగా ఉండి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. ఈ ఉద్యమం ద్వారా పరిసర గ్రామాల్లోని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ దగ్గరైంది. మండలంలోని కాంగ్రెస్ పార్టీలో నూతనంగా కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పడిన కమిటీ సభ్యులు ఉత్సాహం పనిచేయడంతో పార్టీ మరింతగా బలపడుతుంది. యువత కుడా కాంగ్రెస్ వైపే మొగ్గు చూపుతున్నారు. మండల వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు కలసికట్టుగా ముందుకు వెళ్తూ పూర్వ వైభవాన్ని తేనున్నారు.

ములుగులో బీఆర్ఎస్‌కు ధీటుగా కాంగ్రెస్..

నవతెలంగాణ-ములుగు

మండలంలో బీఆర్ఎస్‌కు ధీటుగా కాంగ్రెస్ పార్టీ బలంగా ఉన్నది. మండల పరిధిలోని 24 గ్రామాల్లో మొత్తం 60,000 వరకు జనాభా ఉన్నది. 2014లో కాంగ్రెస్ నుంచి బహిలింపురు గ్రామానికి చెందిన వెంకట్రామిరెడ్డి ఎంపీపీగా ఎన్నికయ్యారు. అధిక సంఖ్యలో అప్పటి బీఆర్ఎస్‌కు చెందిన ప్రజా ప్రతినిధులు ఉన్నప్పటికీ.. కాంగ్రెస్ పార్టీకి చెందిన వెంకట్రామిరెడ్డి ఉండటంతో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఒక అడుగు వెనకకు వేశారు. 2019లో కాంగ్రెస్‌కు చెందిన అన్నసాగర్, మామిడ్యాల, నర్సాపూర్ సర్పంచులు గెలిచారు. వారు నేటికీ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. అదేవిధంగా కొత్తూరు ఎంపీటీసీ బూరం పోచమ్మ గెలుపొందారు. భారత్ జోడో యాత్రలో భాగంగా మండలానికి చెందిన పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు రాహుల్ గాంధీతో కలిసి నడిచారు.

బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలే.. కాంగ్రెస్ అస్త్రాలు

బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలే కాంగ్రెస్‌కు ఎన్నికల అస్త్రాలుగా మారాయి. అభివృద్ధిలో బీఆర్ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ.. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పని చేస్తున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని.. మరోమారు అధికారం చేపడితే తాము చేసే అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ.. పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో చేపట్టిన ఉచిత విద్యుత్, 108 సేవలు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం లాంటి అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తున్నారు. ఇలా సామాన్య కార్యకర్త మొదలుకుని అగ్ర నాయకుల వరకు నిరంతరం ప్రజా క్షేత్రంలో ఉండి.. పార్టీ పునర్వైభవానికి కృషి చేస్తున్నారు.

జగదేవపూర్ కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం..

నవతెలంగాణ-జగదేవపూర్

మండలంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల చేపడుతున్న కార్యక్రమాలతో పార్టీ శ్రేణిలో నూతన ఉత్సాహం వచ్చింది. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కార్యకర్తలను మండల స్థాయి నాయకులు కదిలిస్తూ.. కార్యక్రమాలు చేపడుతున్నారు. కానీ వాటిని ప్రచారం మాధ్యమాల్లో గాని సోషల్ మీడియాలో గాని ప్రచారం చేయకుండా.. పార్టీని గ్రామ స్థాయి నుంచే బలోపేతం చేస్తున్నారు. గ్రామస్థాయి నాయకులతో అందుబాటులో ఉంటూ ప్రజల అవసరాల్లో, ఆపదల్లో మండల నాయకులు పాలుపంచుకుంటున్నారు.. ప్రస్తుత ఓటు బ్యాంకును కాపాడుకోవడంతో పాటు.. మరింత పెంచడంలో నాయకులు నిమగ్నమయ్యారు. కాంగ్రెస్ అంటే అడగక పోయినా ఓటు వేసే వాళ్ళు ఉన్నారని, చేతి గుర్తుంటే అభిమానులు ఇప్పటికి చాలా మంది ఉండడం వారికి కలిసొచ్చే అంశం. చిన్నా పెద్ద అని తేడా లేకుండా పార్టీ శ్రేణులందరి పుట్టినరోజు వేడుకలను నిర్వహిస్తూ.. అందరిని ఒకతాటిపైకి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. యూత్ కాంగ్రెస్ కూడా గతంలో కంటే చురుకుగా పనిచేస్తూ క్యాడర్‌ను పెంచుతున్నది. ఏది ఏమైనా వచ్చే ఎన్నికల్లో మండలంలో కాంగ్రెస్ పార్టీ తన ఉనికిని చాటుకోవడానికి ప్రణాళికలు రచించి.. ముందుకువెళ్తున్నది.

నవతెలంగాణ

పట్టుబిగిస్తున్న జశ్వంత్‌రెడ్డి





విస్తృత పర్యటనలతో బిజీబిజీ..

గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పీసీసీ డెలిగేట్ సభ్యులు మాదాడి జశ్వంత్‌రెడ్డి నడుం బిగించారు. తనకున్న క్యాడర్‌తో గ్రామ గ్రామాన తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. నియోకవర్గంలోని ఉమ్మడి ఏడు మండలాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన డిక్లరేషన్ ఫారాలను ఇంటింటికీ పంపిణీ చేస్తూ.. కాంగ్రెస్ పార్టీ విజయానికి శ్రమిస్తున్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్, వర్గల్, ములుగు, జగదేపూర్, తూప్రాన్, మనోహరాబాద్, కొండపాక మండలాల్లో జశ్వంత్‌రెడ్డి విస్తృతంగా పర్యటిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ విధానా లను ప్రజలకు వివరిస్తూ తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ప్రజలకు తెలియజేస్తు న్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం కొస్తే చేపట్టబోయే కార్యక్రమాలను తీసుకుపోయే నిర్ణయాలను ప్రజలకు వివరిస్తున్నారు.

యువత భవితే కాంగ్రెస్ నినాదం, అమర వీరుల ఆశయ సాధన కాంగ్రెస్ విధానం తో గజ్వేల్ నియోజకవర్గం లో పిసిసి డెలిగేటు సభ్యులు మా దాడి జస్వంత్ రెడ్డి ప్రజల్లో నిత్యం ప్రచారం నిర్వహి స్తున్నారు. 18 సంవత్సరాల పైబడి చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ లను అధికా రంలోకి రాగానే అందజేస్తామని చెప్తున్నారు. పోలీసు ఆర్టీసీ ఉద్యోగుల పిల్లల కోసం వరంగల్ హైదరాబాదులో విద్యాలయం ఏర్పాటు చేసి ఆరో తరగతి నుండి పట్టభద్రుడు అయ్యే వరకు న్యాయమైన విద్యను అందించడం కాంగ్రెస్ విధానం అని ప్రజలకు వివరిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ఈడబ్ల్యూఎస్ వర్గాల విద్యా ఫీజు రియంబర్స్‌తో పాటు పాత బకాయిలు పూర్తిగా చెల్లిస్తామన్నారు. పాలమూరు తెలంగాణ మహాత్మా గాంధీ శాతవాహన యూనివర్సిటీలు ఇంటర్నెట్ యూనివర్సిటీగా మార్చడంతో పాటు ఆదిలాబాద్ ఖమ్మం మెదక్‌లో నూతన ఇంటర్మీడియట్ యూని వర్సిటీ ఏర్పాటు చేస్తామన్నారు. బాసరలో రాజీవ్ గాంధీ త్రిబుల్ ఐటీ మాదిరిగానే 4 నూతన త్రిబుల్ ఐటీలను ఏర్పాటు చేసి గ్రామీణ విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించడం కాంగ్రెస్ లక్ష్యమని ప్రచారం నిర్వహిస్తున్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడంతోపాటు అన్ని మండల కేంద్రాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ హాయంలో నిరుద్యోగ రహిత రాష్ట్రంగా తెలంగాణ తీర్చిదిద్దేందుకు ఏఐసీసీ యువనేత రాహుల్ గాంధీ నేతృతంలో ఉద్యోగ నిర్మూలనకు కృషి చేస్తామని ఇంటింటి ప్రచారంలో పేర్కొంటున్నారు. తెలంగాణలో తొలి మల్లీ దశ ఉద్యమాల్లో ప్రాణాలర్పించిన యువతి యువకులకు ఉద్యమ వీరులుగా గుర్తించి వారి కుటుంబంలో ఒక్కరికి ప్రభుత్వ ఉద్యోగం అదేవి ధంగా 25 వరకు గౌరవ పెన్షన్ అమలు చేస్తామ న్నారు ఉద్యమంలో పాల్గొన్న యువతపై నమోదైన కేసులను ఎత్తివేయడంతో పాటు జూన్ రెండున వారికి తెలంగాణ ఉద్యమకారులు ప్రభుత్వం గుర్తింపు కార్డు అందజేస్తుందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో మొత్తం 177 గ్రామాలు ఉండగా అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ పత్రాలను పంపిణీ చేస్తున్నామని కార్యకర్తలు చెప్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతి ఇంటిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటి కార్యక్రమాలు చేపట్టి పార్టీ బలోపేతానికి నడుము బిగించారు. గజ్వేల్ అసెంబ్లీ స్థానాన్ని కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న పిసిసి డెలిగేట్ సభ్యులు మాదాడి జస్వంత్ రెడ్డి నాయకత్వంలో గజ్వేల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రోజురోజుకు బలోపేతం చేస్తున్నామని కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అంటున్నారు.. నోటిఫికేషన్ వచ్చేనాటికి కాంగ్రెస్ పార్టీ మరింత ప్రజల్లో పలుకుబడి సంపాదించు కుంటుంది. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక చర్యలతో పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాలను మహిళలకు వృద్ధులకు దగ్గరుండి వివరిస్తున్నారు. 2023 ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని చేతి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బూత్ కమిటీ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు కొంతకాలంగా గజ్వేల్ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఏఐసిసి, పీసీసీ నేతలు గజ్వేల్ నియో జకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు చేపడుతున్నారు. నియోజకవర్గంలో తనకున్న కార్యకర్తలతో ముందుకు వెళ్తున్నారు. నియోజకవర్గంలో ఆయనకు అపూర్వ స్పందన వస్తుంది. దీంతో 2023 ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన బాహాటంగా ప్రజలకు తెలియజేస్తున్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో చేపట్టి కార్యక్రమాలను తన సొంత నిర్ణయాలు కాకుండా పార్టీ కార్యక్ర మాలను అమలు చేస్తామని ప్రజలకు చెప్తున్నారు. ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ, ఏఐసీసీ యువ నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ యువ నాయకురాలు ప్రియాంక గాంధీ, పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో సూచనలు సలహాలు పాటిస్తూ ముందుకు వెళుతున్నట్లు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మరో మూడు నాలుగు నెలలు జరిగే సాధారణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు. పార్టీ పిలుపు కార్యక్రమాలను నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో చేపడుతున్నట్లు పార్టీ కార్యకర్తలు నాయకులు అంటున్నారు. దీంతో పార్టీకి నియోజకవర్గంలో రోజురోజుకు పుంజుకు ంటుంది. గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేస్తున్నడంతో ఆయనను గట్టిగా ఎదుర్కోవాలని నియోజకవర్గంలో కార్యకర్తలను, నాయకులను సమీకరిస్తున్నారు. పాత క్యాడర్ను, మాజీ ఎమ్మెల్సీ దివంగత మాదాడి రంగారెడ్డి అనుచరులను వారి కుటుంబా లను కలుస్తూ తనకు అవకాశం వస్తే పనిచేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తరచుగా వారితో టచ్ లో ఉంటున్నారు. ఈసారి కాంగ్రెస్ జెండాను గజ్వేల్ గడపై ఎగర వెయ్యా లని కార్యకర్తు, నాయకులు భావిస్తున్నారు. అన్ని మండల కేంద్రా ల్లో పార్టీ కార్యక్రమాలను చేపడుతున్నారు. అన్ని గ్రామాల్లో పార్టీ పిలుపుమేరకు సభలు సమావేశాలు నిర్వహి స్తున్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాడర్ను చెదరకుండా జాగ్రత్త పడుతున్నారు. పార్టీలో ఎలాంటి విభేదాలు ఉన్న వాటిని పక్కన పెట్టి ఎవరి కి వారు పార్టీ పటిష్ట కోసం పనిచేస్తున్నట్లు నాయకులు, కార్యకర్తలు చెప్తున్నారు. తన తండ్రి నియోజకవర్గానికి ఎంతో అభివృద్ధి చేశారని ఆయన కార్యకర్తలకు నాయకులకు సీనియర్లకు గుర్తు చేస్తున్నారు. ఇప్పటికి గజ్వేల్ నియోజక వర్గంలో రంగారెడ్డి అభివృద్ధి చెరగని ముద్రగా ఉందని జశ్వంత్ రెడ్డి చెప్పుకొస్తున్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ ఆది నాయకత్వం గజ్వేల్ నియోజకవర్గం పై ప్రత్యే క దృష్టి పెట్టిందని చెప్పాలి.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే

నిర్వాసితులకు సకల సౌకర్యాలు ఏర్పాటు

- నిర్వాసితుల ఉపాధి కోసం పరిశ్రమల కారిడార్ ఏర్పాటు..
- చేతి వృత్తిదారులకు ప్రత్యేక ఉపాధి కేంద్రాలూ..
- పీసీసీ డెలిగేట్ సభ్యులు మాదాడి జశ్వంత్‌రెడ్డి


ఎమ్మెల్యే టిక్కెట్ కోసం దరఖాస్తు చేస్తూ..

నవతెలంగాణ -గజ్వేల్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నిర్వాసితులకు స్వయం ఉపాధి, పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని పీసీసీ డెలిగేట్ సభ్యులు మాదాడి జశ్వంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వాసితులను ఆగమాగం చేసిందని.. గ్రామాలను గజ్వేల్‌కు తరలించి రెక్కలు విడిచిందన్నారు. కొండపోచమ్మ, మల్లన్నసాగర్ నిర్వాసితులను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వారికి రుణ సదుపాయం అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ముఖ్యంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమ కారిడార్ను గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేస్తామన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టు కింద 14 గ్రామాలు, కొండపోచమ్మ ప్రాజెక్టు కింద ఏడు గ్రామాలు వారి సొంత గ్రామాలను విడిచి వచ్చారన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని ఆదుకుంటామని వారిని ఆగం చేసినట్లు ఆయన విమర్శించారు. పూర్తిస్థాయిలో మల్లన్న సాగర్, కొండపోచమ్మ జలాశయం కింద గ్రామాలు కోల్పోయిన వారికి పూర్తి ప్యాకేజీ ఇవ్వలేకపోయిందన్నారు. యువతి, యువకులకు ఉపాధి అవకాశాలు లేవని దీంతో బ్రతుకుతెరువు కోసం వెతుకలాడుతున్నారన్నారు. గ్రామాలు ఖాళీ చేసే ముందు అనేక మాటలు చెప్పారని అధికారులు కానీ ఇప్పుడు మాట మార్చు అనేక ఇబ్బందులు గురి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే నిర్వాసితుల ప్రత్యేక శ్రద్ధతో అనేక కార్యక్రమాలు చేపడతామన్నారు. యువతకు ఉపాధి అవకాశాలతో పాటు కులవృత్తులకు పెద్దపీట వేస్తామన్నారు. ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ఉన్న మల్లన్న సాగర్ నిర్వాసితులను అన్ని విధాల ఆదుకుంటామన్నారు. చేతి వృత్తుదారులు పనులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారందరికీ స్వయం ఉపాధి కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. మల్లన్న సాగర్, కొండపోచమ్మ జలాశయం నిర్వాసితులకు అందవలసిన ప్యాకేజీ రావలసిన మూలిక వసతులు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేపడతామన్నారు. 21 గ్రామాల ప్రజలకు ఉపాధులు లేక దూర ప్రాంతాలకు కూలీలకు వెళ్తున్నట్లు ఆయన చెప్పారు. భూమి అనుబంధాన్ని ప్రజలకు టీఆర్ఎస్ ప్రభుత్వం దూరం చేసిందని ఆ పాపం ఊరికే పోదు అన్నారు. గ్రామాలు ఖాళీ చేసిన తర్వాత కనీసం ముఖ్యమంత్రి, మంత్రులు ఎమ్మెల్యేలు ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. అనేక నిరసన కార్యక్రమాలను నిర్వాసితులు చేపడుతున్నారని వారికి సంఘీభావంగా నిలబడుతున్నమన్నారు. కొండపోచమ్మ జలాశయం నిర్వాసితులకు ములుగు మండలం తునికి బొల్లారంలో ఆర్ అండ్ ఆర్ కాలనీ నిర్మించగా నాణ్యతగా లేదన్నారు. అదేవిధంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ముట్రాజ్పల్లి సమీపంలో 14 గ్రామాలకు ఆర్అండ్ఆర్ కాలనీ నిర్మించాలని.. చిన్న వర్షాలకి పూర్తిగా నాణ్యతగా లేకపోవడంతో వర్షం నీరు ఇంటిలో వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే మరమ్మతులు చేపడతామన్నారు. మరమతులు కావలసిన నిధులను ప్రభుత్వం మంజూరు చేసేలా తాము అధికారంలోకి రాగానే మరమ్మతులు చేపడతామన్నారు. 21 గ్రామాలకు ఉపాధి కోసం ప్రత్యేక పరిశ్రమ కారిడార్‌ను నిర్మించేందుకు తాము అధికారంలోకి ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామన్నారు. ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రాజెక్టులో ఇల్లు కోల్పోయిన వారికి ప్యాకేజీలు రాకపోవడంతో ఇచ్చిన ఐదు లక్షల రూపాయలు ఖర్చు కావడంతో నిర్వాసితులు తలగమించిన కష్టాలను ఎదుర్కొంటున్నారు. రైతులను కూలీలుగా ప్రభుత్వం మార్చిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

తాతల ముత్తాతల నుండి భూమి అనుబంధాన్ని పెంచిపోసుకున్న మల్లన్న సాగర్ , కొండపోచమ్మ జలాశయం నిర్వాసితులకు అన్యాయమే జరిగిందన్నారు. నిర్వాసితులను న్యాయం కోసం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత భట్టి విక్రమార్క, మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశామని గుర్తు చేశారు. రజక, నాయీబ్రాహ్మణ, కమ్మరి, కుమ్మరి, చేనేత, మేతర ఇతర కులాలు పూర్తిగా చేతులు కోల్పోయి రోడ్డును పడ్డారని ఆవేదన చెందారు. వారిని ప్రభుత్వం ఆదు కోలేకపోయిందన్నారు. వారి ఉపాధి కోసం ప్రత్యేక కేంద్రా లను ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవ సరం ఉండేది కానీ ప్రభుత్వం ఆదర్శంగా అడుగులు వేయ డం లేదన్నారు. వారికి నిర్మించిన కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం రాగానే కులాల వారీగా చేతి వృత్తిదారులకు స్థానికంగా ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం సాయం చేస్తామన్నారు. ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని కులాలకు, అన్ని చేతి వృత్తులకు ఉపాధి పొందే విధంగా ప్రత్యేక ప్యాకేజీని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆలోచించే అవకాశం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నిర్వాసితులు అండగా నిలవాలన్నారు. యువత తప్పుదారి పడకుండా కాంగ్రెస్ పార్టీ అనేక తీర్మానం చేస్తుందని ఆ తీర్మాలను డిక్లరేషన్ మొదటగా మల్లన్నసాగర్, కొండపోచమ్మ జలాశయంలో గ్రామాలు కోల్పోయిన యువతకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ విషయాన్ని తాను టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకపోతామన్నారు. అవసరమైతే ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ మల్లన్న సాగర్ కాలనీ పర్యటించేలా చూస్తామన్నారు. 2023లో దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నిర్వాసితులు దీవించాలని ఆయన కోరారు.

సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి



రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్

నవతెలంగాణ-సంగారెడ్డి: సీఎం కేసీఆర్ పేదల పక్షపాతి అని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం సంగారెడ్డి పట్టణంలోని మండే మార్కెట్ లో 54 లక్షల నిధులతో సిసి బెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు పేదల పక్షాన ఆలోచించే వ్యక్తి అని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అభివృద్ధి సంక్షేమాలను చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలబడ్డ నా వ్యక్తి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. గతంలో అనేక ప్రభుత్వాలు పరిపాలించిన ఎక్కడ పేదల జీవితాల్లో మార్పులు రాలేదని, గతంలో కరెంటు కష్టాలు రాష్ట్ర ప్రజలందరూ చూశారని ఇప్పుడు 24 గంటలు విద్యుత్ సరఫరా నిరంతరాయంగా జరుగుతున్న సంగతి గమనించాలన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి, కమిషనర్ సుజాత, నాయకులు విజయేందర్ రెడ్డి, బొంగుల రవి ,గోవర్ధన్ నాయక్, ప్రభు గౌడ్ వీధి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు దుర్గయ్య ,ఇంతియాజ్, బంగారు కృష్ణ ,అనిత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే పార్టీని గెలిపించాలి



అభివృద్ధి పనులకు మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన

నవతెలంగాణ-నంగునూరు

గత ప్రభుత్వాలు చేయని పనులు రెండు సార్లు గెలిచిన బీఆర్ఎస్ హాయంలోనే జరిగాయని, అభివృద్ధి చేసే పార్టీని గెలిపించాలని ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని దర్గపల్లి గ్రామంలో వెలమ కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్డు, మురికి కాల్వలు,గొర్రెల షెడ్ పనులను శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు తెలంగాణ ప్రభుత్వంపై విమర్శలు తప్ప పనుల్లో చేతకాదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సీత బాలయ్య, ఎంపీటీసీలు ఎడ్ల సౌజన్య- నర్సింహారెడ్డి,మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, జడ్పీటీసీ తడిసిన ఉమా,రాష్ట్ర ఆయిల్ ఫామ్ సొసైటి ఉపాధ్యక్షుడు ఎడ్ల సోమిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వేముల వెంకట్ రెడ్డి, సొసైటి చైర్మన్లు కోల రమేష్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి పాల్గొన్నారు.

గోడ రాతల ప్రచారం



- గోడలపై సంక్షేమ పథకాల ప్రచారం
- గ్రౌండ్‌వర్క్ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు
- 17 సోనియా సభకు సమీకరణపై కాంగ్రెస్ దృష్టి
- చేరికల్లేక డీలా పడుతున్న బీజేపీ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి మెదక్ జిల్లాలో 10 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. అంతటా ఎన్నికల వాతావరణం నెలకొంది. గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, వామపక్షాలు ఎవరికి వారే తమ కార్యక్రమాల్లో ఉంటున్నారు. ప్రకటించబడిన బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రభుత్వ పరమైన కార్యక్రమాల్లో పాల్గొంటు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నారు. మరో పక్క పార్టీలోని అసమ్మతుల్ని బుజ్జగించే పనినీ కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్‌లో ఓ నాలుగు చోట్ల మాత్రం తొలి జాబితాలో అభ్యర్థుల్ని ప్రకటించే అవకాశముంది. మిగతా చోట పోటీ తీవ్రంగా ఉండడంతో అభ్యర్థి ఖరారులో పార్టీ అధినేతలు తలలు పట్టుకుంటున్నారు. బీజేపీలో చాలా చోట్ల బలమైన అభ్యర్థులు లేకపోవడంతో ఇతర పార్టీల్లోని ఆశావాహుల్ని ఆకర్షించే పనిలో ఉన్నది. వామపక్షాలు ప్రజలు, కార్మికులు, ఉద్యోగులు, విద్యార్థుల సమస్యలపై ఆందోళన పోరాట కార్యక్రమాలు చేస్తున్నారు. బీఎస్పీ సైతం కొన్ని చోట్ల కార్యక్రమాలు చేస్తుంది.

గోడ రాతలు షురూ

కేసీఆర్ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థులుగా ప్రచారాన్ని షురూ చేశారు. గోడ రాతల ద్వారా ప్రజల్లోకి వెళ్లేందుకు అందరి కంటే ముందు ప్రయత్నిస్తున్నారు. పటాన్‌చెరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి నియోజకవర్గమంతటా గోడ రాతలు రాయించుకున్నారు. 'కారు గుర్తుకే మన ఓటు' తో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బంధు, రైతు భీమా, దళిత బంధు, బీసీ, మైనార్టీ బంధు, కేసీఆర్ కిట్, ఆసరా పింఛన్లు, ఉచిత చేపల పంపిణీ, సబ్సిడీ గొర్రెల పంపిణీ, కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ ఇలా అన్ని పథకాల గురించి వివరిస్తూ గోడ రాతలు రాశారు. పటాన్‌చెరు, అమీన్‌పూర్, గుమ్మడిదల, ఆర్‌సీపురం, జిన్నారంలోని పారిశ్రామిక వాడలో పెద్ద పెద్ద ప్రహరీ గోడలన్నీ బీఆర్ఎస్ ఎన్నికల రాతలతో నిండిపోయాయి. నారాయణఖేడ్, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, గజ్వేల్, అందోల్, దుబ్బాక నియోజక వర్గాల్లో వివిధ రూపాల్లో అభ్యర్థుల గురించి ప్రచార కార్య క్రమాలు నిర్వహిస్తున్నారు.

17న సోనియా సభ సమీకరణపై కాంగ్రెస్ దృష్టి

తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ అనే ప్రచారాన్ని కాంగ్రెస్ పెద్ద ఎత్తున చేపట్టింది. అందులో భాగంగా హైదరాబాద్‌లో జరిగే సీడబ్యూసీ సమావేశాల అనంతరం 17న భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నారు. ఆ సభకు సోనియా గాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నందున భారీ జనసమీకరణకు పూనుకున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా కూడా జనాన్ని సమీకరించేందుకు నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. జగ్గారెడ్డి, దామోదర రాజనర్సింహ్మ ఇద్దరు కూడా కీలకమైన నాయకులుగా ఉన్నారు. వీరితో పాటు ఆయా నియోజకవర్గాల్లోని ఆశావహులు సైతం సోనియా గాంధీ సభ సక్సస్ చేయాలనే తపనతో పనిచేస్తున్నారు. నియోజకవర్గాల్లో కార్యకర్తల్ని సమాయత్తం చేస్తున్నారు. తొలి జాబితాలో సంగారెడ్డి నుంచి జగ్గారెడ్డి, అందోల్ నుంచి దామోదర రాజనర్సింహ్మ, జహీరాబాద్ నుంచి డాక్టర్ చంద్రశేఖర్, నర్సాపూర్ నుంచి రాజిరెడ్డికి టికెట్ వచ్చే అవకాశముందంటున్నారు. వీరికి పెద్దగా పోటీ లేకపోవడంతో నియోజవర్గంలో వారి అనుచరుల ద్వారా ప్రచారాన్ని సాగిస్తున్నారు.

> ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం జరుగుతాయా..? వెనక్కు జరుగుతాయా..? అనే చర్చను పక్కన పెడితే రాజకీయ పార్టీలు మాత్రం ప్రిపరేషన్‌లో తలమునకలయ్యాయి. బీఆర్ఎస్ ప్రకటించిన అభ్యర్థులు గ్రౌండ్‌వర్క్ చేస్తూనే ప్రజల్లోకెళ్లేందుకు గోడ రాతల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. సంక్షేమ పథకాల్ని గోడ రాతల ద్వారా ప్రచారం చేస్తున్నారు. 17న జరిగే సోనియాగాంధీ సభకు జనాల్ని సమీకరించే పనిపై కాంగ్రెస్ నేతలు దృష్టి సారించారు. ఆశించిన మేరకు అసమ్మతి నేతల చేరికల్లేకపోయే సరికి బీజేపీ ఢీలా పడుతోంది. తొలి జాబితాలో ఎవర్ని ప్రకటిస్తారో చూడాలి. ఎన్నికలతో నిమిత్తంగా లేకుండా రాజకీయ పార్టీలు మాత్రం ప్రజల్లో ఉండేందుకు ప్రయత్నిస్తున్నాయి.

చేరికల్లేక ఢీలా పడుతున్న బీజేపీ

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లోని అసమ్మతివాదులు భారీ ఎత్తున బీజేపీ చేరుతారని ఆశపడ్డ ఆ పార్టీకి నిరాశ తప్పట్లేదు. పైగా బీజేపీలో ఉన్న చంద్రశేఖర్‌రెడ్డి ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరి జహీరాబాద్ నుంచి పోటీ చేయబోతున్నారు. అక్కడ గత ఎన్నికల్లో పోటీ చేసిన జంగం గోపిని పార్టీలో తలెత్తిన విభేదాలతో ఆయన్ను సస్పెండ్ చేశారు. దీంతో జహీరాబాద్‌లో బలమైన అభ్యర్థిలేని పరిస్థితి ఉంది. సంగారెడ్డి బీఆర్ఎస్ నుంచి పులిమామిడి రాజుకు పువ్వు జెండా కప్పినా ఆయన నిర్వహించిన సభ జనం లేక వెల వెలబోయింది.

కేంద్రం నుంచి ఇద్దరు మంత్రులు పార్టీ ఎన్నికల రథసారది ఈటెల బడా నాయకులంతా హాజరైన సభ ఖాళీ కుర్చీలతో జరిగే సరికి పీఎంఆర్ చేరిక వల్ల పెద్ద ప్రయోజనమేమీ లేదనే చర్చ నడుస్తుంది. పటాన్‌చెరు, నారాయణఖేడ్, నర్సాపూర్, మెదక్‌లో వసల అభ్యర్థుల కోసం ఎదురు చూస్తున్నారు. గజ్వేల్‌లో ఈటెల రాజేందర్ పోటీ చేస్తారని చెబుతున్నా ఆయన నియోజకవర్గంలో పర్యటించి ఎన్నికల క్యాంపెయిన్ చేస్తున్నదిలేదు. ఇక విజయశాంతి పోటీ చేస్తారని ప్రచారం జరిగినా ఆమె కనీసం దరఖాస్తు కూడా చేయలేదు.

కేసీఆర్ పాలనలో ఐదు విప్లవాలు



- ఆహార ధాన్యాల ఉత్పత్తిలో మనమే ముందంజ
- పరిశ్రమలు పెట్టేందుకు తెలంగాణ అనువైంది
- గుంతపల్లిలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ
- రూ.300 కోట్ల పెట్టుబడితో కంపెనీ ఏర్పాటు
- శంకుస్థాపన చేసిన మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

కేసీఆర్ పాలనలో ఐదు రకాల విప్లవాలు సాధించామని, పరిశ్రమలు పెట్టేందుకు తెలంగాణ అనువైన ప్రాంతంగా వివిధ దేశాల నుంచి కంపెనీలు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు వస్తున్నారని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం కొండాపూర్ మండలంలోని గుంతపల్లిలో రూ.300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న మోనిస్‌ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో ఐదు రకాల విప్లవాలు సాధించామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తొలినాళ్లల్లో 68 లక్షల టన్నుల ధాన్యం పండిస్తే ప్రస్తుతం 3 కోట్లా 50 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందన్నారు. దేశంలోనే ధాన్యం పడించే విషయంలో రాష్ట్రం ప్రథమ స్థానంలోఉందని పేర్కొన్నారు. తెలంగాణలో పండే పత్తికి కూడా దేశంలో మంచి డిమాండ్ ఉందన్నారు. అదే విధంగా కొండాపూర్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ పెట్టడం వల్ల స్థానికులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. పరిశ్రమను 18 నెలల వ్యవధిలోనే నిర్మాణం పూర్తి చేసి యూనిట్‌ను ప్రారంభించేందుకు యాజమాన్యం సిద్ధంగా ఉన్నందున స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు అందుకు సహకరించాల్సిన అవసరముందని సూచించారు. ప్రభుత్వ పరంగా ఏలాంటి ఇబ్బందులు ఉండబోవన్నారు. కంపెనీ పెట్టేందుకు దేశంలోని 8 రాష్ట్రాల్లో తిరిగిన తర్వాతనే 2018లో తెలంగాణ ప్రభుత్వాన్ని సంప్రదించారన్నారు. రాష్ట్రంలోని కేసీఆర్ పాలన పట్ల నమ్మకం ఏర్పడిన తర్వాతనే కొండాపూర్‌లో పరిశ్రమ పెట్టేందుకు యాజమాన్యం సిద్ధపడిందన్నారు. మనపై నమ్మకంతో వచ్చి పరిశ్రమ పెడుతున్నందున ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉంటుందన్నారు. రాష్ట్రంలో చెట్లను పెంచడం ద్వారా హరిత విప్లవం సాధించామన్నారు. రాష్ట్రంలో 46 వేల చెర్వులు, కుంటల్లో 30 కోట్ల చేప పిల్లల్ని వదిలి చేపల ఉత్పత్తిలో దేశంలో మొదటి స్థానంలో రాష్ట్రం నిలిచినందున నీలి విప్లవం సాధించామన్నారు. గొర్రెల పెంపకం ద్వారా మాంసం ఉత్పత్తిలోనూ దేశంలో రాష్ట్రం అగ్రస్థానంలోకి నిలిచి నీలి విప్లవం సృష్టించామన్నారు. లీటర్ పాలపై రూ.4 రాయితీ ఇచ్చి మదర్ డైయిరీ ద్వారా పాల ఉత్పత్తిలో ప్రగతి సాధించి క్షీర విప్లవం సాధించామన్నారు. విదేశాల నుంచి వంట నూనెలు, పామాయిల్ దిగుమతి చేసుకుంటున్న మన రాష్ట్రంలోనే నూనెల ఉత్పత్తి చేసేందుకు దోహదపడేలా 20 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగుకు రాష్ట్రం ఏర్పాట్లు చేస్తుందన్నారు. ఇప్పటికే 1.50 లక్షల ఎకరాల్లో పాయిల్ తోటల్ని సాగు చేసి ఎల్లో విప్లవం సాధించే విధంగా ముందుకు పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులతో పాటు రాష్ట్ర పరిశ్రమలు, ఇతర శాఖల ఉన్నతాధికారులు, చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్, ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్ మాధురి, ఎంపీపీ పి.మనోజ్‌రెడ్డి పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధే కేసీఆర్ లక్ష్యం





- గోదావరి జలాలతో కళకళలాడుతున్న చెరువులు కుంటలు
- మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-మర్కుక్

గత ప్రభుత్వాలు 60 ఏళ్లుగా అధికారంలో ఉండి ఏనాడూ కులవృత్తుల అభివృద్ధికి కృషి చేయలేదని, బీఆర్ఎస్ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తరువాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో సబ్బండ వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. బుధవారం మర్కుక్ మండలంలో గల కొండపోచమ్మ జలాశయంలో 7వ విడత ఉచిత చేపపిల్లలు, రొయ్యపిల్లలను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డీసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలిసి వదిలారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కుల వృత్తిదారుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని రాష్ట్రంలో ఒకప్పుడు ఎడారిగా ఉన్న ప్రాంతాలను గోదావరి జలాలను తెచ్చి బీడు భూములను పచ్చని పొలాలతో సస్యశ్యామలం చేసిన ఏకైక సిఎం కేసీఆర్ అని ఉద్యమ నాయకుడుగా ఉండి ఒక విజన్ కలిగిన నాయకుడని కేసీఆర్ అన్నారు. ప్రతిపక్ష నాయకులు రాష్ట్రంలో నిర్మించిన ప్రాజెక్టులపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, ప్రతిపక్ష నాయకులు ప్రాజెక్టు వద్దకు వచ్చి చూడండి.. జలకలతో ప్రాజెక్టు ఎలా కళకళలాడుతున్నాయో మీకు తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పిటిసి యెంబరి మంగమ్మ రామచంద్రం, మర్కుక్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, సర్పంచులు భాస్కర్, భాగ్య బిక్షపతి, మంజుల నర్సింలు, ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్

తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత మత్స్య సొసైటీల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక మహతి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గంలో 59 సొసైటీ సంఘాలకు గాను మొత్తం 2283 మంది సభ్యులకు మత్స్య శాఖ సహకార సంఘం గుర్తింపు కార్డులను పంపిణీ చేశామన్నారు. 2016 సంవత్సరంలో ఉచితంగా చేపల పంపిణీ కార్యక్రమం మొదలుపెట్టినప్పుడు మూడు వేలకు పైగా చెరువులల్లో చేపలు వదిలినం ఇది సరిపోదు అని ఇప్పుడు సుమారుగా 24 వేల చెరువుల చేపలు వదిలే కార్యక్రమం చేపట్టినట్లు ఆయన చెప్పారు. పంచాయతీరాజ్ ఉండే ఈ సొసైటీ అనేక ఇబ్బందుల వల్ల అందులో నుండి సపరేట్ మత్స్య శాఖ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జే పాటిల్, మత్స్య శాఖ కమిషనర్, సంఘ పెద్దలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

తాగునీరు లేక తల్లడిల్లిన హుస్నాబాద్ నేడు కోనసీమ





- రూ.7,752 కోట్లతో అభివృద్ధి
- రాష్ట్ర వైద్య ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

మిట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గంలో తాగునీరు లేక తల్లడిల్లిన హుస్నాబాద్ ప్రాజెక్టుల నిర్మాణంతో నేడు కోనసీమలా మారిందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బుధవారం హుస్నాబాద్ మండలం లోని కిషన్ నగర్ లో సమీకృత భవనాల కార్యాలయాన్ని, రూ.20 లక్షలతో టీఎన్జీవో భవన నిర్మాణానికి భూమి పూజ, ఏసిపి కార్యాలయ ఆఫీసుకు మంత్రి హరీష్ రావు, సిద్దిపేట పోలీస్ కమిషనర్ శ్వేత, ఎమ్మెల్యే సతీష్ కుమార్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ స్థానిక నాయకులతో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం సమీకృత భవన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రాలలో మాత్రమే సమీకృత పరిపాలన భవన సముదాయాలు నిర్మించుకున్నామని కానీ రెవెన్యూ డివిజన్ స్థాయిలో నిర్మించిన హుస్నాబాద్ ఐటీసీ భవనం తెలంగాణ రాష్ట్రంలో మొదటిదని అన్నారు. ఒకప్పుడు హుస్నాబాద్ అన్నీ గుంతల రోడ్లు ఉండేవని, ఇప్పుడు అన్ని సీసీ రోడ్లు అయ్యాయని అన్నారు.. దాదాపుగా హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రూ.7752 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామన్నారు. రూ.19 వేల కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ ప్రారంభించుకోవడం సంతోషకరమన్నరు. రూ 2500 కోట్ల రూపాయలతో గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేశామన్నారు.రాబోయే రోజుల్లో ఈ ప్రాంతానికి రెండు పంటలకు ఢోకా లేదన్నారు .60 ఏళ్ల అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేదు. ఇప్పుడు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏమన్నా అభివృద్ధి జరిగిందా.. అంటూ సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఎన్ని ట్రిక్కులు చేసిన కేసీఆర్ మూడోసారి సీఎంగా హ్యాట్రిక్ కొట్టడం ఖాయం. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్, సిద్దిపేట జిల్లా జడ్పీ చైర్ పర్సన్ రోజా శర్మ, జిల్లా పరిషత్ వైఎస్ చైర్మన్ రాజారెడ్డి , మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వేములవాడ తరువాత రెండో స్థానంలో పొట్లపల్లి

పొట్లపల్లి రామాలయం 100 సంవత్సరాల చరిత్ర గలదని గతంలో 108 గుడులు పొట్లపల్లి గ్రామంలో ఉండేవని పెద్దలు చెప్పుకుంటున్నారని స్వయంభు రాజరాజేశ్వర స్వామి వెలసిన గుడి తెలంగాణలో వేములవాడ తరువాత రెండవ స్థానంలో ప్రసిద్ధి చెందిందని మంత్రి హరీశ్‌రావు అన్నారు. రామాలయం పురాతనమైనదని నూతనంగా నిర్మించాలని ఇక్కడి ప్రజలు కోరిన వెంటనే రూ.40 లక్షల రూపాయలు నిర్మాణం కోసం కేటాయించామని తెలిపారు. అనంతరం పొట్లపల్లి స్వయంభు శ్రీ రాజరాజేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి హరీష్ రావు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్షాలు కేవలం మాటలు మాత్రమే మాట్లాడతారని చేతలు మన ప్రభుత్వం చేస్తుందని ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు ఈరోజు దక్షిణ భారతదేశ ధాన్యాగారంగా తెలంగాణ అభివృద్ధి చెందిందని అన్నారు. నీటిపారుదల రంగంలో దేశంలోనే విప్లవాత్మకమైన చర్యలు చేపట్టి ప్రాజెక్టులు నిర్మించుకున్నామని, మేనిఫెస్టోలో లేని పథకాలు కూడా ఎన్నో అమలు చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని అన్నారు.

రేషన్‌కార్డులో పేరున్నవారంతా వేలిముద్ర ఇవ్వాలి

- జిల్లా పౌరసరఫరాల అధికారి కోట్ల వనజ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లా వ్యాప్తంగా ఉన్న రేషన్‌కార్డుదారులందరూ విధిగా వేలి ముద్రలివ్వాలని జిల్లా పౌరసరఫరాల అధికారి కోట్ల వనజ ఒక ప్రకటనలో తెలిపారు. రేషన్‌కార్డులో నమోదై ఉన్న ఆ కుటుంబ సభ్యులందరూ వారి వేలి ముద్రలను స్థానిక రేషన్ షాపుల్లో ఉన్న ఈపాస్ యంత్రం ద్వారా ధృవీకరించుకోవాలన్నారు. ఒక రేషన్‌కార్డులో ఉన్న కుటుంబ సభ్యులందరూ రేషన్ దుకాణానికి వెళ్లి వారి వేలి ముద్రలు నమోదు చేసుకోవాలన్నారు. రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీ పూర్తయిన తర్వాత కూడా రేషన్ షాపులు తెరిచి ఉంటాయన్నారు. రేషన్ షాపులు తెరచి ఉంచి వేలి ముద్రలు నమోదు చేసుకోవాలని జిల్లాలోని రేషన్ డీలర్లందరికీ జిల్లా అదనపు కలెక్టర్ ఆర్‌డీ మాధురి తరపున ఆదేశాలు జారీ చేయబడ్డాయన్నారు. వేలి ముద్రలు నమోదు చేయడం ద్వారా కార్డులో ఉన్న వాళ్ల సంఖ్య నిర్ధారించబడుతుందన్నారు.

నడిరోడ్డుపై విద్యుత్ స్తంభం




- రోడ్డుకు మధ్యలో స్తంభం ఎంచి తారు రోడ్డు
- నిర్లక్షంగా కాంట్రాక్టర్ పనులు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

తారొడ్డేశారు. రోడ్డు మధ్యలో నుంచి స్తంభం తీయడం మరిచారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం ఫలితంగా నడిరోడ్డుపై కరెంట్ స్తంభం ఉండిపోయింది. రోడ్డు వెడల్పు చేసిండ్రు... అడ్డంగా ఉన్న కరెంట్ స్తంభాన్ని తొలగించలేదు. నడిరోడ్డున స్తంభమున్నా తీసేయకుండా 'కళ్లుండి చూడని కబోదిలా' రోడ్డు ఎట్ల వేస్తారంటూ జనం నిలదీస్తున్నారు. వివరాల్లోకి వెళ్లితే... కొమురవెల్లి దేవాలయం నుంచి రాజీవ్ రహదారి పాత కమాన్ వరకు రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఇదే రోడ్డుపై నిత్యం వేల సంఖ్యలో వాహనదారులు ప్రయాణిస్తారు. రోడ్డు వెడల్పు చేసి కొత్త తారేయడంతో వాహనాలు రయ్యు రయ్యుమంటూ వెళ్తాయి. కానీ..! నడిరోడ్డుపై కరెంట్ స్తంభం ఉన్నందున ఆదమర్చితే అంతే సంగతులు. సడన్‌గా చూడకుండా వేగంగా వెళ్లే వాహనదారులకు దారుణమైన ప్రమాదం జరిగక మానదు. కొత్తగా రోడ్డు వేయాలంటే పక్కన ఉన్న చెట్లు, రాళ్లు, కరెంట్ ఇతర స్తంభాల్ని తొలగించడమనేది సహజంగా జరిగే పని. రోడ్డు పనులు చేసే సదరు కాంట్రాక్టర్ రోడ్డు మధ్యన ఉన్న కరెంట్ స్తంభాన్ని తీసి పక్కన నాటాలి. కానీ..! గౌరాయిపల్లి క్రాసింగ్ వద్ద రోడ్డు మధ్యలో ఉన్న కరెంట్ స్తంభాన్ని పక్కకు మార్చకుండా రోడ్డు నడిమధ్యనే ఉంచే తారు రోడ్డు వేసేశారు. కరెంట్ స్తంభం రోడ్డు నడుమ ఉండడంతో చీకట్లో ప్రయాణించే వాహనదారులకు తీవ్రమైన ఇబ్బందులు తప్పవు. ఇంత నిర్లక్షంగా కాంట్రాక్టరు రోడ్డు వేయడం ఏమిటీ..? పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం ఏమిటీ? నడిరోడ్డున స్తంభం ఉంచి రోడ్డు వేసిన తీరును చూసి జనం కాంట్రాక్టర్, అధికారుల అశ్రద్ధ పట్ల మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న స్తంభాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

విద్యాశాఖ నిబంధనలు బేఖాతరు



నవతెలంగాణ ములుగు

మండల మండల పరిధిలోని తునికి బొల్లారం గ్రామ శివారులో గోల్డ్ స్టోన్ స్కూలును ఈ విద్యా సంవత్సరం నూతనంగా ప్రారంభించారు. ఇంటర్నేషనల్ స్కూల్ అని ప్రచారం చేస్తూ సిబిఎస్సి సిలబస్ ను బోధిస్తామని ప్రచారం చేసి విద్యార్థులను జాయిన్ చేసుకున్నారు. తీరా గోల్డ్ స్టోన్ స్కూల్లో స్టేట్ సిలబస్ పర్మిషన్ ఉన్న సీబీఎస్సీ సిలబస్ అని చెప్తూ విద్యార్థులను మోసం చేశారు. ఇది గమనించిన తల్లిదండ్రులు నవతెలంగాణ దృష్టికి గతంలో తీసుకొచ్చారు. నవ తెలంగాణ కథనానికి స్పందించిన విద్యాశాఖ అధికారులు స్కూలుకు చేరుకొని తనిఖీలు నిర్వహించారు. సీబీఎస్ఈ సిలబస్ లేదని స్టేట్ సిలబస్‌ను పాఠశాలలో నడిపించాలని నోటీసులు జారీ చేశారు. గోల్డ్ స్టోన్ హై స్కూల్ పేరు మీదుగా స్కూల్‌ను రిజిస్ట్రేషన్ చేశారని ఆ పేరుతోనే స్కూలును నడపాలని తెలిపారు. గోల్డ్ స్టోన్ అకాడమీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పేరుతో స్కూలును నడపొద్దని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేశారు. విద్యాశాఖ ఆదేశాల ప్రకారం స్కూలును నడుపుతామని గోల్డ్ స్టోన్ స్కూల్ కరస్పాండెంట్ బలవంత సింగ్ విద్యాశాఖ అధికారులకు వివరణ ఇచ్చి మూడునాళ్ళ ముచ్చటగా మారింది. యథావిధిగా గోల్డ్ స్టోన్ అకాడమీ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ పేరుతో నడుపుతూ విద్యార్థులను, విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. ఈ విషయమై నవ తెలంగాణ గోల్డ్ స్టోన్ స్కూల్ యాజమాన్యాన్ని వివరణ కోరగా తీసేస్తామని చెప్తూ పాత పద్ధతిలోనే స్కూల్ పేరుతో నడిపించడం గమనార్హం. గోల్డ్ స్టోన్ స్కూల్ యాజమాన్యంపై విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

చర్యలు చేపడతాం



గతంలో గోల్డ్ స్టోన్ యాజమాన్యం సీబీఎస్సీ పేరుతో పాఠశాలను నడుపుతూ విద్యార్థుల వద్ద నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. స్కూలును తనిఖీ చేసి నోటీసులు ఇచ్చాం. స్కూల్ పేరు రిజిస్ట్రేషన్ ఏది ఉంటే అదే పేరుతో స్కూలు నడపాలని ఆదేశాలు ఇచ్చాం. పాఠశాల యాజమాన్యం తీరు మారకుంటే చర్యలు తప్పవు. త్వరలోనే స్కూలును తనిఖీ చేసి శాఖపరమైన చర్యలు తీసుకుంటాం.

– ఉదయ భాస్కర్ రెడ్డి, మండల విద్యాధికారి

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే






- మాజీ కేంద్రమంత్రి దీపక్ దాస్ మున్షీ

నవతెలంగాణ జహీరాబాద్

కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాల పాలనతో ప్రజలు విసిగిపోయారని, త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని మాజీ కేంద్రమంత్రి దీపక్ దాస్ మున్షీ అన్నారు. బుధవారం జహీరాబాద్ పట్టణం పస్తాపూర్‌లో గల ఎస్వీ కళ్యాణ మండపంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం దీపక్ దాస్ మున్షీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు విసిగిపోతున్నారన్నారు. దేశంలో ఎక్కడో ఓ చోట అలజడులు కొనసాగుతూనే ఉన్నాయన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో కూడా కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ నెల 17న ఏఐసీసీ సభ్యులందరూ తెలంగాణలోకి వచ్చి పాదయాత్ర నిర్వహిస్తారన్నారు. కరోయ మరో నినాదంతో కాంగ్రెస్ ముందుకు వెళుతుందని, ప్రజలు కూడా ఆదరిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం కడిగేతో పాటు సోనియా, రాహుల్, ప్రియాంకగాంధీలతో పాటు ఏఐసీసీ సభ్యులందరూ ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తారని తెలిపారు. ప్రతి కార్యకర్త తమతమ గ్రామము వార్డులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్నటువంటి ప్రజావ్యతిరేక కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని వివరించారు. ఏఐసీసీ కార్యదర్శి మునియప్ప మాట్లాడుతూ దేశంలో బీజేపీ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయనాప్రురు. కర్ణాటకలో విజయం సాధించిన మాదిరిగా తెలంగాణలో కూడా వచ్చే శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించడం ఖాయమన్నారు. జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణలో కేవలం కల్వకుంట కుటుంబం మాత్రమే బాగు పడిందన్నారు. నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం లాంటి అనేక పథకాలు అమలు కావడంలేదన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలో బాగారెడ్డి, గీతారెడ్డి హయాంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైయస్సార్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉచిత విద్యుత్తు, రైతుల రుణాల మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు ఖడిగే 12 సూత్రాలను ప్రవేశపెట్టారని, వాటన్నింటిని అమలు చేస్తే తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సమానంగా అభివృద్ధి చెందుతారన్నారు. నీమ్జ్ ఏర్పాటులో పాలకులు అవినీతికి పాల్పడుతున్నట్లు తెలుస్తోందన్నారు. జహీరాబాద్ చక్కెర పరిశ్రమను ఇనుపసామాన్ల వారికి విక్రయించేందుకు పాలకులు పరిశ్రమ యజమాన్యంతో కలిసి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ఈ కుట్రను తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో డిసిసి అధ్యక్షురాలు నిర్మల జయప్రకాశ్ రెడ్డి, ఎంపీపీలు గిరిధర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి ,నరసింహారెడ్డి, రామలింగారెడ్డి ,రాథోడ్, మక్షుద్, ఖాజామీయా, హర్షత్ పటేల్, ముల్తాని, జాఫర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్, సీఎం మధ్య విభేదాలతో.. ఆగిన వర్సిటీ రిక్రూట్మెంట్ బోర్డు బిల్లు



- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్
- విద్యార్థులు, యువత కోసం పార్టీ ఎన్నికల డిక్లరేషన్

నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర గవర్నర్, ముఖ్యమంత్రి మధ్య విభేదాలతోనే యూనివర్సిటీ రిక్రూట్మెంట్ బోర్డ్ బిల్లు ఆగిపోయిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. సంగారెడ్డిలో అర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం స్వేరో స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో డా.బి.అర్ అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించిన బహుజన విద్యార్థి గర్జన సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా వర్సిటీల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. వర్సిటీలో ప్రశ్నించే గొంతుకలను అణిచివేయాలనే కుట్రతోనే విశ్వవిద్యాలయాలను కేసీఆర్ భ్రష్టు పట్టిస్తున్నారని ఆరోపించారు. కాకతీయ యూనివర్సిటీ పీహెచ్‌డీ ప్రవేశాల్లో అక్రమాలు జరిగాయని శాంతియుతంగా ఆందోళన చేసిన విద్యార్థి సంఘాల నేతలపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ నాయకుల ప్రోద్బలంతో వర్సిటీ వీసీ, రిజిస్ట్రార్,డీన్స్ అందరూ కలిసి 75 శాతం పీహెచ్‌డీ అడ్మిషన్లను తమ అనుచరులకు అమ్ముకున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని అసెంబ్లీలో ప్రకటించిన కేసీఆర్ కేవలం 5,089 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వడమేంటని ప్రశ్నించారు. ఇన్నేళ్ళు డీఎస్సీ నోటిఫికేషన్ ఇయ్యకుండా కాలయాపన చేసి టెట్, డీఎస్సీ ఒకేసారి నిర్వహించడం సరికాదన్నారు. రాష్ట్రంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేసినపుడు, అంగన్‌వాడీ కార్మికులను ఎందుకు పర్మినెంట్ చేయడం లేదని ప్రశ్నించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు మైనారిటీ హాస్టల్‌లో కనీస వసతులు కల్పించడంలేదన్నారు. రూ.1,400 కోట్లతో కొత్త సెక్రటేరియట్ కట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్, విదేశాల్లో చదివే ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్సీస్ ఫెలోషిప్ కింద ద్వారా రూ.20 లక్షలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పెండింగులో ఉన్న ఉపకారవేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు,యువత కోసం పార్టీ ఎన్నికల డిక్లరేషన్‌ను ప్రకటించారు. బీఎస్పీ అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు నాలుగో భాషగా కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యను ప్రవేశపెడతామన్నారు. విద్యార్థులకు మెట్రోతో సహా, ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీ కల్పిస్తామన్నారు. శ్రీకాంతాచారి ఉద్యోగహామీ ద్వారా ప్రతి ఏడాది టీఎస్పీఎస్సీ జాబ్ క్యాలెండర్ విడుదల చేసి 10 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు రీడింగ్,కోచింగ్ కేంద్రాల కోసం జాంబవ స్టూడెంట్ స్పార్క్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. జనాభాలో 99 శాతం ఉన్న పేద వర్గాలకు రాజ్యాధికారం దక్కాలన్నదే బీఎస్పీ లక్ష్యమని ప్రకటించారు. ఈ సందర్భంగా పట్టణంలో అర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుంచి డా.బి.అర్.అంబేడ్కర్ భవన్ వరకూ భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో స్వేరో స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మొగిలిపాక నవీన్,రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు రాజ్ కుమార్, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రకాష్, మధుకర్,కుమార్ నాయకులు శ్రీధర్, జాన్సన్, హరికృష్ణ, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
సంగారెడ్డి
గురువారం | 14 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

ముదిరాజ్‌లకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలి



నవతెలంగాణ-జిన్నారం

ముదిరాజులకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయింపు విషయంలో బీఆర్ఎస్ అదిష్టానం పునరాలోచించాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్ ముదిరాజ్‌కు బుధవారం ముదిరాజ్ శ్రేణులు వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 10 నియోజవర్గాల్లో ఆరు లక్షల జనాభా కలిగిన ముదిరాజ్‌లకు ఒక్క ఎమ్మెల్యే సీటు ఇవ్వకపోవడంపై దృష్టి సారించాలని, పటాన్ చెరువు నియోజవర్గ ఎమ్మెల్యే టికెట్ నీలం మధు ముదిరాజ్‌కు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకరబోయిన మహేష్ జిల్లా, ముదిరాజ్ సంఘం నాయకులు నారబోయిన శ్రీనివాస్, నాయకులు నల్లవల్లి సురేష్, పోతారం రాములు, వావిలాల్ రమేష్ గణేష్,ఉట్ల బోగురు బిక్షపతి, నల్లవాల్లి రాగుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఖేడ్‌లో మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ పట్టణంలోని తహసీల్దారు గ్రౌండ్‌లో మండల స్థాయి అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు క్రీడా పోటీలను ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి బుధవారం ప్రారంభించారు. నేడు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు తమ పాఠశాల ప్రస్తుత సంవత్సరం బోనాఫైడ్, ఆధార్‌కార్డు వెంట తీసుకుని రావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పీటీసీ నర్సింహా రెడ్డి, ఎంపీపీ తనయులు రమేష్ చౌహాన్, పీఈటీలు, వివిధ పాఠశాల క్రీడకారులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బకాయిలు చెల్లించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్స్, మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బకాయి వేతనాలు చెల్లించాలని కలెక్టర్ ఆఫీస్ వద్ద బుధవారం ధర్నా చేసి.. అనంతరం డీఈఓకి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా బోయిని ప్రసాద్ మాట్లాడుతూ.. గత 25 ఏండ్లుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు, సదుపాయాలు కల్పిస్తూ సేవలందిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను, స్వీపర్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన రూ.3000 జీతం ఇంతవరకు కార్మికుల ఖాతాలోకి చేరలేదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల 20వ నుంచి సమ్మె చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు బి. లక్ష్మి, పి.యాదమ్మ, కంసమ్మ, అంజమ్మ, హంసమ్మ, నాగయ్య, తిరుపతి, శోభ తదితరులు పాల్గొన్నారు.

ఇష్టారీతిన అక్రమ నిర్మాణాలు



ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని రేలకుంట సర్వే నెంబర్ 79 మరియు 80 ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీ గండిపడుతోంది. సర్వే నెంబర్ 79, 80లో గతంలో అక్రమ నిర్మాణాలపై స్పందించిన అధికారులు కొన్నింటిని కూల్చివేశారు. మరికొన్నింటిని చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారు. రేలకుంట బఫర్ జోన్, నాలాను సైతం ఆక్రమించి పలు నిర్మాణాలు చేపడుతున్నారు. దీనిపై గతంలో స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ నిర్మాణం పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఫాగింగ్ లేకపాయే.. దోమలు పెరుగుతుండే

నవతెలంగాణ-కొండాపూర్

దోమల నివారణ చర్యలు సక్రమంగా చేపట్టకపోవడంతో మండల ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రభుత్వం పారిశుధ్యానికి పెద్దపీట వేస్తున్నామని చెబుతున్నా.. క్షేత్ర స్థాయిలో మాత్రం ఆచరణ శూన్యమవుతున్నది. మండలంలోని అన్ని గ్రామాల్లో రూ.50వేలు వెచ్చించి ఫాగింగ్ మిషన్‌ను కొనుగోలు చేసినప్పటికీ.. ఉపయోగంలో మాత్రం పాలకవర్గం నిర్లక్ష్యం వహిస్తున్నది. నెలకు ఒకసారి ఫాగింగ్ మిషన్ల ద్వారా స్ప్రే చేయాల్సి ఉన్నప్పటికీ.. ఏ ఒక్కరోజు కూడా వాడిన దాఖలాలు లేవని.. దీంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని ప్రజలు చెబుతున్నారు. కేవలం బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారిందని మండిపడుతున్నారు. ఇదంతా ఉన్నత అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోకపోవడం గమనార్హం. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో కుంటల్లో నీరు ఉంటుందని.. దీనివల్ల దోమల బెడద ఎక్కువగా ఉంటుందని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికే చాలా చోట్ల వైరల్ జ్వరాలు పెరుగుతున్నాయని భయాందోళనకు గురవుతున్నారు. పాలకవర్గం, అధికారులు సక్రమంగా పనిచేసి.. సీజనల్ వ్యాధుల నుంచి అందరినీ కాపాడాలని కోరుతున్నారు.

పురస్కారం స్ఫూర్తితో మరింత అంకింత భావంతో పని చేయాలి



నవతెలంగాణ-మునిపల్లి

జిల్లా స్థాయిలో లభించిన పురస్కారాన్ని స్ఫూర్తిగా తీసుకుని మరింత అంకిత భావంతో పనిచేయాలని లింగంపల్లి ప్రధానోపాధ్యాయులు సయ్యద్ అమినొద్దీన్ అన్నారు. మునిపల్లి మండలం లింగంపల్లి ప్రాథమిక పాఠశాల కు చెందిన యూనుస్ అహ్మద్ కు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం లభించిన సందర్భంగా బుధవారం పాఠశాలలో ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపాధ్యాయులు మల్లేశం, ఇర్ఫాన్ అహ్మద్, ప్రదీప్ కుమార్, యాదగిరి, కంకోల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషమ్మ, వోక్సన్ యూనివర్సిటీ ప్రతినిధి శిల్ప పాల్గొన్నారు.

తాళాలు పగలగొట్టి.. అంగన్వాడీ సెంటర్ తెరిచి



నవతెలంగాణ-వట్‌పల్లి

సమస్యల పరిష్కారానికి గత మూడ్రోజులుగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు. అయితే ఎంపీడీవో జగదీశ్వర్ ఎంపీఓ యూసుబ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరీ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన వట్‌పల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో గల అంగన్వాడీ కేంద్రం గది తాళాలను పగులగొట్టి తెరిచారు. సెంటర్ టీచర్ భూమమ్మ సమ్మెలో ఉండడంతో.. గర్భిణీలకు, బాలింతలకు పంపిణీ చేసే గుడ్లు, పౌష్టికాహారాన్ని స్వాధీనం చేసుకున్నారు. నేటి నుండి మండల లోని అన్ని గ్రామాల సెంటర్లను తెరిపించి బాలింతలకు గర్భిణీలకు, చిన్నపిల్లలకు అందాల్సిన పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తామన్నారు.



పెన్షన్ పెంపు కోసం దశలవారీ ఉద్యమం

నవతెలంగాణ-జోగిపేట

వికలాంగుల పెన్షన్ పెంపు కోసం దశలవారీగా ఉద్యమం చేస్తామని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ల మల్లేశం, ప్రచార కార్యదర్శి మన్నె పోచయ్యలు హెచ్చరించారు. బుధవారం ఆందోల్ నియోజకవర్గం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నియోజకవర్గం సమావేశాన్ని జోగిపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికలాంగుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విమర్శించారు. నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో వికలాంగులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారన్నారు. వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

నియోజకవర్గం ఎన్పీఆర్డీ కమిటీ ఎన్నిక

నియోజకవర్గం ఎన్పీఆర్డీ కమిటీ అధ్యక్షులుగా పి సుభాష్, ఉపాధ్యక్షులుగా ఈ.మల్లేశం, మన్నె పోచయ్య, ఏ బాబు, నాగయ్య, కార్యదర్శిగా చెన్నయ్య, సహాయ కార్యదర్శిగా రమాదేవి, రామచందర్, సత్తయ్య, మొగులయ్యలతో పాటు మరో 10 మందితో కమిటి ఎన్నిక జరిగింది.

బెదిరింపులకు భయపడేది లేదు

మూడోరోజు కొనసాగిన అంగన్వాడీల నిరవధిక సమ్మె

- ప్రభుత్వం దిగొచ్చే వరకు సమ్మె ఆగదు
- 'అంగన్వాడీ' తాళాలు పగలగొట్టిన వారిపైన కేసులు నమోదు చేయాలి
- లేని యెడల పోలీస్ స్టేషన్ల వద్ద ఆందోళనలు చేస్తాం
- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు రాజయ్య












నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం అంగన్వాడీ సమ్మె శిబిరాన్ని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని.. నిర్బంధం చేయాలని చూస్తూ.. సమ్మె మరింత ఎగిసిపడుతుందని హెచ్చరించారు. సమస్యల పరిష్కారం కోరుతూ.. పలుమార్లు వినతి పత్రాలిచ్చినా ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదన్నారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో అంగన్వాడీ ఉద్యోగులు సమ్మెలోకి వెళ్లారన్నారు. వారికి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయాలని, గ్రాట్యూటీ ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు పది లక్షలు, ఆయాలకు ఐదు లక్షలు ఇవ్వాలని, ప్రమాద బీమా రూ.20 లక్షలు ఇవ్వాలని, పని భారం తగ్గించాల న్నారు. అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టి తెరిపిం చడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నర్సింహారెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

పటాన్‌చెరు : పట్టణంలోని అంగన్వాడీ సమ్మె శిబిరాన్ని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడి ఉదోగుల సమస్యలు పరి ష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంగ న్వాడీలు సమ్మెలో ఉంటే.. ప్రభుత్వం తాళాలు పగలగొ ట్టడం ఏమిటని ప్రశ్నించారు. పోలీస్ కేసులు పెడతామని ఆయన హెచ్చరించారు. కేసులు నమోదు చేయకపోతే పోలీస్ స్టేషన్ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఉద్యోగ సంఘాలు ఇతరులు ఎవరు కూడా ప్రభుత్వం చెప్పే మాయమాటలో పడొద్దన్నారు. ప్రభుత్వం వెంటనే చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జిన్నారం : అంగన్వాడీల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య, సంగారెడ్డి జిల్లా సీఐటీయూ కోశాధికారి నరసింహారెడ్డిలు డిమాండ్ చేశారు. జిన్నారం మండల కేంద్రంలోని సమ్మె శిబిరాన్ని బుధవారం వారు సందర్శించి మాట్లాడారు. అంగన్వాడీల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం తీరు.. మాటలకే పరిమితమైందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడగానే అంగన్వాడీల సమస్యలు తీరుసామన్న ప్రభుత్వం ఏళ్ల గడుస్తున్నా వారిని పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. ఉద్యోగ భద్రత కరువై పని భారం మరింతగా పెరిగిన వారి ఇబ్బందులను ప్రభుత్వం ఇంకెప్పుడు గుర్తిస్తుందంటూ ఎద్దేవా చేశారు. అంగన్వాడీల ప్రధానమైన సమస్యలు డిమాండ్లు పరిష్కారం అయ్యేంత వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే అంగన్వాడీల సమస్యల సాధనకు చర్చలకు ఆహ్వానించాలని.. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండల అంగన్వాడీలు రాధిక, నాగమణి, జయమాల, సుజాత, నిర్మల, శోభారాణిల బృందం పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : ఖేడ్‌లో జరుగుతున్న సమ్మెలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిత్య సరుకులు ధరలు, ఇంటి అద్దెలు, గ్యాస్ ధరలు, కూరగాయల ధరలు పెరిగాయని.. ఇప్పుడు ఇచ్చే జీతం సరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.26 వేలు తప్పకుండా ఇవ్వాలన్నారు. అంగన్వాడీలతో అనేక పనులు చేయించుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం వారికి కనీస వేతనం కూడా చెల్లించకపోవడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి.. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శశికళ, మంగ, సీఐటీయూ నాయకులు చిరంజీవి, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు నాగేశ్వరి, వీణకుమారి, శాంతాబాయి స్వరూప, అనురాధ, సత్య నిర్మల, లక్ష్మి, పుణ్యవతి, శ్యామల, పద్మ, అనిత, బాలమణి, యాదమ్మ, స్వరూప పాల్గొన్నారు.

కొండాపూర్ : మండల కేంద్రంలో మూడోరోజు జరిగిన అంగన్వాడీల సమ్మెలో తెలంగాణ రైతు సంఘం నాయకులు రాజయ్య, ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు బుధవారం పాల్గొని.. సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెను విచ్ఛిన్నం చేసే పద్ధతుల్లో.. సెంటర్ తాళాలు పలగొట్టడం సరికాదన్నారు. అంగన్వాడి ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, అంగన్వాడీ యూనియన్ నాయకులను చర్చలకు ఆహ్వానించాలన్నారు. ఏండ్ల తరబడి పనిచేస్తున్న నేటికీ కనీస వేతనం అమలు చేయకపోవడం దుర్మార్గమన్నారు. వారి సమస్యలు పరిష్కారం చేయకుంటే తెలంగాణ రైతు సంఘం, ఎస్ఎఫ్ఐ సంఘాలుగా తమ పోరాటాల్లో భాగస్వామ్యమై ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడీ ఉద్యోగుల పోరాటానికి సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ బాబురావు, రైతుసంఘం నాయకులు లేఖత్, సిఐటియు నాయకులు సంజీవులు, వెంకటేశం, అంగన్వాడి యూనియన్ నాయకులు, యేసుమని, భ్రమరాంబ, మధులత, అనిత, భ్రమరాంబ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : అంగన్వాడీల ఉద్యమాన్ని నీరుగార్చడానికి ప్రభుత్వం దశల వారీగా కుట్రలు చేస్తున్నదని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ ఆరోపించారు. సమ్మెలో భాగంగా మూడో రోజు చెవిలో పూలు పెట్టుకొని నిరసన తెలిపారు. అనంతరం మహిపాల్ మాట్లాడుతూ.. పర్మనెంట్, రిటైర్మెంట్, బెనిఫిట్ తదితర ప్రధానమైన సమస్యలను పక్కన పెట్టి కేవలం అంత్యక్రియలకు సంబం ధించిన డబ్బులు ఇస్తామని చెబుతూ ప్రభుత్వం జీవోను ఇచ్చిందని.. ఇందులోనే అన్ని సమస్యలు పరిష్కారం అవుతు న్నాయని చెబుతూ సమ్మెను విరమించాలని అధికారులు ఒత్తిడి చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయ కులు అనూరాధ,సబితా, షాహీదా, వసీమా, బాలమని, మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : అంగన్వాడి టీచర్లను ప్రతీ సంక్షేమ పథకానికి వినియోగించుకుంటున్నప్పటికీ.. వారి సంక్షేమానికి మాత్రం ప్రభుత్వము కృషి చేయకపోవడం చాలా దుర్మార్గమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ జోషి అన్నారు. మండల కేంద్రమైన తహసీల్దార్ కార్యాలయం ఎదుట మూడ్రో జులుగా అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు బుధవా రం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రమేష్, మేడీకుంద గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు, పార్టీ గ్రామాధ్యక్షుడు ఖర్చు రావు, సురేష్ మాట్లా డుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన నాటి నుండి అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్ల మీద పనిభారం పెరిగిందన్నారు. అయినప్పటికీ వారికి పనికి తగ్గట్టుగా వేతనాలు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. వెంటనే వారి న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు భూమమ్మ, అనుసమ్మ, జయమ్మ, మండల పార్టీ ఉపాధ్యక్షులు వెంకట్, గ్రామపార్టీ అధ్యక్షులు దిగంబరావు, యువ జన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయ ఎకులు అశోక్ గౌడ్, బసంత్‌రావు, గోపాల్ రెడ్డి, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డి : స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట మూడోరోజు సమ్మెలో భాగంగా బుధవారం మోకాళ్లపై నిలబడి అంగన్వాడీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ.. గత 3 రోజుల నుండి సమ్మె చేస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంద న్నారు. సమ్మెను విచ్ఛిన్నం చేయడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదన్నారు. గత 45 ఏండ్లుగా ఐసీడీఎ స్‌లో సేవలందిస్తున్నా.. వారికి కనీస వేతనం రావట్లేన్నారు. వారికి కనీస వేతనంతోపాటు.. పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, చట్టబద్ధమైన సౌకర్యములు కల్పించాలన్నారు. తక్షణ మే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరి ష్కరించాలని లేని లేనిపక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. యూనియన్ నాయకు రాలు రజిత, విజయ, సుజాత, సంతోష, భూదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : తహసీల్దార్ కార్యాలయం ఎదుట మూడ్రోజులుగా జరుగుతున్న అంగన్వాడీల సమ్మెకు సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నాయన్నారు. వారికి చెందాల్సిన కనీస వేతనంతోపాటు కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. అనేక సందర్భాలలో సమ్మెలో పోరాటాలు చేసిన ప్రతిసారి హామీలు ఇచ్చి అమలు చేయకపోవడం వల్లే తిరిగి సమ్మెకు దిగడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి వారి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీఐటీయూ నాయకులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు దీక్షలు పాల్గొన్నారు.

జోగిపేట : మూడో రోజు స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేపట్టిన ధర్నాకు అందోల్ మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. వారి డిమాండ్‌లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, నియోజకవర్గ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేశం, ప్రవీణ్, అంగన్వాడి ఉద్యోగులు అరుణ, షేకమ్మా, పార్వతమ్మ, హిమబిందు, లక్ష్మి, సావిత్రి, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం



నవతెలంగాణ-జహీరాబాద్

వికలాంగులకు తమ బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే పెంచిన ఆసరా పెన్షన్ ప్రొసీడింగ్ కాపీల పంపిణీ కార్యక్రమాన్ని పట్టణంలోని ఫ్రెండ్స్ కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మెన్ ఎర్రోల నరోత్తం, బేవరేజేస్ మాజీ చైర్మెన్ దేవీప్రసాద్‌రావులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వికలాంగులకు గతంలో రూ.3,016 ఉండగా.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే వేయి రూపాయలను పెంచి.. రూ.4016కు అందిస్తున్నదన్నారు. నియోజకవర్గ పరిధిలో 3,500 మంది లబ్ధిదారులకుగాను రూ. 1,40,56,000 నూతన పెన్షన్ చెల్లించడం జరుగుతున్నదన్నారు. గత ప్రభుత్వాలు వికలాంగులను పట్టించుకున్న పాపాన పోలేదని.. కానీ సీఎం కేసీఆర్ అధికారంలోకి రాగానే ఇంటికి పెద్ద కొడుకులా వికలాంగుల పెన్షన్‌ను రూ.3016కు పెంచారన్నారు. ఇప్పుడు మరో వేయి రూపాయలు పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాల్కల్ ఎంపీపీ అంజమ్మ మొగుడంపల్లి జెడ్పీటీసీ మోహన్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గుండప్పా, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ జెడ్పీటీసీ మనెమ్మ, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహిఉద్దిన్, మండల పార్టీ అధ్యక్షులు రచయ్యా స్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతుల పొలాలకెళ్లే దారిని పునరుద్ధరించాలి



నవతెలంగాణ-కొండాపూర్

పొలాలకు వెళ్లే దారిని ఓ వ్యక్తి నాగళ్లతో దున్న డంతో.. ఆ దారి గుండా వెళ్లే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే రైతుల పొలాల వద్దకు వెళ్లే ఆ దారిని పునరుద్ధరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే.రాజయ్య కోరారు. ఈ మేరకు బుధవారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రాజయ్య మాట్లాడుతూ.. కొండాపూర్ మండల కేంద్రంలో గత 50 ఏండ్ల నుంచి దాదాపు 60 మంది రైతులు తమ పొలాలకు వెళ్తున్న దారిని.. అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఏడాది క్రితం నాగళ్లతో దున్నాడన్నారు. దీంతో రైతులు కింది పొలాలకు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. చేతికొచ్చిన పంటను ఇంటికి తెచ్చుకోవడానికి నానా అవస్థలు పడుతున్నారన్నారు. ప్రస్తుతం పొలాలకు ఎరువులు వేసే సమయం కావడంతో.. ఆ ఎరువు బస్తాలను భుజాలపై మోస్తూ దాదాపు కిలోమీటర్‌కు పైగా కాలినడకన తీసు పోవాల్సి వస్తున్నదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికా రులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. లేని యెడల రైతుసంఘం ఆధ్వర్యంలో పెద్దఎత్తునఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం గ్రామ కమిటీ కార్యదర్శి ల్యాఖత్ అలి, శ్రీకాంత్, శేఖర్,రఫీ, శ్రీనివాస్, ఆంజనేయులు, మోహన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఝరాసంగం

విద్యుత్ వినియోగదారులను ఇబ్బందులకు గురి చేస్తున్న మండల పరిధిలోని మచ్నూర్ గ్రామానికి చెందిన విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ మోహన్ పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సర్పంచ్ జే.రాజు అన్నారు. అధికార పార్టీ నాయకులకు కొమ్ముగాస్తు వారికే అనుకూలంగా పని చేస్తూ.. వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. గ్రామ సమీపంలో ఉన్న ఓ ఫామ్ హౌస్‌కు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంలో ఉన్న శ్రద్ధ ప్రజలకు విద్యుత్ మీటర్లు సరఫరా చేయడంలో చూపడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు విజయవంతం

- విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీలోకి సంగారెడ్డి జిల్లా నుంచి మహేష్, సాక్షిలు ఎన్నిక
- సమావేశాలకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్. రమేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 8నుంచి 10 వరకు సంగారెడ్డిలో జరిగిన భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు విజయవంతం అయ్యాయని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని సంగారెడ్డిలోని సంఘం కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. మూడ్రోజుల పాటు సంగారెడ్డిలో జరిగిన ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జయప్రదంగా ముగిశాయన్నారు. ఈ సమావేశాలలో ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షులు వి.పి సాను పాలొన్నారన్నారు.ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీలోకి సంగారెడ్డి జిల్లా నుండి మహేష్, సాక్షిలను ప్లీనరీ సమావేశంలో ఎన్నుకున్నారన్నారు. సమావేశాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి కర్తవ్యాలు నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని, హాస్టల్ విద్యార్థులకు పెంచిన మెస్ చార్జీలు అమలు చేయాలని, ధరలకు అనుకూలంగా కాస్మోటిక్ పెంచాలని, రాష్ట్రంలో యూనివర్సిటీలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి అందులో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, కార్పొరేట్ విద్యాసంస్థలలో అధిక ఫీజులు నియంత్రించాలని మహిళలపై జరుగుతున్న దాడులు అరికట్టేందుకు చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించారన్నారు. ప్లీనరీ సమావేశాల జయప్రదానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ సహాయ కార్యదర్శి రజినీకాంత్, రవి, కిరణ్, రాజేష్, సాక్షి, వాణి, రమ్య, హరీష్, దుర్గాప్రసాద్, దీన, రాహుల్, సమీర్, విష్ణువర్ధన్, రాఘవేందర్, ప్రకాష్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదాల నివారణకే పశువుల తరలింపు

నవతెలంగాణ-జహీరాబాద్

ప్రమాదాల నివారణకే జాతీయ రహదారిపై గల పశువులన్నింటినీ గోశాలకు తరలించినట్టు మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి, ఎస్సై తెలిపారు. జహీరాబాద్ పట్టణంలోని వివిధ వార్డుల్లో జాతీయ రహదారి 9 పై పశువులు గుంపులు గుంపులుగా నిలుస్తుండడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడటమే కాకుండా.. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇప్పటికే పలు దఫాలుగా పత్రికా ప్రకటనల ద్వారా పశువులను వాటి యజమానులు తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశామని కమిషనర్, ఎస్సై తెలిపారు. అయినప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడంతోనే పశువులన్నింటినీ జహీరాబాద్ పట్టణంలోని గోషాలకు తరలించినట్టు తెలిపారు.

ఇంకుడు గుంతలపై అవగాహన



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అన్నారం గ్రామ పంచాయతీ పరిధిలో గల కేసీఆర్ కాలనీలో ఉన్న అంగన్వాడి సెంటర్ టీచర్ ఫాతిమా బేగం ఆధ్వర్యంలో.. అంగన్వాడి విద్యార్థుల తల్లిదండ్రులకు ఇంకుడు గుంతల ఏర్పాటుతో కలిగే లాభాలను వివరించారు. ఈ సందర్భంగా ఫాతిమా బేగం మాట్లాడుతూ... రోజువారి కార్యక్రమంలో భాగంగా బుధ వారం పోషణ మాసం కార్యక్రమాన్ని పురస్కరించుకొని అంగన్వాడి కేంద్రం పరిధిలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఇంకుడు గుంతల వల్ల కలిగే లాభాలను వివరించామన్నారు. ప్రతీ ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని పిల్లల తల్లిదండ్రులకు తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం వసంత, ఆశా వర్కర్ సరిత, హాయమ్మ సలోమి, అనిత, లతా, చిట్టి, మనిషా, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-నర్సాపూర్

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ గేటుకు సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులకు మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి కాకుండా మున్సిపాల్టీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే నిధులనుంచి వేతనాలు చెల్లించాలన్నారు. మున్సిపల్ కార్మికులు ప్రమాదంలో మరణిస్తే 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టాలని.. దహన సంస్కారాల కోసం రూ.30 వేలు చెల్లించాలన్నారు. వయో పరిమితి నిండిన కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, రిటర్మెంట్ బెనిఫిట్ 10 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మి కులు రాములు, అశోక్, శంకర్ సత్యనారాయణ, సంగీత, అనిత, దుర్గమ్మ అమృత తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన మెదక్ ఈఈ



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

మండల కేంద్రంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మెదక్ పంచాయతీ రాజ్ ఈఈ సత్యనారాయణ రెడ్డి పేట జడ్పీటీసీ విజయ రామరాజు, ఎంపీపీ జంగం శ్రీనివాస్‌లతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. పెద్దశంకరంపేట మండల కేంద్రంలో జర్నలిస్టుల మరియు డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల ఇండ్లను ఈ నెలలో మంత్రి హరీశ్‌రావు ప్రారంభిస్తారన్నారు. పనులు నాణ్యతగా పూర్తి చేయాలని డీఈ శ్రీనివాస్‌కు సూచించారు. టెంకటి గ్రామానికి కోటి రూపాయలతో వేస్తున్న బీటీ రోడ్డు పనులను పరిశీలించి కాంట్రాక్టర్ నర్సింహారెడ్డికి పనులు నాణ్యతగా ఉండాలని చూసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుభాష్ గౌడ్, నాయకులు అంజయ్య, నారాయణ, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



కంటతడి పెట్టిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్

మెదక్ మండలం జానకంపల్లి గ్రామానికి చెందిన సత్తయ్య, యాదగిరిలు ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందారు. మృతదేహాలను మెదక్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, విషయం తెలుసుకున్న మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి.. మెదక్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి కంటతడి పెట్టారు. తక్షణ సాయం కింద కుటుంబానికి రూ. 20,000లను అందజేశారు. బాధిత కుటుంబానికి అన్నివిధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.



విద్యార్థి ఉన్నత చదువులకు మైనంపల్లి ఆర్థిక సాయం

నవతెలంగాణ-రామాయంపేట

నిరుపేద విద్యార్థి చదువులు ఆగిపోకూడదనే ఉద్దేశంతో మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఇంజనీరింగ్ కళాశాల ఫీజు చెల్లించి చేయూతను అందించారు. మండల పరిధిలోని ఆర్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన వెంకుగారి శ్రీనివాస్‌రెడ్డి గత నెలలో అనారోగ్యంతో మృతిచెందగా, మైనంపల్లి హనుమంతరావు నేరుగా ఆయన ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన కుమారుడి చదువులకు పూర్తి బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. గత నెలలో ఆయన ఇచ్చిన హామీ మేరకు బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్న శ్రీనివాస్‌రెడ్డి కుమారుడి ఫీజు మొత్తం రూ.లక్ష 20వేలు బుధవారం హైదరాబాద్‌లోని మైనంపల్లి స్వగృహంలో అందజేశారు. శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు మైనం పల్లి హన్మంతరావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎంఎస్ఎస్ఓ బాధ్యుడు వెంకుగారి శ్రీధర్ రెడ్డి, మేడి గణేష్, తాళ్ల కృష్ణాగౌడ్, సందిరి హరికృష్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.



శ్రీ లక్ష్మీ మినీ ఫంక్షన్ హాల్ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు

నవతెలంగాణ-వెల్దుర్తి

వెల్దుర్తి పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కమ్మరి వెంకట్ స్వామి బుధవారం నూతన శ్రీలక్ష్మి మినీ ఫంక్షన్ హాల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో మహిళాచైర్‌పర్సన్ సునీత లక్ష్మారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి పాల్గొన్నారు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి సునీత లక్ష్మారెడ్డి ఎమ్మెల్యే మదన్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అమ్ముదా భాగ్యలక్ష్మి ఆంజనేయులు, జడ్పిటిసి రమేష్ గౌడ్, గ్రంధాలయ చైర్మన్ చంద్రగౌడ్, శివంపేట ఎంపీపీ హరికృష్ణ, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ అనంతరెడ్డి, జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, కోదండ కృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే.. అన్ని వర్గాలకు మేలు

నవతెలంగాణ-నర్సాపూర్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ అన్నారు. బుధవారం నర్సాపూర్ మండల పరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన కార్యకర్తలు గాలి అనిల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి పార్టీ కండువాలు అనిల్ కుమార్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్, బీజేపీలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకపోవడం వల్లే ఆ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కాంగ్రెస్‌లో చేరుతున్నాంన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం ,కాగజ్ మద్దూర్ సర్పంచ్ శివకుమార్, నాయకులు భోగ వెంకటేష్ ,మన్య మల్లేశం, యాదయ్య, ఆంజనేయులు గౌడు, నర్సింలు, బోగ శ్రీనివాస్ ,చాకలి శ్రీనివాస్, ఉప సర్పంచ్ కిషన్, వార్డు మెంబర్లు ,వెంకటేశం గౌడ్, శంకర్, అంజిరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



నార్సింగి పీహెచ్‌సీలో 'ఆయుష్మాన్ భవ'

నవతెలంగాణ-నార్సింగి

నార్సింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ వై.రవికుమార్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి సబిత రవీందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేపట్టిన ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని టెలికాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. అనంతరం అవయవాల దానం గురించి డాక్టర్ రవికుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించి, మరణానంతరం అవయవాల దానం గురించి సభికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికుమార్, ఎంపిపి సబిత తో పాటు నార్సింగి సర్పంచ్ ఎబ్బం అశోక్ గుప్తా, ఎంపీటీసీ సత్యనారాయణ, ఎంపిడిఓ ఆనంద మేరీ, ఎంఎల్‌హెచ్‌పీ కరుణశ్రీ, ప్రసన్న, స్వాతి, హెచ్‌ఈఓ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ అభినాష్, హెచ్.ఏ కృష్ణా గౌడ్, లాబ్ టెక్నీషియన్ చారీ, స్టాఫ్‌నర్స్ రాజమణి, ఫార్మసిస్ట్ మహిపాల్ పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయం.. భవిష్యత్తుకు మేలు

నవతెలంగాణ-కౌడిపల్లి

రైతులు పంట మార్పిడితోపాటు సేంద్రియ వ్యవసాయం చేస్తే భవిష్యత్తు తరాలకు ఉపయోగపడుతుందని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. కౌడిపల్లి మండలం తునికిలోని కృషి విజ్ఞాన కేంద్రంలో డిప్లమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్ టెన్షన్ సర్వీసెస్ ఫర్ ఇన్ పుట్ డీలర్ (దేశి) లకు బుధవారం సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి.. అనంతరం రెండు విడతలుగా పూర్తి చేసుకున్న 80 మంది డీఏవోలకు డిప్లమా అగ్రికల్చర్ సర్టిఫికెట్లు కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఫర్టిలైజర్ డీలర్లకు శిక్షణ ఇచ్చి డిప్లమా సర్టిఫికేట్ ఇవ్వడం మంచి విషయమన్నారు. డీలర్లు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతులకు మంచి మందులు అందజేసినప్పుడే మంచి దిగుబడి రావడంతో పాటు ప్రాధాన్యత ఉంటుందన్నారు. బిజినెస్ కూడా బాగా లాభాల బాటలో ఉంటుందని, మందులు ఇవ్వడంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా అవగాహన కలిగిన డీలర్లు ఉండి రైతులకు లాభదాయకంగా ఉండే విధంగా అవగాహన కల్పించాలన్నారు. రైతులు పంట మార్పిడితోపాటు మట్టి నమూనాల సేకరించి దానికి అనుగుణంగా పంటలు వేస్తే బాగుంటుందన్నారు. చాలామంది రైతులు మట్టి నమూనాలు సేకరించకుండా పంట మార్పిడి చేయకుండా ఒకే



పంట వేయడంతో భూసారం తగ్గి దిగుబడి తగ్గడంతో నష్టాలు జరుగుతాయన్నారు. బయో ఫర్టిలైజర్ వేసి సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయం చేస్తే రైతుకు దిగుబడి వస్తుందన్నారు. మిషన్ కాకతీయ తో చెరువులు, కుంటలు నిండి వ్యవసాయం బాగుందన్నారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా మూడు లక్షల 50 వేల వ్యవసాయ విస్తీర్ణం ఉందన్నారు. అత్యధికంగా తెలంగాణలో రైతులంతా వ్యవసాయంపైనే ఆధారపడిన వారని తెలిపారు. మన దేశంలో 70శాతం వ్యవసాయంపై ఆధారపడిన రైతులకు సలహాలు, సూచనలు చేసి నష్టాలు లేకుండా చూడాలన్నారు. ఐదువేల ఎకరాలకు ఒక ఏఈఓను నియమిస్తారని వారే రైతులకు సూచనలు సలహాలు ఇచ్చే విధంగా అగ్రికల్చర్ అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాతావరణంలో మార్పుల వల్ల వర్షాలు పడకపోవడం, ఎండలు కొట్టడంతో రైతులకు లాభనష్టాలు జరగటం సహజమన్నారు. జనుము, జీలుగా వేసుకుంటే భూమి బలంగా తయారై పంట వేస్తే అధిక దిగుబడులు వస్తాయన్నారు. ముఖ్యంగా రైతులు ఆయిల్ ఫామ్ పంటలపై మొగ్గుచూపితే బాగుంటుందన్నారు. 5 ఎకరాల లోపు ఉంటే సోలార్ ఫెన్సింగ్ వేసుకోవాలని కోతుల బెడదతో పంట మార్పిడి చేయకుండా చాలామంది రైతులు వరి పంట మాత్రమే వేస్తున్నారని తెలిపారు. భారతదేశంలో 731 కెవికెలు ఉండగా మహారాష్ట్ర తర్వాత తునికి కృషి విజ్ఞాన కేంద్రమే నెంబర్ వన్‌గా నిలవడం మెదక్ జిల్లాకు మంచి గుర్తింపుగా సేంద్రియ వ్యవసాయంతో పాటు అతి తక్కువ ధరకే రైతులకు పురుగుమందులు, వర్మీ కంపోస్ట్ ఎరువులు అందించటం బాగుందన్నారు. ఇండియాలో వచ్చిన కొత్త విధానాలపై కెవికే శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించడం పంటలు వేయించడం పై శాస్త్రవేత్తలను కలెక్టర్ అభినందించారు. అనంతరం కృషి విజ్ఞాన కేంద్రం తయారు చేస్తున్న వర్మి కంపోస్ట్ ఎరువులు, పండిస్తున్న పంటలు, సబ్సిడీపై అందజేస్తున్న వ్యవసాయ పరికరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, ఏడీఏలు పుణ్యావతి, వసంత, సుగుణ, కెవికె సైంటిస్టులు డాక్టర్ నల్కర్, శ్రీకాంత్, రవికుమార్, భార్గవి, ఉదయ్, కౌడిపల్లి వ్యవసాయ అధికారి శ్వేతాకుమారి, దేశి ప్రోగ్రాం ఇంచార్జ్ అమరేష్, ఫర్టిలైజర్ డీలర్లు ఉన్నారు.

విజయభేరి సభను విజయవంతం చేయండి



నవతెలంగాణ- కొల్చారం

ఈనెల 17న హైదరాబాద్ లోని తుక్కుగూడలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే విజయభేరి సభను విజయవంతం చేయాలని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ ఇంచార్జి గాలి అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్ గడ్డపై తొలిసారిగా 10 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేతోపాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, సిడబ్ల్యుసి సభ్యులు హాజరవుతున్నారన్నారు. అందుకోసం నర్సాపూర్ నియోజకవర్గం నుంచే కాకుండా జిల్లా నుంచి కార్యక ర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు. తెలం గాణ ఇచ్చిన సోనియా గాంధీ తెలంగాణ కోసం మరో అడు గు ముందుకు వేస్తున్నారని కొనియాడారు. అలాగే మేనిఫె స్టోతో కూడిన గ్యారెంటీ కార్డును ప్రతి ఇంటికి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత



నవతెలంగాణ-పాపన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తున్నదని మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి అన్నారు. ఏడుపాయల వనదుర్గా మాతను బుధవారం ఎమ్మెల్యే దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ యాద్రాద్రి, రాజరాజేశ్వర స్వామి ఆలయం, కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాన్ని అభి వృద్ధి చేశామని, అదేవిధంగా ఏడుపాయల వన దుర్గ మాత ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు. ఏడుపాయల్లో కాటేజీల సౌకర్యం లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ నిధులతో కాటేజీల నిర్మా ణం, ఏడుపాయల్లో మౌలిక వసతులు కల్పనతో పాటు ఆల య అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వివరించారు. ఏడు పాయల అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్ తయారు చేయనున్నట్లు వివరించారు. ఏడుపాయల అభివృద్ధి విషయంలో అందరి సలహాలు సూచనలు ఇస్తామని స్వీకరిస్తామన్నారు. నియో జకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందు వెళ్తున్న తనపై ఎన్ని కుట్రలు,కుతంత్రాలు చేసిన ప్రజల అండదండలు ఉన్నం తవరకు తనకు ఏం కాదన్నారు. ఈ సందర్భంగా నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుకి ధన్యవాదాలు తెలియజేశారు.

ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం..

మెదక్, నర్సాపూర్ ఎమ్మె ల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి, మదన్‌రెడ్డికి పాపన్నపేట మం డల పరిధిలోని లక్ష్మీనగర్ ఏడుపాయల కామన్ వద్ద పార్టీ కార్యకర్తలు, నాయకులు టపాసులు కాల్చి గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. కళాకారుల కోలాటాలా మధ్య ఏడుపాయల వరకు భారీ ర్యాలీ తీశారు. అనంతరం ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి దుర్గామాతకు బోనం తీసి ఒడి బియ్యం పోసి మొక్కు మొక్కులు చెల్లించుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి కార్యకర్తలు, నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ బాలా గౌడ్, పాపన్నపేట, మెదక్, శంకరంపేట మండలాల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, అంజాగౌడ్, రాజు, ఆలయ పాలక మండలి సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

పోషణ మాసం.. ఆరోగ్య రక్షణే లక్ష్యం

నవతెలంగాణ- కొల్చారం

మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు ముందు కెళ్తోందని జడ్పీటీసీ మేఘాల సంతోష్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ లక్ష్మీ నర్సమ్మ అన్నారు. బుధవారం మండలంలోని వరిగుంతం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పోషణ్ అభియాన్ పేరిట పోషణ దినోత్సవాలను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేటా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ పేరిట పోషణ దినోత్సవాలను నిర్వహిస్తుందన్నారు. సెప్టెంబర్ మొదటి వారం నుంచి చివరి వారం వరకు కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యస్థితిపై పరిశీలన చేస్తారని, మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు ముందుకెళ్తోందని వివరించారు. అలాగే గర్భి ణులు, బాలింతలు తీసుకోవాల్సిన ఆహారం, చిన్నారుల ఆరోగ్య పరిస్థితలపై అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. వివిధ శాఖల సమన్వయంతో పోషకాహారంపై అవగాహన, చిన్నారులకు అన్నప్రాసన, సీమంతాలు, అక్షరాభ్యాసం, గర్భిణుల నమోదు తోపాటు పరీక్షలు, వైద్య శిబిరాల నిర్వహణ వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో బీసీలకు ప్రాధాన్యత కరువైంది

కేసీఆర్ కుటుంబానికే పదవులు
ఉద్యమకారులను పట్టించుకున్న పరిస్థితి లేదు
పార్టీలో గుర్తింపు లేకనే రాజీనామా చేస్తున్న
బీఆర్ఎస్ నేత తీగల భూమలింగం గౌడ్

నవతెలంగాణ-మెదక్

బీఆర్ఎస్ పార్టీలో బీసీలకు ప్రాధాన్యత కరువైందని, ఉద్యమ కారులను పట్టించుకున్న పరిస్థితి లేకపోవడం వల్లనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మెదక్ జిల్లా నేత తీగల భూమలింగం గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మెదక్ పట్టణంలోని టీఎన్జీవో భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో మాట్లాడుతూ.. మెదక్ జిల్లా చేగుంట ప్రాంతానికి చెందిన తాను తొలి దశ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించినట్లు తెలిపారు. ఆర్ఎస్ఎస్, యూత్ కాంగ్రెస్ లో పనిచేసిన తాను షుగర్ కేన్ రాష్ట్ర డిప్యూటీ కమిషనర్ గా పనిచేసి ఆంధ్రోళ్ల పెత్తనం కింద నలిగిపోయినట్లు తెలిపారు. నాలుగేళ్ల సర్వీస్ ఉండగానే వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని మలిదశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్‌తో కలిసి పనిచేసినట్లు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పాటైన తరువాత ఉద్యమ కారులకు సముచిత స్థానం కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమంలో పనిచేసినందుకు ఏమైనా పదవులను ఇస్తారని ఆశిస్తే నిరాశే ఎదురైందని వాపోయారు. బీఆర్ఎస్ పార్టీలో అగ్రవర్ణాలకు పదవులను కట్టబెట్టారని, బీసీలకు ఎక్కడా ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న పరిస్థితి లేదని తెలిపారు. బీఆర్ఎస్ ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో బీసీలకు సీట్లు కేటాయింపులో అన్యాయం జరిగిందన్నారు.



జిల్లాలో 10 అసెంబ్లీ స్థానాలు ఉంటే అందులో బీసీలకు మొండి చేయి చూపి అగ్రవర్ణాలకు కేటాయించడం దారుణమన్నారు. బీసీ లు అణగారిన వర్గాలు, విద్యార్థులకు అవకాశమిస్తే బాగుండు అని అభిప్రాయపడ్డారు. కేసీఆర్ కుటుంబంలో ఐదు పదవులు వచ్చాయని, పార్టీ కోసం పని చేసిన వారికి మాత్రం ఎలాంటి పదవులను కల్పిం చలేదని మండిపడ్డారు. రాజకీయ నాయకులను తయారు చేసిన తాను రాజకీయంగా ఎదుగలేక పోయానని బాధప డ్డారు. పార్టీలో సరైన గుర్తింపు దొరకకపోవడంతోనే బీఆర్ఎస్‌కి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. రాజీనామా పత్రాన్ని ఫ్యాక్స్ ద్వారా పంపడం జరిగిందన్నారు. భవిష్యత్తు రాజకీయాల పై ఇంకా నిర్ణయం తీసుకోలేదని, బీసీలకు ప్రాధా న్యత ఇచ్చే పార్టీలోన చేరుతానని తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎల్లారెడ్డి, గోవిందు, గణేష్ రవి కుమార్, చంద్ర శేఖర్‌గౌడ్, సంతోష్ రెడ్డి, బిక్షపతి, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేయాలి



నవతెలంగాణ-మెదక్


విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్స్‌కు కన్వర్షన్ చేయాలని తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుడాల రవీంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. బుధవారం మెదక్ ట్రాన్స్ కో ఎస్ఈ కార్యాలయం ఎదుట రెండవ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి ఆర్టిజన్లందరినీ పర్మనెంట్ చేశామని అసెంబ్లీ ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఆర్టిజన్స్ అందరికీ అర్హతలను బట్టి జేఎల్ఎం జూనియర్ అసిస్టెంట్ సబ్ ఇంజనీర్స్ ఓఎస్ఎల్ గా కన్వర్షన్ ఇవ్వాలని, అన్మడ్ కార్మికులను ఆర్టిజన్స్ గా గుర్తిం చాలని, గ్రేడ్-2 వేతనం చెల్లించాలన్నారు. బిల్ కలెక్టర్ మీటర్ రీడర్స్ ఎస్పిఎం లకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని, ఈపీఎఫ్ టు జిపిఎఫ్ మొత్తం ఉద్యోగులకు అమలు చేయాలని, గ్రేడ్ 3, 4 ఆర్టిజన్ కార్మికులకు అత్యధిక పిపిని బేసిక్ లో కలిపి పిఆర్సీ అమలు చేయాల న్నారు. అర్హులైన వారందరికీ ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలని, 2011 జేఎల్ఎంలకు ఏరియల్స్ చెల్లించాలని తెలిపారు. ట్రాన్స్ కో, ఆర్టిజన్స్ కు రిస్కు అలవెన్స్ ఇవ్వాలని, రిటైర్డ్ ఉద్యోగులను సబ్ స్టేషన్ ఆపరేటర్స్ గా నియమించవద్దు ఉన్నవారిని తొలగించాలని తెలిపారు. ఈనెల 15వ తేదీన జరిగే ఇంద్ర పార్క్ ధర్నాలో యూనియన్లకు అతీతంగా ఆర్టిజన్స్ అం దరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెల ంగాణ స్టేట్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ భాను, వైస్ ప్రెసిడెంట్ ఫసీయొద్దీన్, ట్రెజరర్ రాజు నాయక్, స్వామి, నర్సింలు, సలీం, వెంకటేష్, సురేష్, హనుమంత్, నాగరాజు, గౌరీ శంకర్, రజనీకాంత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

సమ్మెను విచ్ఛిన్న పరిచేందుకు ప్రభుత్వం కుట్ర

సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేశం

నవతెలంగాణ-నర్సాపూర్

అంగన్వాడీలు చేస్తున్న సమ్మెను విచ్ఛిన్న పరిచేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని సీఐటీయూ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు ఏ మల్లేశం మండిపడ్డారు. ఈ సందర్భంగా బుధవారం నర్సాపూర్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె చేస్తుంటే.. ఐసిడిఎస్ అధికారులు మాత్రం అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టడం సరికాదనర్నారు. రాజకీయ నాయకుల్లాగా ఐసిడిఎస్ అధికారులు వ్యవహరిస్తున్నా రన్నారు. సమ్మె నిర్వహిస్తామని అంగన్వాడీ టీచర్లు ,ఆయాలు 14 రోజుల ముందే అధికారులకు సమ్మె నోటీసును అందజేశారన్నారు. కాగా ఐసిడిఎస్ అధికారులు మాత్రం అంగన్వాడి టీచర్లపై, ఆయాలపై బెదిరింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఆగస్టు 17న మంత్రి సత్యవతి రాథోడ్.. అన్ని యూనియన్ నాయకులతో చర్చలు జరిపి అంగన్వాడి టీచర్లకు రిటర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షలు, ఆయాలకు రిటైర్మెంట్ బెనిఫిట్ లక్ష రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిందని.. కానీ జీవోలో మాత్రం అంగన్వాడీ టీచర్లకు రిటర్మెంట్ బెనిఫిట్ లక్ష రూపాయలు, ఆయాలకు రిటర్మెంట్ బెనిఫిట్ రూ.50 వేలు అని జారీ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కలెక్టర్ ఆర్డర్ పేరుతో ఎంపీడీవోలు గ్రామాల్లోని కార్యదర్శులతో అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టించడం సరి కాదన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేసిన సమయంలో గ్రామపంచాయతీల తాళాలను ఎవరైనా పగలగొట్టారా? అని.. గ్రామ పంచాయతీ కార్యదర్శులు తెలుసుకోవాలన్నారు. ఎన్ని ఇబ్బందులు సృష్టించిన అంగన్వాడీల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె విరమించే ప్రసక్తి లేదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు ఉన్నారు.



గరీబ్‌ల పక్షాన నిలిచేది కాంగ్రెస్ పార్టీనే..



నవతెలంగాణ-నిజాంపేట

గరీబ్‌ల పక్షాన నిలుస్తూ.. వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేసేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని టీపీసీసీ అధికార ప్రతినిధ మ్యాడం బాలకృష్ణ అన్నారు. మండల పరిధిలోని చల్మెడ, జెడ్‌చెరువు, నిజాంపేట గ్రామాలకు చెందిన దాదాపు 150 మంది బుధవారం బాలకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ నిత్యం పేదల పక్షాన నిలబడేది కాంగ్రెస్ పార్టీనే అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు రుణమాఫీ చేసిందని, ఇందిరమ్మ ఇల్లు కట్టించిందని, రేషన్ కార్డులు పంపిణీ చేసిందన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని.. నిరుద్యోగ సమస్య పెరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని.. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని.. ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తామన్నారు. నిరుద్యోగులకు ఒక లక్ష ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎలక్షన్ కమిటీ మెంబర్ సుప్రభాత రావు, రామాయంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, డాకి స్వామి, మెదక్ జిల్లా ఎస్టీ సెల్ నాయకులు అశోక్, నిజాంపేట పట్టణ అధ్యక్షుడు మాసుల సిద్ధరాములు, జెడ్చెరువుతాండా మంగ్యా మాజీ వార్డ్‌మెంబర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సమస్యలు వెంటనే పరిష్కరించాలి



నవతెలంగాణ-నర్సాపూర్

అంగన్వాడి టీచర్ల, ఆయాల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చేపడుతున్న సమ్మెకు బుధవారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. గత మూడు రోజులుగా సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడి టీచర్లు ,ఆయాలు సమ్మె చేస్తుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అంగన్వాడీలు చేపడుతున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా బీజేపీ జిల్లా నాయకులు రఘువీరారెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ గౌడ్‌తో పాటు నాయకులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు చేపడుతున్న సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు, అంగన్వాడి టీచర్లు అన్నపూర్ణ, అనురాధ, రాణి, నాయకులు రియాజ్, హకీమ్, హరీష్, బాల్ రాజ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేట ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నిర్వహించిన ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. బిపి షుగర్ తదితర వ్యాధులకు సంబంధించి ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతో పాటు ప్రభుత్వం మందులను సరఫరా చేస్తుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు న్యాయమైన సేవలను అందిస్తున్నారని., ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వేదశ్రీ, వైసీపీ లక్ష్మీ రమేష్, ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్, పున్నయ్య పిహెచ్సి వైద్యులు, సిబ్బంది శ్రీదే వి, సాయిలు, రామ్మోహన్,వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



అన్ని దానాల కన్న అన్నదానం గొప్పది

నవతెలంగాణ-టేక్మాల్

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని పాల్వంచ సీఎస్ఐ చర్చి నిర్మాణ కర్త రాజు అన్నారు. మండలంలోని పాల్వంచ గ్రామంలో నిర్మించిన చర్చి ఆలయ ఎనిమిదో వార్షికోత్సవం సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రార్ధనలు నిర్వహించారు.



పోషకాహారలోప నివారణ కోసం పోషణమాసం

నవతెలంగాణ-బెజ్జంకి



పోషకాహారలోపం నివారణ కోసం ప్రభుత్వం ప్రతియేటా పోషణ మాసం ఉత్సవాలు నిర్వహిస్తోందని ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగరాణి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గూడెం,బేగంపేట గ్రామాల అంగన్వాడీ కేంద్రాల్లోని ఉపాధ్యాయులు పోషణ మాసం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ మాసోత్సవాలకు అయా గ్రామాల సర్పంచులు సంజీవరెడ్డి,దేవ రాజశ్రీ,ఎంపీటీసీ పొతిరెడ్డి స్రవంతి,అయా గ్రామాల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు షాబొద్దీన్ ,పంచాయితీ కార్యదర్శి లావణ్య,అయా గ్రామాల అంగన్వాడీ ఉపాధ్యాయులు కవ్వంపల్లి సరోజన,శీలం స్వప్న,అన్నాడీ జలజ,గర్భిణీలు, గ్రామస్తులు హజరయ్యారు.గూడెం అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార సరుకులతో రుపొందించిన ఐసీడీఎస్ చిహ్నం ప్రత్యేకార్షణగా నిలిచింది.అంగన్వాడీ ఉపాధ్యాయురాలు సరోజనను ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగరాణీ,గ్రామ సర్పంచ్ రాజశ్రీ అభినందించారు.

దశలవారీగా అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు

నవతెలంగాణ-నంగునూరు



గ్రామంలో దశలవారీగా అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు మంజూరు చేస్తామని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి అన్నారు. బుధవారం నంగునూరు మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా 25 మందికి 25 యూనిట్లు చొప్పున 525 గొర్రెలు వచ్చాయన్నారు. పూర్తి స్థాయిలో గొర్రెల పంపిణీ చేయడంతో ప్రభుత్వం పట్ల గొల్ల కుర్మలు హర్షం వ్యక్తం చేశారు.సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, నాయకులు సోమిరెడ్డి, లింగం గౌడ్,రమేష్ గౌడ్, బెదురు తిరుపతి, శనిగరం బాబు,ఆనగోని పర్శరాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ పార్లమెంటు నుంచి ప్రియాంకగాంధీ పోటీ?

- ఉమ్మడి మెదక్ జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాలపై ప్రభావం

నవతెలంగాణ -గజ్వేల్

దివంగత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ పోటీ చేసిన మెదక్ పార్లమెంటు స్థానం నుంచి వచ్చే ఎన్నికల్లో ఆమె మనమరాలు ప్రియాంక గాంధీని పోటీ చేయించాలని ఉమ్మడి మెదక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు ఇప్పటికే రాహుల్ గాంధీ దృష్టికి తీసుకుపోయారు. గతంలో మెదక్ పార్లమెంట్ స్థానం నుంచి ఇందిరాగాంధీ పోటీ చేసి ప్రధానమంత్రి అయ్యారని అదే సమయంలో మెదక్ జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాలలో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించినట్లు గుర్తు చేశారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ పార్లమెంటు స్థానం నుంచి ప్రియాంక గాంధీని రంగంలో దించితే ఉమ్మడి మెదక్ జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాలపై కొంత ప్రభావం ఉంటుందని మెదక్ జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు భావిస్తున్నారు. నేపథ్యంలో ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి స్థానిక నేతలు కలిసి ప్రతిపాదనలు పంపారు. ప్రియాంక గాంధీ రంగంలో ఉంటే కాంగ్రెస్ పార్టీకి ఎంతో లాభం ఉంటుందని భావిస్తున్న తరుణంలో పేరును ప్రతిపాదించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందే ప్రియాంక గాంధీ పేరును ప్రకటిస్తే బాగుంటుందని ఆ ప్రభావం సాధారణ అసెంబ్లీ ఎన్నికలపై ఉంటుందని స్థానిక నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో ప్రముఖ నియోజకవర్గం గజ్వేల్ అసెంబ్లీ స్థానం ఒకటి ఇక్కడ నుంచిముఖ్యమంత్రి కేసీఆర్ పోటీ చేయడంతో ప్రాధాన్యత సంచరించుకుంది. అంతేకాకుండా సిద్దిపేట అసెంబ్లీ స్థానం నుండి రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పోటీ చేస్తున్నారు. ఈ రెండు స్థానాలు ఉమ్మడి మెదక్ జిల్లాలో కీలక స్థానాలుగా ఉన్నాయి. మెదక్ పార్లమెంట్ పరిధిలో గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, మెదక్, సంగారెడ్డి, పటాన్చెరువు, నర్సాపూర్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇప్పటివరకు భారత రాష్ట్ర సమితి అసెంబ్లీ స్థానాలు జాబితాను ప్రకటించింది. ఇందులో దుబ్బాక అసెంబ్లీ స్థానం నుంచి మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రభాకర్‌రెడ్డి, సంగారెడ్డి నుంచి చింత ప్రభాకర్, పటాన్చెరు నుంచి మైపాల్ రెడ్డి, మెదక్ నుంచి పద్మా దేవేందర్‌రెడ్డి, స్థానాలను ప్రకటించారు. నర్సాపూర్, అసెంబ్లీ స్థానానికి ఇంకా అభ్యర్థులను ఖరారు చేయలేదు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నుంచి సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి కొనసాగుతున్నారు. అయితే ఉమ్మడి మెదక్ జిల్లాలో 10 స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవాసం చేసుకోవాలని ప్రయత్నం చేస్తుందని చెప్పాలి. 2023 లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావాలని ప్రయత్నాలు ప్రారంభిస్తుంది. ఇందులో బాగానే మెదక్ నుండి ప్రియాంక గాంధీని రంగంలో దించితే పార్టీకి లాభం చేకూర్చే అవకాశం ఉంది. గతంలోని ఇందిరా గాంధీ పోటీ చేసి మెదక్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి చేశారు. అభివృద్ధిని ఇప్పటికి ప్రజలు జ్ఞాపకం చేసుకుంటున్నారు. 2004లో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో సైతం గజ్వేల్, నర్సాపూర్, జహీరాబాద్, దుబ్బాక, నారాయణఖేడ్, సంగారెడ్డి, పటాన్చెరువు, అందోల్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది. 2009 ఎన్నికల్లో తిరిగి రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో గజ్వేల్, దుబ్బాక, సంగారెడ్డి, పటాన్చెరువు, అందోల్, నారాయణఖేడ్, జహీరాబాద్ ఎన్నికల్లో విజయం సాధించాయి. ఆ తర్వాత జరిగిన 2014 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతో జిల్లాలో సంగారెడ్డి, జహీరాబాద్, అందోల్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. 2018 ఎన్నికల్లో ఉమ్మడి మెదక్ జిల్లాలో సంగారెడ్డి నియోజకవర్గంలోని కాంగ్రెస్ గెలుపొందింది. మిగతా 9 నియోజకవర్గాల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలహీనపడుతూ



వస్తుంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో పూర్వవైభవం కాంగ్రెస్ సాధించాలంటే మెదక్ పార్లమెంటు స్థానం నుంచి ప్రియాంక గాంధీ రంగంలో మంచి ఫలితాలు వస్తాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్లు భావిస్తున్నారు. అధికారం కోల్పోయి పది సంవత్సరాలుగా ఈసారి ఎలాగైనా అధికారాన్ని తెచ్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్న నేపథ్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రియాంక గాంధీని తీసుకురావాలని పట్టుపడుతున్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీని బలహీనం చేయాలంటే ఇందిరాగాంధీ కుటుంబం ఉండే పార్లమెంటుకు రంగంలో ఉండాలని మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్లు అంటున్నారు. ఏది ఏమైనా ఇందిరా గాంధీ కుటుంబం నుండి మెదక్ పార్లమెంటుకు పోటీ చేయించేలా ప్రయత్నం చేయాలని పట్టుబడుతున్నారు.

బీఆర్ఎస్ దేశంలో అధికారంలోకి వస్తుంది

- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-మిరు దొడ్డి



రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ దేశంలో అధికారంలోకి వస్తుందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. బుధవారం అక్బర్ పేట బొంపల్లి మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయాన్ని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని దుబ్బాక నియోజకవర్గంలో మొట్టమొదటిసారిగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి కెసిఆర్ దేశ ప్రజలకు ఉపయోగపడేలా సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల నుండి మంచి ఆదరణ పొందడంతో బిజెపి ప్రభుత్వం సంక్షేమ పథకాలను కాపీ కొట్టి దేశంలో అమలు చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ బిజెపి పార్టీలకు చెందిన కార్యకర్తలు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కండువా కప్పి ఆహ్వానించడంతోపాటు, రాబోయే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి, తోట అంజిరెడ్డి ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, ఎంపీపీ సాయిలు, జడ్పిటిసి రవీందర్, జెడ్పీటీసీ లక్ష్మీ లింగం, రవీందర్ రెడ్డి, సర్పంచులు సరూప బుచ్చయ్య, బాల నరసింహులు, బక్కి బాల్ లక్ష్మీ వెంకటయ్య, శ్రీనివాస్, నాయకులు , అంజిరెడ్డి, లింగం, కైలాసం, పలువురు పాల్గొన్నారు

పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్



పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్‌లో రాబోయే రెండు నెలల్లో వినాయక చవితి, మిలాద్ ఉన్ నబి, బతుకమ్మ, దసరా పండుగలు వస్తున్న నేపథ్యంలో జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు అన్ని మతాలవారు సహకరించాలనే ఉద్దేశంతో పిస్-కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగినదని వినాయక చవితి, వినాయక నవరాత్రులు, వినాయక నిమజ్జన శోభాయాత్ర, మిలాద్ ఉన్ నబి, బతుకమ్మ ప్రారంభం నుండి దుర్గాష్టమి, దసరా పండుగల దృష్ట్యా అన్ని మతాల ప్రజలు ఈ పండగలల్లో భాగస్వామ్యంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పండుగలు జరిగేలా చర్యలు తీసుకోవాలని మత పెద్దలకు తెలిపారు. మున్సిపాలిటీల్లో మునిసిపల్ కమిషనర్లు, ఎసిపి డివిజన్ లెవల్ పిస్-కమిటీ సమావేశాలు నిర్వహించి అన్ని పండుగలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎక్కడైనా ఎలాంటి అవాంఛనీయ సంఘటన ఎదురైతే సంఘటన తీవ్రత తగ్గించే దిశగా దగ్గరలో ఉన్న పోలిస్ అదికారులకు ముందస్తు సమాచారం అందించాలని, పండగలు ఏర్పాట్ల గురించి సైతం ముందుగానే అందరితో చర్చించాలి. జిల్లాలో శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలగకుండా ప్రశాంతమైన వాతవరణంలో పండుగలు జరిగేలా అందరూ సహకరించాలని అన్నారు. సీపీ శ్వేత మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా పండుగలు జరిపేందుకు అధికారులకు సహకరించాలని తెలిపారు సోషల్ మీడియాలో అవాంఛనీయ సంఘటన సంబంధించి ఎలాంటి స్టేటస్లు, పోస్టులు పెట్టిన కఠిన చర్యలు తీసుకుంటాం శాంతిభద్ర తలు నెలకొల్పడానికి సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు. గణేష్ మండపాలలో ఎలక్ట్రిసిటీ కనెక్షన్ అన్ని సేఫ్టీ మెథడ్స్ లో పాటిస్తూ పండుగలు జరిగేలా ప్రతి ఒక్కరు సహకారం అవసరమని తెలియజేశారు నిమజ్జనం సమయంలో అధికారులు చెప్పిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి. మిలన్ ఉన్ నబి ఏర్పాట్లలో రాష్ట్ర హెూం మంత్రి సమావేశం నిర్వహణలో వెలువరించిన ఆదేశాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవోలు రమేష్, బాబు బన్సీలాల్, డిఎస్ఓ తనుజ, ఏసీపీలు రమేష్, సురేందర్ రెడ్డి, సతీష్, మున్సిపల్ కమిషనర్లు, వివిద మతాల పెద్దలు పాల్గొన్నారు.

విధులకు గైరాజర్

- రిజిస్టర్లలో సంతకాలు
- వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జెడ్పీటీసీ
- డీఎం అండ్ హెచ్‌ఓకు ఫిర్యాదు

నవతెలంగాణ-మద్దూరు



మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది విధులకు హాజరు కాకుండానే సంతకాలు పెట్టడంతో మద్దూరు జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సిబ్బంది హాజరు రిజిస్టర్ లను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న సి హెచ్ ఓ,సూపర్వైజర్, సీనియర్ అసిస్టెంట్,విధులకు హాజరుకాకుండానే ముందస్తుగా సంతకాలు పెట్టినట్లు ఆయన తెలిపారు. విధులకు హాజరుకాని సిబ్బందికి డాక్టర్ రజిత సిఎల్ కూడా వేయలేదని అలాగే మూమెంట్ రిజిస్టర్ లో కూడా సంతకాలు పెట్టడం లేదని మూమెంట్ రిజిస్టర్ మెయింటెనెన్స్ చేయడం లేదని ఆయన తెలిపారు. విధులకు హాజరు కాకుండా సంతకాలు పెట్టిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని.సిద్దిపేట జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ కాశీనాథ్ కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు.అదేవిధంగా యునాని ఆసుపత్రి సిబ్బంది విధులకు హాజరుకాకుండానే తమకు ఇష్టం వచ్చినట్లు యునాని ఆసుపత్రికి పేషెంట్లు ఎవరూ రాకున్నా ఆసుపత్రికి రోజు 30 మంది పేషెంట్లు వస్తున్నట్లుగా రాసుకుంటున్నారని ఆయన తెలిపారు యునాని ఆసుపత్రి తీయకుండా విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని జిల్లా యునాని ఆసుపత్రి అధికారికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు వైద్యులు దేవునితో సమానమని విధులకు హాజరు కాకుండా రిజిస్టర్లో సంతకాలు పెట్టుకోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్య సిబ్బందిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఆయన వెంట సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, ఉపసర్పంచ్ ఎండి ఆరిఫ్,చేర్యాల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తాజ్ మహమ్మద్,నాయకులు ఇష్టమైన కనక చంద్రం,పుల్లూరి రాజు, అభూషరీఫ్, ముంతాజ్ , తదితరులు, ఉన్నారు

రెవెన్యూ డివిజన్ అంశంపై అధికార పార్టీ నాయకులు వివక్ష వీడాలి

- కాంగ్రెస్ జడ్పీ ఫ్లోర్ లీడర్ గిరి కొండల్ రెడ్డి
- 3వ రోజుకు చేరుకున్న రిలే నిరాహారదీక్షలు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశంపై అధికార పార్టీ నాయకుల వివక్ష వీడాలని కాంగ్రెస్ జడ్పీ ఫ్లోర్ లీడర్ గిరి కొండల్ రెడ్డి అన్నారు.చేర్యాలను రెవిన్యూ డివిజన్ గా ప్రభుత్వం వెంటనే చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్ష లు బుధవారం మూడవ రోజు కు చేరుకున్నాయి.జాలపల్లి,దూలిమిట్ట జేఏసీ నాయకులు దీక్ష చేపట్టగా కొండల్ రెడ్డి వారికి పూల మాలవేసి దీక్షలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో ఘనమైన కీర్తిని కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.డివిజన్ కేంద్రం గా ఏర్పాటు చేయాలని సంవత్సరాలుగా ప్రజలు, జేఏసీ నాయకులు ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ అధికార బీఆర్ఎస్ నాయకులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికార పార్టీ నాయకులు డివిజన్ ఏర్పాటు కోసం తమ పై నాయకత్వం పై వత్తిడి తీసుకొచ్చి నిజాయితీని చాటుకోవాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తు లో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజన లో చేర్యాల నియోజకవర్గం ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాంతం పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తే రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ నేతలను తరిమికొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్, జేఏసీ కో చైర్మన్ పుర్మ ఆగం రెడ్డి, జాలపల్లి ఎంపీటీసీ చెటుకూరి కమలాకర్ యాదవ్,రాళ్లబండి నాగరాజు, జేఏసీ నియోజకవర్గ నాయకులు అందె అశోక్, గద్దల మహేందర్, సుందరగిరి భాస్కర్, ఈరి భూమయ్య, ఐలేని మహిపాల్ గౌడ్, బందారం సాగర్ గౌడ్, పోతిరెడ్డి యాదగిరి, ఎండీ. అస్మద్దీన్, తడక లింగం, తాడెం వెంకట స్వామి, కొంగరి వెంకట స్వామి,గూడ రాజిరెడ్డి, పోతుగంటి ప్రసాద్,ఎగుర్ల ఎల్లయ్య జంగిలి యాదగిరి, బోయిని మల్లేశం, బండ్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ముంపు గ్రామాలకు న్యాయం చేయాలి

- ములుగు మండల యాదవ సంఘం అధ్యక్షుడు ఐలేష్ యాదవ్

నవతెలంగాణ-ములుగు



గజ్వేల్‌లో మంత్రి శ్రీనివాస్ యాదవ్ పర్యటనలో భాగంగా ములుగు మండలం యాదవ సంఘం అధ్యక్షుడు ఐలేష్ యాదవ్ మంత్రిని కలిశారు. కొండపోచమ్మ సాగర్ జలాశయంలో ముంపు గ్రామాలైన మామిడాల, బహిలింపూర్, తానేదార్పల్లి ,తాండ లకు కొండపోచమ్మ సాగర్ పై పూర్తి హక్కులు కల్పించాలని మంత్రికి వివరించామని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తన వ్యవసాయ క్షేత్రానికి పిలిపించుకొని కొండపోచమ్మ సాగర్ నిర్మాణానికి మీరు కృషి చేయాలని జలాశయం పై పూర్తి హక్కులు ముంపు గ్రామాలకు ఇస్తామని సీఎం కేసీఆర్ ముందే చెప్పారని ఆయన అన్నారు .అనంతరం మంత్రి హరీష్ రావు అప్పటి కలెక్టర్ వెంకట్రామిరెడ్డి కూడా జలాశయంపై హక్కులు ముంపు గ్రామాలకు ఇస్తామని తెలిపి ఇప్పుడు మాత్రం ముదిరాజులకు ఇస్తామనడం సరైన పద్ధతి కాదని ఐలేష్ యాదవ్ అన్నారు. మా ముంపు గ్రామాలు సహకరించడం వల్లనే కొండపోచమ్మ సాగర్ పూర్తయిందని కొండపోచమ్మ సాగర్ వల్ల నియోజకవర్గంలో భూముల రేట్లు ఆకాశాన్నంటాయి అని అదేవిధంగా రైతులు బాగుపడ్డారని ఇంత త్యాగం చేసిన మమ్మల్ని గుర్తుంచుకోకపోవడం దురదృష్టకరమని ఐలేష్ యాదవ్ వాపోయారు. మేము పార్టీకి వ్యతిరేకం కాదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను మాత్రం నెరవేర్చాలని ఆయన అన్నారు. కొండపోచమ్మ సాగర్ జలాశయం పై ముంపు గ్రామాలకు హక్కులు ఇవ్వకపోతే ముంపు గ్రామాల ప్రజలం ఏకమై ఆందోళన చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని సున్నితంగా హెచ్చరించారు.

అంబేద్కర్ కలలుగన్న రాజ్యాన్ని సాధించాలి

- పాఠశాలలో విద్యార్థులు కనీస వసతులు కల్పించాలి
- బీఆర్ఎమ్ఎస్ నేత డా.కుమార్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

నవతెలంగాణ-మిరు దొడ్డి



ఈ దేశ భూమి పుత్రులైన ఎస్సి,ఎస్టీ, బిసి,మైనార్టీ లైన మూల్ నివాసి ప్రజలు రాజ్యాధికార సాధనకు సంఘటితం కావాలని రాష్ట్రీయ ముల్ నివాస్ సంఘ్ రాష్ట్ర నేత డాక్టర్ కుమార్, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ అన్నారు. బుధవారం డిబిఎఫ్ఆ,ర్ ఎమ్ ఎస్ అధ్వర్యంలో చెపట్టిన పాదయాత్ర నాలుగవ రొజైన భూంపల్లి అక్బర్ పేట మండల్ లొని అల్మాజ్ పూర్,జంగపల్లి, వీరారెడ్డిపల్లి, ఖాజీ పూర్,భూంపల్లి అక్బర్ పేట్ కు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారానికి,సంపదకు,సామాజిక న్యాయానికి దూరం చేసిన అదిపత్య రాజకీయాలను ఒడించి ముల్ నివాసుల రాజ్యా స్థాపనకు కృషిచేయాలన్నారు. ఇవియమ్ లను రద్దుచేసి బ్యాలెట్ పద్ధతిన ఎన్నికలు నిర్వాహించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు అవగాహన చేసుకొని హక్కులను అమలుచేసుకొవాలని కొరారు. జంగపల్లి ప్రాథమిక పాఠశాల మన ఊరు మన బడి కింద ఎంపిక చేసి తరగతిగదులను నిర్మించి మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు.ఆయా గ్రామాలలో, పాఠశాలలో విద్యార్థులతో రాజ్యాంగ పిఠిక ను ప్రమాణం చేయించారు. యువత మద్యానికి,తాగడానికి దూరంగా ఉండాలని కొరారు.గ్రామ గ్రామాన యాత్రకు ఘన స్వాగతం పలికారు. ఆర్ ఎమ్ ఎస్ సురేందర్ సింగ్, బిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దుబాష్ సంజీవ్,దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రదాన కార్యదర్శి బ్యాగరి వేణు,వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘం నాయకులు స్వాగతం పలుకుతూ సంఘీభావం ప్రకటించారు.

అన్ని దానాలకన్నా అవయవాదానం మిన్న

నవతెలంగాణ-మద్దూరు



అన్ని దానాల కన్నా అవయవ దానం రక్తదానం గొప్పదనం మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి అన్నారు,ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అవయవ దానం,రక్తదానం గొప్పదని ఆయన అన్నారు.ప్రజలందరూ ఇలాంటి కార్యక్రమాల్లో ముందుండి నడిపించాలని ఆయన కోరారు.అదేవిధంగా మండలంలోని లద్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రేబర్తి పల్లె దావకానలో ఆయుష్మాన్ భవ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జనార్ధన్ రెడ్డి,జీడి కంటి సుదర్శన్, ఉప సర్పంచులు ఎండి ఆరిఫ్ ,డాకూరి లక్ష్మి వెంకట్ రెడ్డి, డాక్టర్లు రజిత, స్టువర్డ్సన్ , సీనియర్ అసిస్టెంట్ సుదయ్య, పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్, ఆశా కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌ల అందజేత

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండల పరిధిలోని జేపీ తండా గ్రామంలో బుధవారం ఉచితంగా లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్సులు అందజేసినట్లు గ్రామ సర్పంచ్ బిక్షపతి నాయక్ తెలిపారు.మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో 72 మందికి డ్రైవింగ్ లైసెన్సులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంజనేయులు, పంచాయతీ కార్యదర్శి కుమార్,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైక్లింగ్ ఎస్‌జీఎఫ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు

నవతెలంగాణ-సిద్దిపేట



ఎస్ జి ఎఫ్ అండర్ 19 విభాగంలో నిర్వహించిన సైక్లింగ్ పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తున్నట్లు ఎస్ జి ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సమ్మయ్య డి వై ఎస్ ఓ నాగేందర్ లు తెలిపారు. ఈ సందర్భంగా సైక్లింగ్ కోచ్ సంజీవ్ మాట్లాడుతూ రంగనాయక సాగర్ పైన అండర్ 19 ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి సెలక్షన్స్ నిర్వహించినట్లు తెలిపారు. 30 కిలోమీటర్ల బాలుర విభాగంలో జి సంతోష్ ప్రథమ స్థానం, చందు ద్వితీయ స్థానంలో నిలిచారని, వీరు 45 నిమిషాల్లో పూర్తి చేశారని, వీరు హుస్నాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నారని, నితిన్ తృతీయ స్థానంలో నిలిచాడని, నాగసముద్రాల టిఎస్ మోడల్ జూనియర్ కళాశాలలో చదువుతాడని తెలిపారు. 24 కిలోమీటర్ల బాలికల విభాగంలో 24 కిలోమీటర్ల దూరాన్ని42 నిమిషాల్లో పూర్తి చేసి రవలి ప్రథమ స్థానంలో, కే హర్షిత ద్వితీయ స్థానంలో నిలిచారని, వీరు సిద్దిపేట ప్రభుత్వ గర్ల్సజూనియర్ కాలేజ్ లో చదువుతున్నారని తెలిపారు. టీటీ పది కిలో మీటర్ల సైకిల్ పోటీల్లో రవళి ప్రథమ స్థానంలో, చిట్యాల సిరి ద్వితీయ స్థానంలో, కుచ్చల రాగిణి తృతీయ స్థానంలో నిలిచారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో సిద్దిపేట జిల్లా నుంచి వీరు ప్రాతినిధ్యం వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులను వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, పిడి, పిఈటిలు, సైక్లింగ్ అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు.

ప్రభుత్వ భూములను చదును చేస్తే కఠిన చర్యలు

- తహసీల్దార్ సంజీవ్ కుమార్

నవతెలంగాణ-అక్కన్నపేట



అక్కన్నపేట మండల పరిధిలోని గ్రామాలలో ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని తహసిల్దార్ సంజీవ్ కుమార్ అన్నారు. తహసిల్దార్ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. కొంతమంది రాత్రికి రాత్రే వాహనాలతో ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అలాంటి చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ నిఘాతో గ్రామాలలో పర్యవేక్షణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవల మండల కేంద్రంలో ప్రభుత్వ భూమిని అనుమతి లేకుండా చదును చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ సంబంధిత వాహనాలపై నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనాల సంఘాల బాధ్యులకు సమాచారం అందించడం జరిగిందని ఇకపై అనుమతి లేకుండా ప్రభుత్వ భూమిని చదును చేస్తే సంబంధిత వాహనదారులపై చర్యలు తీసుకోవడమే కాకుండా జైలు శిక్ష సైతం అమలు చేయడం జరుగుతుందని తహసిల్దార్ సంజీవ్ కుమార్ హెచ్చరించారు.

రేపు సిద్దిపేటలో అమరుల వీరుల సంస్మరణ సభ

- సిద్దిపేట అర్బన్ మండల కార్యదర్శి చొప్పరి రవికుమార్

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సంస్కరణ సభను జయప్రదం చేయాలని సీపీఎం సిద్దిపేట అర్బన్ మండల కార్యదర్శి చొప్పరి రవి కుమార్ అన్నారు. బుధవారం రోజు సీపీఎం అర్బన్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పరి రవికుమార్ మాట్లాడుతూ నాడు భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి జరగాలని కోరుతూ భూస్వాముల, రజాకారుల ఆగడాలకు వ్యతిరేకంగా సాగిన మహెూత్తరమైన పోరాటంలో 4500 మంది అమరులైనారు. ఈ సందర్భంగా 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారు. 3000 గ్రామాలు గ్రామ రాజ్యాలు ఏర్పడ్డాయి. అలాంటి మహత్తర పోరాటంలో ఆసువులు బాసిన అమరులకు స్మరిస్తూ జరిగే సంస్కరణ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీ ఎమ్మెల్యే తమ్మినేని వీరభద్రం గారు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు గారు హాజరవుతారు. కావున సిపిఎం పార్టీ సభ్యులు సానుభూతిపరులు ఈ సభ జయప్రదం చేయడానికి అధిక సంఖ్యలో హాజరుకావాలని వారు కోరారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు కొండం సంజు కుమార్, నాయకులు వంగ రవీందర్ రెడ్డి, తాడిశెట్టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



సీఎం సహాయనిధి నిరుపేదలకు వైద్యం కోసం సంజీవినిల పనిచేస్తుందని గజ్వేల్ మండలం కొల్లూర్ ఎంపిటిసి గొడుగు జోడి అన్నారు. బుధవారం గ్రామస్థుడు గొడుగు బలరాజుకు సీఎంఆర్ ఎఫ్ చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నిరుపేదలకు ఎన్నో మౌలిక సదుపాయాలను సమకూర్చారన్నారు.గ్రామస్థుడు బాలరాజు వైద్యం కోసం అధిక ఖర్చు కావడం తో సీఎం సహాయ నిధికి అర్జీ పెట్టుకున్నడని పేర్కొన్నారు. వారికి సీఎం సహాయనిది నుండి రూ.24 వేల చెక్కు మంజూరు చేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.సీఎంఆర్ ఎఫ్ చెక్కులు పేద ప్రజలకు ఎంతో భరోసాను కల్పిస్తున్నాయని,సీఎం కేసీఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావు లకు కృతజ్ఞతలు తెలిపారు.

మూత పడిన మండల వనరుల కేంద్రం

- సమ్మెలో ఎస్ఎస్ఏ ఉద్యోగులు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

నవతెలంగాణ-నంగునూరు

సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం డిమాండ్ చేస్తూ సమ్మెబాట పట్టడంతో నంగునూరు మండల వనరుల కేంద్రం మూతపడి ఉంది. ఎంఆర్సీ మూత పడడంతో విద్యాశాఖకు సంబంధించిన పనులు స్తంభించిపోయాయి.నంగునూరు మండల కేంద్రంలో పని చేసే ఎస్ఎస్ఏ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం గత 12 రోజులుగా సమ్మె చేస్తున్నారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎంఈఓ కార్యాలయంలో ఎంఐఎస్ కో- ఆర్డినేటర్, కంప్యూటర్ ఆపరేటర్, మెస్సెంజర్లు, పూర్తి స్థాయిలో సీఆర్పీల వ్యవస్థను సర్వశిక్ష అభియాన్ కింద ప్రవేశపెట్టారు. వారు సమ్మె చేపట్టడంతో ఉపాధ్యాయుల బదిలీలు, సమాచార సేకరణ వంటి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయి. సర్వశిక్ష అభియాన్ కింద సిద్దిపేట జిల్లాలో 919 మంది పని చేస్తున్నారు. రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 13వ రోజు సమ్మె చేపట్టారు.రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 26 వేల మంది పని చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వారిని రెగ్యులరైజ్ చేసి వారికి ఉద్యోగ భద్రతతోపాటు ప్రమాద బీమా, ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

విశ్వకర్మ సంఘానికి విరాళం

నవతెలంగాణ-గజ్వేల్



విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 న నిర్వహించే విశ్వకర్మ యజ్ఞం కార్యక్రమం కోసం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి బుధవారం వారి స్వగృహంలో విశ్వకర్మ సంఘం సభ్యులకు పదివేల రూపాయల విరాళం అందజేసారు..ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళికి ధన్యవాదాలు తెలిపిన విశ్వకర్మ వనమయ సంఘం సభ్యులు ఈ కార్యక్రమంలో ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా యువజన అధ్యక్షులు నేతి చిన సంతోష్ గుప్త, విశ్వకర్మ వనమయ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అమరుల సంస్మరణ సభను విజయవంతం చేయండి



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ సాయుధ పోరాట 75వ వార్షికోత్సవాలలో భాగంగా ఈనెల 14 న గురువారం సాయంత్రం 4 గంటలకు దూళ్మిట్ట మండలంలోని బైరాన్ పల్లిలో నిర్వహిస్తున్న అమరవీరుల సంస్మరణ సభను విజయవంతం చేయాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ కోరారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ అసెంబ్లీ ఫ్లోర్ లీడర్ కామ్రేడ్ చాడ వెంకట్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మంద పవన్, రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరుకానునట్లు ఆయన తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి తుపాకీ తూటాలకు అమరులైన అమరవీరులకు స్తూపం వద్ద నివాళులర్పించి, అనంతరం బురుజు వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు, ప్రజానాట్యమండలి కళాకారుల చేత కార్యక్రమాలు ఉంటాయని, సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

కార్యకర్తలే పార్టీకి వెన్నుముక



నవతెలంగాణ- దుబ్బాక

'కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి వెన్నుముక.వారు లేనిదే ఎవరూ లీడర్ కాలేరు.ఎంత పెద్ద హెూదా వ్యక్తికైనా కార్యకర్తల సపోర్టు అవసరం.కార్యకర్తలే పార్టీకి ఆక్సీజన్ లాంటివారు.కలిసి పని చేద్దాం బీఆర్ఎస్ ను గెలిపిద్దాం' అని మెదక్ ఎంపీ,బీఆర్ఎస్ దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని కె.ఆర్.ఆర్ ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'దుబ్బాక నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ శిక్షణ' కార్యక్రమంలో భాగంగా ఎంపీ ప్రభాకర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.సోషల్ మీడియా వారియర్స్ కు టీఎస్ టీఎస్ ఛైర్మన్ టిఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ జగన్మోహన్ రావు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఎన్నికల దాకా ప్రతి కార్యకర్త, సోషల్ మీడియా వారియర్ ఓ సైనికుని వలె కష్టపడాలని,బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు.నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తలు,యువత, పలువురు పాల్గొన్నారు.

మత్తన్నపేట నూతన ఎస్సీ కాలనీలో తాగునీటి కటకట

- సీసీ రోడ్డు క్రింద మిషన్ భగీరథ పైపులైన్
- పేదలను ఎక్కిరిస్తున్న కుళాయి పైపు లైన్లు
- గత నాలుగేళ్లుగా కాలనీలో నీటికి తిప్పలు

నవతెలంగాణ-బెజ్జంకి

వేసవిలో భూగర్భజలాలు అడుగంటీ తాగునీటికి కటకటలు మొదలైయ్యాయంటే సరేనంటూ సర్దుకుపోవచ్చు.ప్రభుత్వం ఇంటింటా సరఫరా చేసే మిషన్ భగీరథ త్రాగునీరు గత నాలుగేళ్లుగా ఎస్సీ కాలనీవాసులకు అందడం లేదంటే స్థానిక ప్రజాప్రతినిధులకు, సంబధిత మిషన్ భగీరథ అధికారులకు ప్రభుత్వ లక్ష్యంపై ఎంత చిత్తశుద్ధి ఉందో తెలిసిపోతోంది. ఇంటింటా మిషన్ భగీరథ ద్వార స్వచ్ఛమైన త్రాగునీరందిస్తున్న ప్రభుత్వం భారతదేశంలోని ఏకైక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమేనని మంత్రులు అయా సందర్భాల్లో చెబుతుంటే అందుకు బిన్నంగా మండలంలోని ముత్తన్నపేట గ్రామంలో నూతన ఎస్సీ కాలనివాసి నిలువడం ఆశ్చర్యంగా ఉంది.గత రెండు రోజులుగా ముత్తన్నపేట ఎస్సీ కాలనీవాసులకు నీటీ కటకట మొదలవ్వడంతో పేదల దాహార్తి,నీటి అవసరాలు తీరని దుస్థితి నెలకొంది.ఈ నేపథ్యంలో పేదలు నానా అవస్థలు ఎదుర్కొంటున్న పరిస్థితి ఉంది.ప్రతిరోజూ ప్రజలకు మిషన్ భగీరథ నీటిని అధికారులు సరఫరా చేయాల్సిఉండగా గత నాలుగేళ్లుగా అందించడంలేదని కాలనీ వాసులు అవేదనవ్యక్తం చేస్తున్నారు. తాగునీటికోసం పేదలు పడరాని పాట్లు పడాల్సి వస్తోందని...తీవ్రమైన వేసవిలో తాగునీరుకు ఇబ్బందులు పడడం సాధారణంగా భావించవచ్చునని..నాలుగేళ్లుగా తాగునీటి సమస్య ప్రజలకు చుక్కలు చూపిస్తోందని ప్రజలు వాపోతున్నారు.దీనితో బిందెలు తీసుకుని నీటి కేంద్రాలవైపు పరుగులు పెడుతూ శక్తికి మించి మోసుకోవాల్సి వస్తోందని కాలనీవాసులు ఆవేదనను వెలిబుచ్చుతున్నారు.

రోజువారి కార్యకలాపాలు కష్టమే

తాగునీటి కొరతతో రోజువారి కార్యకలాపాలను పూర్తి చేసుకోవడం కాలనీ వాసులకు కష్టతరంగా మారుతోంది. దీనితో స్థానిక ప్రజల నీటి అవసరాలు తీరక కష్టాల కడగండ్లను ఎదుర్కోవాల్సి వస్తోంది.ముఖ్యంగా రోజువారి పనుల్లో భాగంగా వంట,కాలకృత్యాలు,స్నానాలు, బట్టలుతుక్కోవడం వంటి పనులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతోంది.దీనితో కాలనీలో ప్రజలు తమ అవసరాలను తీర్చుకోవడానికి మంచినీటి కోసం వెళ్లాల్సి వస్తోంది.

ముందు చూపులేకే సమస్య

ప్రజా ప్రతినిధులకు,అధికారులకు ముందు చూపులేక పోవడంతో ప్రస్తుతం నీటి సమస్య కాలనిలో జఠిలంగా మారింది. గత నాలుగేళ్ల కిందట అధికారులు చేపట్టిన మిషన్ భగీరథ పైపులైను సీసీ రోడ్డు అడుగుబాగంలోకి పడింది.ప్రజలకు ఇంటింటా మిషన్ భగీరథ నీటీ సరఫరా చేసే పైపు లైన్లు పగిలిపోయి పేదలను ఎక్కిరించేల వినియోగం లేకుండా పోయాయి.సీసీ రోడ్డును తొలగించి పైపులైన్ కు మరమ్మతులు చేయడమా? లేకా నూతన పైపు



లైన్ నిర్మాణం చేపట్టి ప్రజలకు మిషన్ భగీరథ నీరు ఎలాంటి అటంకం లేకుండా సరఫరా చెయవచ్చునని సంబధిత అధికారులు చెబుతున్నారు.

నాలుగేళ్లుగా ఇదే పరిస్థితి

గత నాలుగేళ్లుగా మంచినీటీ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం.ఇప్పుడు బోరుబావి మోటార్ పంపుసెట్ పనిచేయడం లేదని సాకు చెబుతూ రెండురోజులుగా నీరు సరఫరాను పంచాయతీ సిబ్బంది నిలిపివేశారు.ప్రభుత్వం ఇంటింటికి మిషన్ భగీరథ నీరందిస్తున్నామని చెబుతుంటే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు నీరందించడంలో అలసత్వం వహిస్తున్నారు.కాలనివాసులకు ఎలాంటి అటంకం తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపాలని.

– బొర్ర సురేశ్,గ్రామస్తుదు ముత్తన్నపేట.

నూతన పైపు లైన్ నిర్మాణమే పరిష్కారం

మిషన్ భగీరథ పైపు లైన్లు పగిలిపోయాయి.నీరు సరఫరా చేస్తే లీకేజీ అవుతున్నాయి.సీసీ రోడ్డు క్రింద పైపు లైన్ ఉండడం..ప్రజలకు నీటీ సరఫరా చేసే నీలిరంగు పైపులు పగిలిపోవడం వల్ల ఎమి చేయలేని పరిస్థితి ఉంది.నూతన పైపు నిర్మాణం చేపట్టడమే శాశ్వత పరిష్కారం.నిధులు మంజూరైన అనంతరం నూతన పైపు లైన్ నిర్మాణం చేపడుతాం.

– రేణుకా,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ.



సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించా

తాగునీటి సమస్యను సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దృష్టికి తీసుకెళ్లాను.దీనికి అధికారులు స్పందించారు.ఇటీవల నూతన మిషన్ భగీరథ పైపులైన్ నిర్మాణం కోసం అధికారులు నివేదిక రుపోందించారు.తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి ప్రణాళికలను రచించారు.బోరుబావి మోటార్ పంపుసెట్ యందు లోపం తలెత్తి ప్రస్తుతం నీటీ సరఫరాకు ఇబ్బందులు తలెత్తాయి.త్వరితిగతిన కాలనివాసులకు నీటీ సరఫరా అందజేస్తాం.

– కనగండ్ల రాజేశం,సర్పంచ్ ముత్తన్నపేట

కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం సిద్దిపేట సర్కిల్ కార్యాలయాల వద్ద సీఐటీయూ అనుబంధ విద్యుత్ కార్మిక సంఘం తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి దరిపెల్లి చంద్రం, సీఐటీయూ సిద్దిపేట జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్, టీఎస్ ఈఈ సిఐటియు కంపెనీ అధ్యక్షుడు చంద్రారెడ్డి మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 15వ తేదీన ఇందిరాపార్కు వద్ద జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని అన్నారు. ఆర్టిజన్ కార్మికులకు జేఎల్ఎం సబ్ ఇంజనీర్‌గా కన్వర్షన్ అమలు చేయాలన్నారు. దీక్షలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాటన్ మధు,జిల్లా అధ్యక్షుడు అశోక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి సదాకర్, జిల్లా అఫిస్ బేరార్స్ నాగేందర్ రెడ్డి , రవికుమార్, కర్ణాకర్,హరీష్, రవి నాయకులు భూపతి రాజు, కనకరాజు శ్రావణ్,కిషన్ చంద్రరేడ్డి, నర్సింలు పాల్గొన్నారు.



పేదల పక్షపాతి సీఎం కేసీఆర్

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్

నవతెలంగాణ-మద్దూరు

పేదల పక్షపాతి సీఎం కేసీఆర్ అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోని వల్లంపట్ల గ్రామానికి చెందిన మల్లిగారి పోచమ్మ కు 60000, దూళ్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన నాగిళ్ల కనక చంద్రం కు 21 500,బెక్కల్ గ్రామానికి చెందిన వయోజు శ్రీనివాస్ కూతురుకు 20000 ల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని సీఎం రిలీఫ్ ఫండ్ కు వారు దరఖాస్తు చేసుకోవడంతో. సీఎం కేసీఆర్, మంత్రి హరీష్ రావు లు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేశారని వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆలేటి రజిత యాదగిరి,బండి శ్రీనివాస్, ఎంపీటీసీ నందన బోయిన నరసింహులు , ఉప సర్పంచ్ కర్నే మనోహర్, గ్రామ శాఖ అధ్యక్షులు తుమ్మలపల్లి సాయిలు, నాయకులు చింతల వేణు, ఉదయ్ బాబు , తదితరులు పాల్గొన్నారు



లింక్ గాక్యుమెంట్ పోయినది

పేరు కాయితి శ్యామల W/o. దాసు R/o. గాజిరెడ్డిపల్లి. నేను అర్గె రామయ్య S/o నారాయణ R/o. గాజిరెడ్డిపల్లి వద్ద 2.06 భూమిని కొనుగోలు చేసుకొని S/y. 380/ఆ -1.37 గుంటలు, 380/అ2/2-0.09 గుంటలకు సంబందించిన లింక్ డాక్యుమెంట్ నంబర్ 1773/2006 డాక్యుమెంట్ గాజిరెడ్డిపల్లి నుండి మెదక్ వస్తుండగా పోయినది కావున ఎవరికైనా దొరినెడల సమాచారమివగలరని కోరుతునాను

ఇట్లు,
కాయితి శ్యామల.
W/o. దాసు.
R/o. గాజిరెడ్డి పల్లి,
మం॥ హవేలిఘన్‌పూర్, డి॥ మెదక్
సెల్: 9652761890

ఈ నెంబర్‌ను సంప్రదించగలరు

III అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగారి న్యాయస్థానంల సమక్షంలో, సంగారెడ్డి వద్ద
ఒ.ఎస్ నెం. 1562/2022

దిగువతెలిపినవారి మధ్య:
నాయక్వాడి సత్తయ్య మరియు ఇతరులు ...వాదులు
మరియు
నాయక్వాడి స్వరూప మరియు ఇతరులు ...ప్రతివాదులు

టు,
సంబంధితులందరికి. ...ప్రతివాది నెం.11

III అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగారి న్యాయస్థానంల సమక్షంలో, సంగారెడ్డి వద్ద ఒ.ఎస్.నెం. 1562/2022 ద్వారా స్వర్గీయ నాయక్వాడి రంగయ్య మరియు నాయక్వాడి బిక్షపతి యొక్క చట్టబద్ధ వారసులుగా డిక్లరేషన్ కొరకు పైనతెలిపిన అర్జీదార్లు ఒక దావాను దాఖలు చేశారని మరియు అది III అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జిగారి న్యాయస్థానంల సమక్షంలో, సంగారెడ్డి వద్ద మీ హాజరు కొరకు 22-9-2023 ఉ.10.30 గం.లకు వాయిదా వేయబడినదని, అంతేగాక ఎవరికైనా ఏదేని ఆక్షేపణ లేదా హక్కు ఉన్నచో, పైనతెలిపిన న్యాయస్థానం సమక్షంలో పైనతెలిపిన తేదీన, సమయానికి హాజరు కాగలరని గమనించగలరు. సదరు తేదీన హాజరుకాని యెడల సదరు విషయం ఏకపక్షీయంగా విచారించబడి తదనుగుణంగా నిర్ణయించబడును.

న్యాయస్థాన ఉత్తర్వు మేరకు
సి. వినోద్ రెడ్డి, జి. బాలకృష్ణ, అడ్వొకేట్స్,
కార్యాలయం: డి.నెం. 101, సి.జి.ఆర్. మంజీర హోటల్, ఏ.ఆర్.పల్లి క్రాస్ రోడ్, సంగారెడ్డి.

ఆరోగ్యం మన జన్మ హక్కు

నవ తెలంగాణ రాయపోల్



ఆరోగ్యం మన జన్మ హక్కు, ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యంగా ఉంటేనే ఏదైనా చేయగలమని ప్రజల ఆరోగ్యం గురించి చూసుకోవడం ప్రభుత్వాల బాధ్యత అని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ వైద్యాధికారి డాక్టర్ మహారాజు అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రం రైతు వేదికలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని వర్చువల్‌గా ప్రారంభిస్తే టీవీలో వీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ఆయుష్మాన్ భావ"కార్యక్రమం భారత రాష్ట్రపతి ద్రౌపతి మురుము దేశవ్యాప్తంగా వర్చువల్ గా ప్రారంభించడం జరిగిందన్నారు. "ఆరోగ్యం మన జన్మ హక్కు"అని పేర్కొన్నారు. ఆయుష్మాన్ భవ కార్యక్రమంలో భాగంగా ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ సెంటర్స్ ద్వారా ఆరోగ్యమేల కార్యక్రమాన్ని వారం వారం నిర్వహించి ప్రజలకు ఉచితంగా వ్యాధుల నిర్ధారణ, చికిత్స, ఉచిత మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అసంక్రమిత వ్యాధుల స్కీనింగ్, ఆబా కార్డు ఐడి ద్వారా బీమా సౌకర్యం కల్పించబడుతుందని గర్భిణీలకు వ్యాయామ యోగ వంటివి నేర్పించబడతాయన్నారు. ఈ అవకాశాలను ప్రజలందరూ సద్వినియం చేసుకొని మెరుగైన ఆరోగ్యాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, ఆయుష్ డాక్టర్స్ కిరణ్ కుమారి, సాధియా బేగం, హెచ్ ఈఓ శ్రీనివాస్, సూపర్వైజర్ వినోద, ఫార్మసీస్ట్ లింగం, స్టాఫ్ నర్స్ మంజు,నీరజ, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె



నవతెలంగాణ-దౌల్తాబాద్

రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి కార్యకర్తలు చేపడుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ లోని స్థానిక తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో సమ్మెను నిర్వహిస్తున్నారు. మూడవ రోజుకు చేరింది. అంగన్వాడీ కార్యకర్తల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు అంగన్వాడి జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మి మాట్లాడుతూ ఐసిడిఎస్ పరిధిలో పనిచేస్తున్న కార్యకర్తలు,ఆయాలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని అలాగే ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ కార్యకర్తకు పది లక్షలు, ఆయాకు ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు , ఉమర్ సుల్తాన,భాగ్య,మంజుల,శ్యామల పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టీల్ గ్లాసుల పంపిణీ

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం సింగాటం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు బుధవారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు నేతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టీల్ గ్లాసులు, నోట్ బుక్స్, అలాగే టీచర్స్ ఆఫీస్ లో రికార్డ్స్ భద్రత కోసం ఒక బీరువా, ఉపన్యాసం కోసం వినియోగించే డయాస్ బెంచ్ అందజేశారు. కార్యక్రమంలో లయన్ పరమేశ్వర చారి, లయన్ నాగేందర్, లయన్ ఎల్లం రాజు, విరూపాక్ష అజయ్, దొంతుల సత్యనారాయణ, సంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

గౌరవనీయులైన 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సంగారెడి
O.S. NO. 739 ఆ 2021

దిగువ:
జూకన్నగారి సత్యనారాయణ రెడ్డి ...వాది
మరియు
జూకన్నగారి పద్మమ్మ మరియు ఇతరులు ...ప్రతివాదులు

నోటీసు

టు
1. చిల్కలూరి కల్పన W/o రాజేందర్ రెడ్డి, వయస్సు - 44, వృత్తి - గృహిణి
2. జూకన్న గారి నాగమణి కీ॥శే నర్సింహారెడ్డి వయస్సు -69. వృత్తి - గృహిణి
3. జూకన్న గారి వెంకటరెడ్డి S/o నర్సింహారెడ్డి వయస్సు - 45, వృత్తి - వ్యవసాయం
4. హిమబిందు W/o M. చెన్నరెడ్డి వయస్సు - 45 వృత్తి గృహిణి
5. మాదవి D/o జూకన్న గారి నర్సింహారెడ్డి వయస్సు 41, వృత్తి గృహిణి 1 నుంచి 5 మంది కుటుంబ సభ్యులు ఒకే ఇంటి నంబరు కలిగి ఉన్న వారు తేర్పోల్ గ్రామం కొండాపూర్ మం॥ సంగారెడ్డి.

... ప్రతివాది సంఖ్య (7, 12, to 15)

పైన పేర్కొన్నవాది దావ షెడ్యూలు ఆస్తి విభాగము కొరకు పై దావాను దాఖలు చేశారు మరియు దావా మాయొక్క హాజరు కొరకు వస్తునది. తేది 27.09.2023 నాడు పైన పెర్కొన్న దావా మీ యొక్క హాజరు నిమిత్తము పోస్టు చేయబడినది అందువలన తేది 29-09-2023 న ఉదయ 10 : 30 ని॥ గౌరవనీయులైన 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ముందు హాజరు కాగలరని కోర్టు ఆదేశానుసారం నేను మీకు ఇందుమూలముగా ఆదేశించడమైనది మీరు వ్యక్తిగతంగా కాని మీచేత నియమించబడిన న్యాయవాది ద్వారా హాజరు కాగలరు. లేని యెడల దావా మీకు వ్యతిరేకముగా తీర్పు ఇవ్వబడును.

కోర్టు ఉత్తర్వుద్వారా
వి. అమర్‌నాద్ రావ్
న్యాయవాది
సంగారెడ్డి
సెల్: 9440489888.

SUMMONS FOR THE APPEARANCE OF THE OPPONENT BEFORE THE HON'BLE DY. CHIT REGISTRAR/ARBITRATOR AT: PATANCHERU
(Application for reference of a Dispute to Arbitration)
FILE NO.DR/CF/NO.632 OF 2022

Between:-
Gowri Renuka Chit Funds Private Limited, Sangareddy. ...Disputant
AND
Mr. Akula Mahender and 5 Others .... Opponents

To.
Mr. Arlagadda Sridhar S/o Venkat Raju, Occ: Civil Contractor, Aged about: 43 Years, R/o MIG - 33, Phase II, Housing Board Colony, Siddipet Town & Mandal, Siddipet District- 502103. Cell: 9849943227.
Mr. P S Ramesh S/o P Sri Ramulu, Aged About: 55 Years, Occ: Asst. Engineer O/O The Sri Konda Laxman Telangana State Horticultu ral. University, Administra tive Office, Rajendra Nagar Post & Mandal, Hyderabad - 500 030. R/o H No: 16-1-485/C, Near MVSR Engineering Collage, Saidabad, Hyderabad. H.No.9-8-164/4, Maruthi Nagar, Santhosh Nagar, Hyderabad - 500 059. Cell: 8555943777.
..... Opponent No.3 & 5

WHEREAS Gowri Renuka Chit Funds Private Limited, Sangareddy has instituted a dispute against you for recovery of an amount of Rs.4,25,963/- towards due of chit installments. You are hereby summoned to appear in the above Chit Registrar in person or by a pleader duly instructed and able to answer all material questions relating the dispute on 21/09/2023 (Thursday) by 11:00 AM and you are directed to appear before the above Chit Registrar.

Take notice that in default of appearance on the day before mentioned the dispute will be heard and determined in your absence.

//BY ORDER OF THE DY. REGISTRAR OF CHITS//
VILAS SHASTRY
ADVOCATE SANGAREDDY
Cell 9849613240

SUMMONS FOR THE APPEARANCE OF THE OPPONENT BEFORE THE HON'BLE DY. CHIT REGISTRAR/ARBITRATOR AT PATANCHERU
(Application for reference of a Dispute to Arbitration)
FILE NO.DR/CF/NO 477 OF 2022

Between:-
Gowri Renuka Chit Funds Private Limited, Sangareddy. ....Disputant
AND
Mr. Ch.Raja Goud and 6 Others ...Opponents

To,
Mr. Chintalapally Raja Goud S/o Ch.Ashok Goud, Aged About: 30 Years, Occ; Business, R/o H.No.3-77, Vill: Turkapally, Narayanakhed Mandal, Sangareddy District - 502 287 Cell: 8688527278, 9502987274, 9553951553.
Mr. Vadithya Raju S/o V Bheemla Naik, Occ: Oparator (Artisan-II), Emp. ID: 05106354, Aged about: 29 Years, O/O The TSSPDCL, SS Thornal, Jogipet Division, Sangareddy District 502 270. R/o H No: 2-9, Madwar Thanda, Narayankhed Mdl, Sangareddy District - 502287. Cell: 8978998589, 9398748949.
Mr. Kulakarni Sai Krishna S/o K. Ramesh, Aged About: 27 Years, Occ; Secondary Grade Teacher, O/O The MPPS, Yelgoi, Manoor Mandal, Sangareddy District - 502 286. R/o H.No: 1-27/1/A, Venkatapur Vill, Narayank hed Mandal, Sangareddy District - 502286 Cell: 9666347529, 7729814311.
Mrs. Thukku Bai W/o U Pundlik D/o Ch.Narayana, Aged About: 36 Years Occ: 2nd ANMs (MPHA(F-II)), O/O The Primery Health Centre, Thurkapally Post & Vill, Narayana Khed Mandal, Sangareddy District - 502 287. R/o H No: 1-32, Thurkapally Vill, Ryakal Post, Narayankhed Mandal Sangareddy District - 502 286, Cell: 9652404691.
...Opponent No. 1, 3, 4 & 6

WHEREAS Gowri Renuka Chit Funds Private Limited, Sangareddy has instituted a dispute against you for recovery of an amount of Rs.7,38,950/- towards due of chit installments. You are hereby summoned to appear in the above Chit Registrar in person or by a pleader duly instructed and able to answer all material questions relating the dispute on 21/09/2023 (Thursday) by 11:00 AM and you are directed to appear before the above Chit Registrar.

Take notice that in default of appearance on the day before mentioned the dispute will be heard and determined in your absence.

//BY ORDER OF THE DY. REGISTRAR OF CHITS//
VILAS SHASTRY
ADVOCATE - SANGAREDDY.
Cell: 9849613240.

IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE AT SANGAREDDY
O.S.NO. 1408 OF 2021

Between:
Kummari Yadamma ....Plaintiff
AND
Kummari Shivamma and others ....Defendant No. 1 to 20

NOTICE

To,
1. Kummari Shivamma W/o. Mallaiah, Age: 75 yrs, Occ: Nil, R/o. Yellakonda Village, Nawabpet Mdl, Vikarabad District (defendant no. 1)
2. K.Manjula W/o. Bala Raju D/o.Sathaiah, Aged about 35 years, Occ: House Hold, R/o. H.No.3-4-39, Near Basaweshwara Temple, Sadasivapet Town and Mandal, Sangareddy District (defendant no.3)
3. Kummari Anil Kumar S/o.Late Yellaiah, Aged major, Occ: Student, R/o.Ekmamidi Village, Nawabpet Mdl, Vikarabad District (defendant no.6)
4. Boini Srinivas S/o. Balaiah, Aged about 40 years, Occ: Agriculture, R/o.H.No.6-38/3,, Peddapur village, Sadasivapet Mandal, Sangareddy District (defendant no. 10)
5. Enkapally Latha W/o. Shiva Kumar, Aged about 34-years, Occ: House Wife, R/o. Nagsanpally, Peddapur village, Sadasivapet Mdl, Sangareddy District. (defendant no.15)
6. Deshpande Naresh S/o. D.Suresh, Aged about 30 years, Occ: Business, R/o. H.No.4-4-56, Rammandir, Sadasivapet Town, Sangareddy District. (defendant no.17)
7. Akula Anitha W/o. Venkatesh, Aged about 40 years, Occ: House Wife, R/o. H.No.4-7-25/9/2A, Balajinagar, Sangareddy town and District. (defendant no. 18)
8. Kothagolla Sathaiah Yadav S/o. Late Laxmaiah Aged about 46 years, Occ: Agrl, R/o. H.No: 2-1-93, Gollakheri, Sadasivapet Town and Mandal, Sangareddy District (defendant no.19)

It is hereby informed that the above plaintiff herein have filed a suit for partition and separate possession in respect of the suit schedule property against you all in the above referred 22/09/2023 at 10.30 AM for court and the same is posted to your appearance. If you fail to appear before the Court on the said date, the matter will be decided Ex-parte.

// BY ORDER OF THE COURT//
K.RUKMA REDDY
ADVOCATE
SANGAREDDY
Cell: 9494985369

సిద్దిపేటకు వచ్చిన బుల్లెట్ స్పీడ్ రైలు

- స్వాగతం పలికిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



సిద్దిపేట రైలు కల నెరవేరింది. రైలు నిర్మాణ పనులు దాదాపుగా పూర్తి చేసుకుని ఇప్పటికే ట్రయల్ రన్స్ పూర్తి చేసుకున్నారు అధికారులు. దానిలో భాగంగానే బుధవారం సిద్దిపేట నర్సాపూర్ రైల్వే స్టేషన్ కు బుల్లెట్స్ స్పీడ్ రైలు దూసుకొచ్చింది. ఈ సందర్భంగా రైల్వే శాఖ అధికారులు మిట్టపల్లి వద్ద ఉన్న రైల్వే గేటును మూసివేసి వాహనదారులు అటూ ఇటూ వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. బుల్లెట్ స్పీడ్ తో దూసుకొచ్చిన రైలుకు నరసాపూర్ స్టేషన్ వద్ద సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేటకు రైలు రావాలన్న 60 సంవత్సరాల కళ గత ప్రభుత్వాల హయంలో నెరవేరలేదని అది కేవలం బిఆర్ఎస్ హయాంలో కేసీఆర్ కృషి, మంత్రి హరీష్ రావు చొరవతోనే సాధ్యమైందని అన్నారు. బుల్లెట్ స్పీడ్ రైలు ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తి కావడంతో ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్స్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ టీచర్లకు మద్దతు తెలిపిన సర్పంచ్

నవతెలంగాణ-తొగుట



అంగన్వాడీ టీచర్, హెల్పర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు,తుక్కాపూర్ సర్పంచ్ చిక్కుడు చంద్రం డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ కార్యా లయంలో వద్ద అంగన్వాడీ లు చేస్తున్న సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గత కొన్నేళ్లుగా అంగన్వాడీ టిచర్లు ఎంతో పనిచేస్తున్నా రని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టిచర్లు,ఆయాలు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటు కోసం శంకుస్థాపన

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండల పరిధిలోని వీరన్నపేట గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ఏర్పాటు కోసం బుధవారం ఎంపీటీసీ ఎలికట్టె శివ శంకర్ గౌడ్ తో కలిసి సర్పంచ్ కొండపాక బిక్షపతి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గౌండ్ల వెంకటేశం, దొడ్డి కొమురయ్య కమిటీ అధ్యక్షులు బింగి చంద్రం, ఉపాధ్యక్షులు సుర్ణ శ్రీకాంత్, కార్యదర్శి గౌండ్ల సాయిబాబు, మేక రమేష్, చిగుళ్ల కరుణాకర్, చంద్రం, బైర లింగం, గౌండ్ల రామస్వామి, డోల్ బృందం అధ్యక్షులు బైర అనిల్ కుమార్, కురుమ సభ్యులు పాల్గొన్నారు.

మంత్రికి వినతిపత్రం ఇచ్చిన మత్స్యకారులు

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక మత్స శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కి గజ్వేల్ పట్టణ ముదిరాజ్ మత్సకారులు వినతి పత్రం అందివ్వడం అందజేశారు. బుధవారం జిల్లా మత్సశాఖ కార్యలయం నుండి 23 మంది సభ్యులకు స్కిల్ టెస్టు (వృత్తి నైపుణ్యత) పెట్టి అర్హులుగ గుర్తించి 2019 సంవత్సరం లో ప్రొసిడింగ్ కాపీ ఇచ్చారు. ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలు ,మత్సశాఖ నుంచి వచ్చే సహకార పథకాలు అందలేదన్నారు. కార్యక్రమంలో మత్సశాఖ గుర్తింపు కార్డులు కూడ గజ్వేల్ పట్టణ ముదిరాజ్ లకు ఇవ్వలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించి త్వరితగతిన న్యాయం చేయాలని మంత్రిని ఫిషరీస్ జిల్లా అధికారి.ని కోరారు.ఈకార్యక్రమంలో గుంటుకు సామి ,కేశమైన భాస్కర్, జంగం సుధాకర్, చిక్కుడు ప్రసాద్,రాజు,బాకీ నర్సింలు, కాళ్ళసాయి,గుంటుకు నర్సింగ్,కనకరాజు,చిక్కుడు శేఖర్ తదితరులు పాల్గొన్నారు

గీత కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మద్దూరు



మండలంలోని మర్మముల గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఉత్కం చంద్రమౌళి గౌడు ఇటీవల ప్రమాదవశాత్తుతో తాడిచెట్టుపై నుండి పడి మృతి చెందడంతో మృతుని కుటుంబాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ పరామర్శించి మృతుని కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, అదేవిధంగా దూళ్మిట్ట మండలంలోని బైరాన్ పల్లి గ్రామానికి చెందిన గొర్ల వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో మృతిని కుటుంబాన్ని పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్ , ఎంపిటిసి నందన బోయిన నర్సింలు, గ్రామ శాఖ అధ్యక్షుడు కూస రాజు, నాయకులు ఉత్కం నాగరాజు, కనకయ్య, బత్తిని సిద్దులు, నరసయ్య, నాగపురి రవి, చింతల వేణు, ఉదయ్ కుమార్, గుండె అజయ్, బాబు , తదితరులు పాల్గొన్నారు

బ్యాంకింగ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

- ఏపీజీవీబీ బ్రాంచ్ మేనేజర్ అనిల్

నవతెలంగాణ-దౌల్తాబాద్



గ్రామాల్లోని ప్రతీ ఒక్కరు బ్యాంకింగ్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీబీ దౌల్తాబాద్ బ్రాంచ్ మేనేజర్ అనిల్ అన్నారు. మండల పరిధిలోని ముబారాస్ పూర్ గ్రామంలో బ్యాంకింగ్ సేవల పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. మ్యాజిక్ షో ఏర్పాటు చేసి బ్యాంకింగ్ సేవల పట్ల గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ అనిల్ మట్లాడుతూ వ్యక్తిగత ప్రమాద బీమా, జీవిత భీమా,పంట రుణాలు,మహిళ సంఘాల రుణ సదుపాయాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాదగిరి, ఎంపీటీసీ తిరుపతి, బ్యాంక్ సిబ్బంది అజయ్,ప్రభాకర్ తో పాటు లక్ష్మికవిత పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ

నవతెలంగాణ-గజ్వేల్



జాతీయస్థాయి కరాటే పోటీలలో గజ్వేల్ విద్యార్థులు సత్తా చాటారు. సెప్టెంబర్‌లో 8, 9, 10, 11వ తేదీల్లో రాజస్థాన్‌లో నిర్వహించిన జాతీయస్థాయి పోటీలలో కరాటే బుడోకాన్ అసోసియేషన్ చెందిన విద్యార్థులు ప్రతిభ చూపినట్లు సిద్దిపేట జిల్లా కార్యదర్శి యస్. నరేష్ తెలిపారు. నలంద హై స్కూల్ చెందిన పి.దీక్షిత సిల్వర్ మెడల్, పి.నరసింహ బ్రౌన్ మెడల్ అదేవిధంగా జీనియస్ గ్రామర్ హై స్కూల్ చెందిన వి.వైష్ణవి బ్రౌన్ మెడల్ సాధించినట్లు తెలిపారు.



మెదక్ బంద్‌కు సహకరించొద్దు

నవతెలంగాణ-మెదక్

మెదక్ బంద్‌కు సహకరించకుండా, పూర్తిగా తిరస్కరి ంచాలని మెదక్ వాణిజ్య, వర్ధక సంఘం ప్రతినిధులకు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు యం. గంగాధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి చెందిందన్నారు. గత నెలలో సీఎం కేసీఆర్ బహిం ంగ సభలో చెప్పిన విధంగా మెదక్ కు రూ.50 కోట్లు మిగతా మున్సిపాలిటీలకు రూ.20 కోట్లు, ప్రతి గ్రామానికి రూ. 15 లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా ఏడుపాయల అభివృద్ధికి 100 కోట్లు మంజూరు చేస్తూ జీవో జారీ చేయడం జరిగిందన్నారు. మెదక్ కు మెడికల్ కాలేజీ మంజూరు చేయడం జరిగిందని 2024 లో తరగు తులు ప్రారంభం అవుతాయన్నారు. మెడికల్ కాలేజీ కోసం రాజ్ పల్లి శివారులో 890 సర్వే నెంబర్లు 33 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. 33 జిల్లాలలో మెడికల్ కాలేజీ లను మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కిందన్నారు. మంత్రి హరీశ్‌రావు ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులది కాదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి లను విమర్శిస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. ఈ సమావేశంలో కోఆప్షన్ సభ్యులు ఉమర్, మెదక్ వైస్ ఎంపీపీ మార్గం ఆంజనేయులు, బిఆర్ఎస్ నాయకులు లింగారెడ్డి, రాగి అశోక్, చింతల నర్సింలు, దివాకర్, జుబేర్, కిషన్, బాలరాజు, నారాయణ, కిరణ్, నవీన్, చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితుల స్థలాన్ని పరిశీలించిన తహసీల్దార్



నవతెలంగాణ-కొల్చారం

మండలంలోని అప్పాజీపల్లి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు కోల్పోయిన బాధిత రైతుల స్థలాన్ని బుధవారం తహశీల్దార్ గఫ్ఫార్ స్థానిక సర్పంచ్ ఝాన్సీలక్ష్మీ యాదగిరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ గఫ్ఫార్ మాట్లాడారు. గత మూడు సంవత్సరాల క్రితం మెదక్- నర్సాపూర్ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా అప్పాజీపల్లి గ్రామానికి చెందిన దాదాపు 20 మంది రైతులు భూములను కోల్పోయారని తెలిపారు. ఇందుకోసం బాధిత రైతులకు న్యాయం చేసేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థలాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడటం జరిగిందన్నారు. ఆయన వేంట ఆర్ఐ ప్రభాకర్, సర్వేయర్ అనురాధ, వెంకట్ గౌడ్ తదితరులు ఉన్నారు.

నిజాంపేట నూతన ఎంపీడీవోగా జగదీశ్వర్

నవతెలంగాణ-నిజాంపేట



నూతన ఎంపీడీవోగా జి. జగదీశ్వర్ బుధవారం బాధ్యత లు చేపట్టారు. పాప న్నపేట మండ లం నుంచి బదిలీపై ఆయన ఇక్కడకు వచ్చారు. అనంతరం ఎంపీ డీవో కార్యాలయంలో సిబ్బ ందితో సమావేశం ఏర్పాటు చేసి వివరాల అడిగి తెలు సుకు న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేందర్, ఏపీవో శ్రీనివాస్, టెక్ని కల్ అసిస్టెంట్ రవితేజ, మమత, శశిరేఖ, పంచాయతీ కార్యదర్శులు అరిఫ్ హుస్సేన్, చంద్రహాస్, నరసింహారెడ్డి, కవిత, ప్రేమ, గీతాంజలి, ఫీల్డ్ అసి స్టెంట్ ఆపరేటర్స్ ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది వినయ్, శ్రీనివాస్ ఉన్నారు.

మృతుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల చేయూత



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన గుమ్ముల రాజు (29) అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు.ఈ విషయాన్ని తెలుసుకున్న నందగోకుల్, నస్కల్, రాంపూర్, నగరం గ్రామాలకు చెందిన తన పదో తరగతి క్లాస్మేట్స్ స్నేహితులు రూ.33 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని రాజు కుటుంబానికి అందజేశారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. అలాగే వారి కుటుంబానికి ఎల్లవేళలా తమ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో ఐదోరోజు నిరాహార దీక్ష..



నవతెలంగాణ-సంగారెడ్డి

సామాజిక ఉద్యమాల పితామహుడు మందకృష్ణ మాదిగ ఆదేశాలతో సంగారెడ్డిలోని సమతాస్థల్ వద్ద 5వ రోజు రిలే నిరాహార దీక్షలను గంగేరి శ్రీనివాస్ మాదిగ ప్రారంభించారు. కాలయాపన చేస్తే మాదిగల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. ఈ సందర్భంగా గంగేరి శ్రీనివ ాస్ మాట్లాడుతూ.. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు కట్టుబడి ఉన్నామంటున్న బిజెపి కాలయాపన చేయకుండ సరైంది కాదన్నారు. సత్వరమే ప్రస్తుత ప్రత్యేక పార్లమెంటు సమావే శంలోనే బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. కాలయాపన చేస్తే మాదిగల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. దీక్షకు సంఘీభావం తెలిపిన వారిలో ఉదయ్ భాస్కర్, కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ, చిత్తరి యాదగిరి బేడ బుడుగ జంగం రాష్ట్ర ప్రచార కార్యదర్శి, , జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాట్లాడుతూ.. ఎమ్మార్పియస్ డిమాండ్ న్యాయమైనదే అన్నారు. జనాభా దామాషా ప్రకారం ఎవరికి దక్కాల్సిన వాటా వారికి న్యాయబద్ధంగా దక్కాల్సిందేనన్నారు. అందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. త్వరలో తవ ం ప్రభుత్వం వస్తుందని.. దేశవ్యాప్తంగా ఉన్న అనేక సమస్యలను పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బొర్ర బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి, మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ, సంగారెడ్డి జిల్లా కన్వీనర్, మా తంగి చిరంజీవ, సంగారెడ్డి జిల్లా కో కన్వీనర్, సడాకుల కృష్ణ మాదిగ రాష్ట్ర నాయకులు డా: సంగమేశ్వర్ మాదిగ సీనియ ర్ నాయకులు, మచ్కురి సాయిలు మాదిగ హత్నూర మండలం, రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు

గొంతు కోసి ఒకరి హత్య

బైంసాకు చెందిన వ్యక్తిగా గుర్తింపు



నవతెలంగాణ -పటాన్‌చెరు

గొంతు కోసి ఒకరిని దారుణంగా హత్య చేసిన ఘటన పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిల ోగల ఇస్నాపూర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బైంసా, నిర్మల్ జిల్లాకు చెందిన నదీమ్ (28) హైదరాబాద్ లోని టోలిచౌక్‌లో గల తన అక్కను చూసేందుకు అన్నతో కలిసి మంగళవారం టోలిచౌకి వచ్చారు. కాగా అదే రోజు రాత్రి 7 గంటల సమ యంలో బయటికి వెళ్లి వస్తానని బైక్ పై వెళ్లాడు. రాత్రి 9 గంటల సమయంలో తండ్రి కరీం ఫోన్ చేసి ఎక్కడ ఉన్నావు అడగ్గా.. రింజిం దాబా వద్ద భోజ నం చేస్తున్నట్టు చెప్పాడు. అటు తర్వాత ఫోన్ చేస్తే కలవలేదు. కాగా మధ్య రాత్రి రెండు గంటల సమయంలో మండలంలోని ఇస్నాపూర్ శివా రు లో గల శిల్పా వెంచర్ జాతీయ రహదారి పక్క న ఒకరు మృతి చెంది ఉన్నట్లు 100 కాల్ నుంచి వచ్చిన సమాచారం మేరకు పటాన్‌చెరు పోలీ సులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలిం చారు. రోడ్డు పక్కన గొంతు కోసి హత్య చేసినట్టు గుర్తించా రు. మృతున్ని పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యులకు సమా చారం ఇచ్చారు. మృతుడి తండ్రి కరీం ఫిర్యాదు మేరకు సీఐ లాలూ నాయక్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని పంచాయతీ కార్యదర్శులు వివిధ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మునిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి హరి నందన్‌రావు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవా రం పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామాల్లో హార్టికల్చర్, అవెన్యూ ప్లాంటేషన్, ఇంకుడు గుంతల నిర్మాణం వంటి పనులపై కార్యదర్శులకు



మార్గదర్శకాలు తయారు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో అంజలీదేవి, ఏపీవో యాదగిరి, ఆయా గ్రామాల కార్యదర్శిలు పాల్గొన్నారు.

ఆడపిల్ల.. ఇంటికి మహాలక్ష్మితో సమానం



నవతెలంగాణ- చేగుంట

ఆడపిల్ల ఇంటికి బరువు కాదని ఆడబిడ్డ పుట్టిందంటే ఇంటికి మహాలక్ష్మి అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాల గణేష్ అన్నారు. చేగుంట పట్టణ కేంద్రనీకి చెందిన మహమ్మద్ హబీబాబేగం, పొట్టి కనకవ్వలకు ఆడబిడ్డ జన్మించడంతో బుధవారం తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్, అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కత్తి కార్తీకగౌడ్ ఆదేశాల మేరకు ఇంద్ర మ్మ తోపుట్టు కార్యక్రమంలో భాగంగా పోస్టల్ ఫిక్స్ డిపాజిట్ కింద రూ.5000, వీరి కుటుంబాలకు అందజే శారు.. అనంతరం కత్తి కార్తిక గౌడ్ ఫోన్లో విలేకరులతో ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంగన్వాడి కార్యకర్తలకు తాము సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్టు తెలిపారు. తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం టీచర్లకు హెల్పర్లకు జీతాలు పెంచా లని, వారికి ఎక్స్గ్రేషియా మరింత పెంచాలని, వర్క్ లోడు తగ్గించాలని, కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు వారి డిమాండ్లను తక్షణమే స్పందించి అంగన్వాడి కార్యకర్తలకు, హెల్పర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాండ్ల రమేష్, లింగం, బాలేష్, రవీం దర్, భీమగారి కిషన్ ,బిక్షపతి, అబ్దుల్ కుర్షిత్ ఖాన్, మహ మ్మద్ ముజీబ్, టీపీసీసీ మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కర్నాల శ్రీనివాసరావు, సాయితేజగౌడ్, మల్లేశం పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థి సహకారం.. ప్రస్తుత విద్యార్థులకు ప్రోత్సాహం

నవతెలంగాణ-టేక్మాల్

పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థి సహకారంతో నగదు బహుమతి అందజేశారు. మండల పరిధిలోని పాల్వంచ గ్రామానికి చెందిన శివకుమార్ గతంలో గన్నారం పాఠశాలలో పదోతరగతి వరకు చదివి.. జీవితంలో స్థిరప డ్డాడు. కాగా తాను చదివిన పాఠశాలలోని విద్యార్థులకు ఏదో రకంగా ఆర్థిక సాయం అందించాలని కుతూహలంతో, 10వ తరగతిలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులైన, విద్యార్థులకు ఆర్థిక సాయం అందించారు. అందులో భాగంగానే 2022-23 సంవత్సరంలో పదో తరగతిలో మొదటి శ్రేణిలో ఉత్తీర్ణులైన మహేశ్వరి 9.3/10కి, కస్తూరి 9.2/10, ఏ వైష్ణవి 9/10 విద్యార్థులకు ఆర్థిక సాయం అందించాడు. ప్రథమ బహుమతిగా రూ.2000, ద్వితీయ, తృతీయ బహుమతుల ుగా వేయి రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ.. తాను ఈ



పాఠశాలలో చదివి ఎంతో జ్ఞానం పొందాను కాబట్టి.. తన వంతుగా పాఠశాల విద్యార్థులకు సాయం చేశానన్నాం . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సం జీవయ్య, పాఠశాల చైర్మన్ శాంతయ్య, సర్పంచ్ గౌతమ్, పాఠశాల ఉపాధ్యాయులు వరప్రసాద్, శ్రావణ్ కుమార్ రమేష్ గౌడ్, ముస్లిం బేగం, భూకరేష్, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



దళిత బంధుకు 'తిప్పనగుల్ల' గ్రామం ఎంపిక

నవతెలంగాణ-నిజాంపేట

దళితబంధు కోసం మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామాన్ని ఎంపిక చేయడం పట్ల గ్రామ దళిత సోదరులందరూ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా వచ్చే ఎన్నికల్లో తమ కుటుంబ సభ్యులందరం ఎమ్మెల్యేకే అండగా ఉంటామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. భారీ మెజార్టీతో ఆమెను గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ తీర్మాన పత్రాన్ని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేశెట్టి సిద్ది రాములు, సర్పంచ్ చంద్రవర్ధిని యాదగిరి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు అమర సేన రెడ్డి, ఉప సర్పంచ్ మురళి, వార్డు సభ్యులు గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డిశెట్టి రవీందర్ గ్రామస్తులు పాల్గొన్నారు.



అంగన్వాడీ సెంటర్‌లను తెరిపించిన సీడీపీఓ

నవతెలంగాణ-నిజాంపేట

గత మూడు రోజుల నుండిఅంగన్వాడీ టీచర్లు, ఆయాలు, సమ్మెలో పాల్గొంటున్నందున అంగన్వాడీ సెంటర్లకు తాళాలు వేయడం జరిగింది. దీంతో బుధవారం చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ స్వరూప నిజాంపేట మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్ల తాళాలను తీపించి అంగన్వాడి సెంటర్‌ను తెరిపించారు.



మంచి నాయకుడు వస్తే.. మంచి సమాజం ఏర్పడుతుంది

నవతెలంగాణ-టేక్మాల్

మంచి నాయకుడు వస్తే.. మంచి సమాజం ఏర్పడుతుందని.. తద్వారా దేశాభివృద్ధి జరుగుతుందని ఆందోల్ ఆర్డీవో పాండు అన్నా రు. మండల పరిధిలోని బోడ్మట్‌పల్లి పోలింగ్ బూత్ 81, ఎల్లంపల్లి, పోలింగ్ బూత్62, తంప్లూర్, పోలింగ్ బూత్‌లు 52, 53, టేక్మాల్ పోలింగ్ బూత్లలో64లోని పోలింగ్ కేంద్రాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. మంచి నాయకుడు ఉంటే మంచి సమాజం ఏర్పడుతుందని, మంచి సమాజం ఉంటే దేశ భవిష్యత్తు మారుతుందని.. కాబట్టి దేశ భవిష్యత్‌ను మార్చే సత్తా ఒక్క ఓటుకు మాత్రమే ఉన్నదన్నారు. ఓటును దుర్విని యోగం చేసుకోకుండా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో టేక్మాల్ మండల తహశీల్దార్ మల్లయ్య, ఆర్ఐ సాయి శ్రీకాంత్, పోలింగ్ బూత్ లెవెల్ బీఎల్ఓలు, అధి కారులుసూపర్వైజర్‌లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సీఎం రిలీఫ్ పండ్ నిరుపేదలకు వరం

నవతెలంగాణ-తొగుట

సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని గుడికందుల గ్రామానికి చెందిన తుంకుంట్ల సువర్ణ రూ. 25 వేల చెక్కును సర్పంచ్ గంగని గళ్ళ మల్లయ్యతో కలిసి అందిం చారు. చింత బైరెడ్డి,భూపాల్ రెడ్డి, ఆర్.బైరరెడ్డి, ఉప్పరి కమలాకర్, కృష్ణరెడ్డి, యాదవ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, డి.కృష్ణ, యోహాన్ పాల్గొన్నారు.

ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలి

నవ తెలంగాణ - సిద్దిపేట

జిల్లాలోని టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ పాఠశాల, కళాశాలలో పనిచేస్తున్న ఔ ట్ సోర్సింగ్ ఉద్యోగులు బుధవారం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని కోరుతూ ఆర్సిఓ నిర్మలకు వినతి పత్రాము అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు.

ఆయుష్మాన్‌తో అందరికీ రక్ష

నవతెలంగాణ-అక్కన్నపేట

ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ఏఎన్ఎం సారమ్మ అన్నారు. బుధవారం గౌరవెల్లి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్గాన్ డొనేషన్, బ్లడ్ డొనేషన్, వ్యాధుల నిర్ధారణ పరీక్షలు, ఇతర ఏ అనారోగ్య సమస్యలైనా సరే ఆయుష్మాన్ భారత్ ద్వారా మేలు కలుగుతుందని అన్నారు. కాబట్టి ప్రతి ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి విజయ, ఏఎన్ఎం సుజాత, హెల్త్ అసిస్టెంట్ కొమురయ్య, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

నవతెలంగాణ -దుబ్బాక

ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయడం జరుగుతుందని, గ్రామీణ ప్రజలకు సైతం మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వాలు పని చేస్తున్నాయని, ప్రజలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి కోరారు. బుధవారం దుబ్బాక పురపాలిక పరిధిలోని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన 'ఆయుష్మాన్ భవ:' అన్న కార్యక్రమం పై అవగాహన కల్పించారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ మాట్లాడారు. ప్రజలకు ఏమైనా అనారోగ్య సమస్యలుంటే ప్రైవేటుకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యసేవల్ని వినియోగించుకోవాలని సూచించారు.16వ వార్డు కౌన్సిలర్ దేవుని లలిత చంద్రయ్య, సిబ్బంది పలువురున్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో ఓటరు అవగాహన

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో బుదవారం భుత్ లెవల్ అధికారులు విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు.ఓటర్ నమోదు, ఓటర్ మార్పు కోసం చేసుకోవలసిన దరకస్తుల పైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ బెన్ శలోం ,కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ కుమార్ , రెవెన్యూ అధికారులు పాల్గోన్నారు.

సాయి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో సాయికుమార్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న డీసీసీ డైరెక్టర్ తుంకుంట నర్సారెడ్డి ,స్థానిక ఎంపిటిసి కవితా శ్రీనివాస్ రెడ్డి, గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన కానిస్టేబుల్ సత్యనారాయణ లు బుధవారం సాయి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మాజీ పిఏసీఎస్ ఛైర్మెన్ నరేందర్ రెడ్డి, నాయకులు గల్ రెడ్డి, మండల కో ఆప్షన్ ఎక్బాల్, ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు బింగి మల్లేశం, వార్డు సభ్యులు కొంపల్లి మహేష్,బత్తిని శ్రీనివాస్,పాండవుల ప్రశాంత్,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ కళాశాల

విద్యార్థినులను ప్రభుత్వం ఆదుకోవాలి

నవ తెలంగాణ సిద్దిపట కలెక్టరేట్

సిద్దిపేట జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం గురైన విద్యార్థులను ప్రభుత్వ ఆదుకోవాలని కోరుతూ బుధవారం రోజున జిల్లా సమకృత కార్యాలయంలో అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండంసంజీవ్ కుమార్ మాట్లాడుతూ చిన్న కోడూరు మండలం అనంత సాగర్ శివారులో అగి ఉన్న ఇసుక లారీ నీ వెనుక నుండి క్వాలీస్ ఢీ కొని ప్రమాద స్థలంలోనే ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు, మరో ఎనిమిది మంది సీరియస్ ఉన్నారు, క్వాలిస్ లో మొత్తం 11మంది విద్యార్థులు నితిన్ , గ్రీష్మ, నమ్రత ముగ్గురు ప్రమాద స్థలంలోనే మరణించారు. వీరంతా కరీంనగర్ లోని తిమ్మాపూర్ లో పరీక్ష రాసి సిద్దిపేట కు తిరుగు ప్రయాణంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విద్యార్థులతా సిద్దిపేట ఇందూర్ ఇంజనిరంగ్ కళాశాల విద్యార్థులని గుర్తించారు, ఇందుర్ కాలేజ్ విద్యార్థుల ప్రభుత్వం ఆదుకొని మృతుల కుటుంబాలకు 50 లక్షల వరకు నష్ట పరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు, మరియు ఇందుర్ కళాశాల యాజమన్యం విద్యార్థులకి నష్ట పరిహారం ఇవ్వాలని అన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి



అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం పద్మ





నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

అంగన్వాడీ టీచర్లు, ఆయాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని, సమ్మె చేస్తున్న వారిని ప్రభుత్వం బెదిరించడం సరైన పద్ధతి కాదని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం పద్మ అన్నారు. బుధవారం నాటికి అంగన్వాడీ టీచర్స్ ఆయాల సమ్మె మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ 'అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి. పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత సౌకర్యాలు కల్పించాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలోని అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలి. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.10 లక్షలు, హెల్పర్లకు రూ. 5 లక్షలు చెల్లించాలి. వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలి. 60 సంవత్సరాల తర్వాత అంగన్వాడీ ఉద్యోగులు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి. ప్రమాద బీమా సౌకర్యం రూ. 5 లక్షలు చెల్లించాలి. గత నిబంధనల ప్రకారం ఎస్ఎస్సి అర్హత ఉన్న హెల్పర్లకు ప్రమోషన్ సౌకర్యం కల్పించాలి. సీనియారిటీని బట్టి వేతనంలో వ్యత్యాసం ఉండాలి. ఇంక్రిమెంట్ సౌకర్యం కల్పించాలి బిఎల్ డ్యూటీలు రద్దు చెయ్యాలి. ఐసిడిఎస్కు సంబంధం లేని పనులను చేయించకూడదు. ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచి, బలోపేతం చేయాలి' అని అన్నారు. లక్ష్మి, కళావతి, బాలవ్వ, శాంత, హేమలత, బాలమని, భాగ్య, తిరుమల, అనిత, అంజమ్మ, శంకరవ్వ, రాధ పాల్గొన్నారు.

నవ తెలంగాణ- దుబ్బాక: సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల కేంద్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె 3వ రోజుకు చేరిన సందర్భంగా ఐసిడిఎస్ కార్యాలయం నుండి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి క్యాంప్ కార్యాలయం వరకు భారీ సంఖ్యలో ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎంపీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు జి. భాస్కర్ మాట్లాడుతూ, అంగన్వాడి ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కోసం తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ఎంపీ హామీ ఇవ్వడం జరిగిందన్నారు.వీరి సమస్యలను వెంటనే పరిష్కరించి న్యాయం చేయాలని కోరడం జరిగిందని తెలిపారు.ఇతర రాష్ట్రాల మాదిరిగా అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించి ,హెల్త్ కార్డు, బోనస్ ,రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కు రూ.10 లక్షలు ,ఆయాకు రూ.5 లక్షలు, రిటైర్మెంట్ తనంతరం వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని కోరడం జరిగిందని వివరించారు. సిఐటియు దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపల్లి భాస్కర్,నాయకులు సాజిద్, భగవాన్,అంగన్వాడి యూనియన్ జిల్లా కోశాధికారి జి పద్మ,నాగరాణి, విజయ, జ్యోతి, భూలక్ష్మి బసవరాణి ,ఎల్లవ్వ ,లక్ష్మి, రమ, పున్నమ్మ ,నసీమా ,బుజ్జమ్మ పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట: తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ ల సమ్మె 3వ రోజుకు చేరు కుంది. బుధవారం తహసీల్దార్ కార్యాలయం అంగన్వాడీ టీచర్లు, ఆయాలు సమ్మె చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ముందు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా వెట్టి చాకిరి చేయిస్తుందని విమర్శిం చారు. కనీస వేతనం రూ.25 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీ తిచర్ల పై పని భారం మోపుతున్నారని వేతనాలు పెంచడం లేదని ఆరో పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టిచర్లు అనిత,మాధవి,శ్యామల,వీణా,జ్యోతి, స్వప్న, దేవమ్మా,లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ రాయపోల్: అంగన్వా డీల సమస్యలను గుర్తించి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేసి, అంగన్వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రచార కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కత్తి కార్తీకగౌడ్ అన్నారు.



అంగన్వాడి ఉద్యోగుల నిరవధిక సమ్మెకు మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ సందర్భంగా ఆ మె మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిరవధిక సమ్మె చేస్తుండగా ప్రభుత్వం, అధికారులు వారి పై ఉక్కు పాదం మోపుతూ వారినీ బెదిరింపులకు పాల్పడడం సమంజసం కాదన్నారు. పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవచ్చని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రమే నిదర్శనమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా స్వరాష్ట్రం కోసం పోరాడే రాష్ట్రం సాధించేవరకు ఉద్యమించిన సంగతి మర్చిపోరాద న్నారు. ఉద్యోగుల సమస్యల కోసం అంగన్వాడి టీచర్లు పోరాటం చేస్తే ఐసిడిఎస్ శాఖకు సంబంధంలేని వ్యక్తులతో కేంద్రాల తాళాలు పగలగొట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. అంగన్వాడి ఉద్యోగులు గొంతెమ్మ కోరికలు అడగడం లేదని పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఆయాకు 5 లక్షలు, టీచర్లకు 10 లక్షలు ఇవ్వాలని, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారని వాటిని పరిష్కరించకపోగా వారిపై బెదిరింపులకు పాల్పడడం సరైనది కాదన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలలో అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని, 2018 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన వేతనాలు టీచర్లకు 1500, ఆయాలకు 750 వెంటనే అందించాలన్నారు. ప్రభుత్వం చెల్లించాల్సిన ఏరియర్స్ తో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో ఎలాంటి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఎలాంటి సర్వేలు నిర్వహించిన అంగన్వాడి ఉద్యోగులను భాగం చేస్తూ పని ఒత్తిడి కలిగిస్తున్నారని, వాటిని తగ్గించాలని అంగన్వాడీలపై నిర్బంధం వీడి వారితో చర్చించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఆయుష్మాన్ భవ ప్రారంభం

నవ తెలంగాణ - సిద్దిపేట

హెల్త్ వెల్నెస్ సెంటర్స్‌లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, బస్తీ దవాఖానలలో, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఆయుష్మాన్ భవ కార్యక్రమం ప్రారంభించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాశీనాథ్ తెలిపారు. బుధవారం 12 గంటలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వర్చువల్ గా కార్యక్రమాన్ని ఢిల్లీలో ప్రారంభించారు. జనరల్ ఆస్పత్రి సిద్దిపేటలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వినోద్ బాబ్జి ఆధ్వర్యంలో హాస్పిటల్ సూపర్నెంట్ డాక్టర్ కిషోర్, ఆర్ ఎం ఓ డాక్టర్ చంద్రశేఖర్ సమక్షంలో ఆయుష్మాన్ భవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ మీనా, డాక్టర్ ముదస్సిర్, డిపిఓ సాయిబాబా, సత్యనారాయణ, డి.రాజేందర్, వెంకటరమణ పాల్గొన్నారు.

కోవర్టులు మీరే..

నవతెలంగాణ- దుబ్బాక: టీపీసీసీ ప్రచార కమిటీ మెంబర్, అధికార ప్రతినిధి, కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ నాయకురాలు కత్తి కార్తీకగౌడ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు, పనితీరుకు ప్రజల్లో వస్తున్న విశేష ఆదరణను చూసి ఓర్వలేకే ఆమెపై చెరుకు శ్రీనివాస్ రెడ్డి వర్గం విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్ణాల శ్రీనివాస్ రావు మండిపడ్డారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న కత్తి కార్తీక గౌడ్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటని, ఈ దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.బుధవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని కత్తి కార్తీక గౌడ్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం గత 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న అసలు సిసలైన కరుడుగట్టిన కాంగ్రెస్ నాయకులం మేమేనని స్పష్టం చేశారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డియే బిఆర్ఎస్ కోవర్టు అని ఆరోపించారు. కత్తి కార్తీకగౌడ్ రాక ముందుకు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలహీనంగా ఉండేదని ఆమె వచ్చాకే నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో పార్టీకి బలం పెరిగిందని వివరించారు. కత్తి కార్తీక ను నేరుగా ఎదుర్కొనే దమ్ము లేకే ఇలాంటి చిల్లర విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.కత్తి కార్తీక కే దుబ్బాక టికెట్ వస్తుందని, దుబ్బాకలో ఎగిరేది కాంగ్రెస్ జెండా యేనని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నాయకులు ఐరేని సాయి తేజ గౌడ్,భూపాల్ గౌడ్,ప్రసాద్,జాగ స్వామి,శ్రీనివాస్,మల్లేశం,ప్రసాద్ పాల్గొన్నారు.

మార్కెట్ ఔట్సోర్సింగ్ సిబ్బంది నిరసన

నవ తెలంగాణ- గజ్వేల్ : జె ఏసి పిలుపు పిలుపు మేరకు వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం, గజ్వేల్ అవుట్ సోర్సింగ్ సిబ్బంది నల్లబ్యాడ్జి దరించి నిరసన తెలిపారు. మధ్యాహ్నం భోజనం సమయంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో చిప్పల యాదగిరి.గుండు పర్శరాములు.పెర్కా ప్రవీణ్ చుక్క నాగరాజు. తుమ్మ యాదయ్య. పోచమల్ల, ఒదయ్య. చీర్ల వెంకటేష్ పాల్గొన్నారు.

ఉచిత పశు వైద్య శిబిరం

నవ తెలంగాణ కొమురవెల్లి: మండలంలోని కిష్టంపేట గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పశు గణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ పి. విజయ సారధి బుధవారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 40 పశువులకు గర్భ కోసం వ్యాధి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసి125 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ , ఎంపీటీసీ లతోపాటు విజయ డైరీ చైర్మన్, వైద్య సిబ్బంది మనోహర్, కాజా పాష, గోపాల మిత్ర సాయిలు, మురళి తదితరులు పాల్గొన్నారు

మండల స్థాయి క్రీడలు ప్రారంభం

నవ తెలంగాణ -దౌల్తాబాద్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడలను ప్రారంభించిన సర్పంచ్ కేత కనకరాజు అనంతరం క్రీడాకాలను ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడు తుందని ఆమన్నారు. అందరు 14 అండర్ 17 గ్రూపుల లో 250 మంది విద్యార్థిని విద్యార్థులు హాజరు కావడం జరిగిందని తెలిపారు. అదే మాదిరిగా కబడ్డీ అండర్ 14 లో మాత్మ జ్యోతిరావు పూలే సాంఖ్య సంక్షేమ ఎనక బండి గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర , కబడ్డీ అండర్ 17 లో ఎం జె పి దౌల్తాబాద్, తెలంగాణ మోడల్ స్కూల్, కోకో అండర్ 14 మాత్మ జ్యోతిరావు పూలే సంక్షేమ వెనుకబడిన గురుకుల పాఠశాల, అండర్ 17 లో ఎం జె పి, టి ఎస్ ఎం ఎస్, వాలీబాల్ అండర్ 14 మాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమానికి గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంద్రుప్రియల్, అండర్ 17 మహాత్మ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమం గురుకుల పాఠశాల, తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం సంతోషకరమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు సామగ్రి అందజేత

నవతెలంగాణ-కోహెడ

మండలంలోని వింజపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బుధవారం స్ట్రీట్ కాష్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గోకరాజు రంగరాజు ఇంజనీరింగ్ కళాశాల సహకారంతో ఫ్యాన్స్, సైన్స్ ల్యాబ్ పరికరాలు, క్రీడా సామగ్రిని అందజేశారు.

అమృతవాటిక నిర్మాణంలో భాగస్వామ్యం కావాలి



నవతెలంగాణ- సిద్దిపేట

దేశ రాజధాని ఢిల్లీలో పవిత్ర అమృతవాటిక నిర్మాణ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నా మట్టి-నాదేశం కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని 9వ వార్డులో ఇంటింటికీ తిరుగుతూ గుప్పెడు మట్టిని లేదా గుప్పెడు బియ్యం సేకరించే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పత్రి శ్రీనివాస్ యాదవ్, చెంది సత్యనారాయణ, తొడుపునూరి వెంకటేశం, గోనె మార్కండేయులు, రాపల్లి శ్రీనివాస్, యాదన్ రావు, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, కిరణ్, భోగి శ్రీనివాస్, అరుణ, పద్మ సుగుణ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు ఆవు మృతి



నవతెలంగాణ-నంగునూరు

పిడుగుపాటుకు ఆవు మృతి చెందిన సంఘటన నంగునూరు మండల పరిధిలోని అంక్షాపూర్ గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. బాధితుడు, గ్రామస్తులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. అంక్షాపూర్ గ్రామానికి చెందిన పిల్లి పోచయ్య రోజు మాదిరిగానే తన వ్యవసాయ పొలం వద్ద సుమారు 80,000 రూపాయల విలువ చేసే ఆవును పశువుల పాకలో ఉంచి ఇంటికి వచ్చాడు. మంగళవారం అర్ధరాత్రి అకాల వర్షం, పిడుగు పడడంతో ఆవు మృతి చెందింది. ఎప్పటి మాదిరిగానే పోచయ్య తెల్లవారుజామున బావి వద్దకు వెళ్లి చూసేసరికి ఆవు మృతి చెంది ఉంది. పోచయ్య బోరున విలపిస్తూ ఉండడంతో పరిసర ప్రాంత రైతులు అక్కడికి చేరుకొని పోచయ్య కు ధైర్యం ఇచ్చి ఓదార్చారు. నిరుపేద రైతైన పోచయ్య ఆవు అకాల మృతితో ఆయన కుటుంబం రోడ్డున పడిందని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ అవధూత యాదయ్య మృతి చెందడంతో విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ పెడతల అమరేందర్ రెడ్డి బుధవారం మృతుని కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి సర్పంచ్ పెడతల ఎల్లారెడ్డి ద్వారా రూ.5 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సాతెల్లి జగన్, పెద్దింటి మహేందర్, మొగుళ్ళ భాస్కర్, నల్ల శ్రీకాంత్, సాతెల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొండపాక మండల జర్నలిస్టుల సంఘం నూతన కార్యవర్గం



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండల జర్నలిస్టుల సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నిమ్మ నరసింహరెడ్డి(మనం), ఉపాధ్యక్షులుగా గోనె రమేశ్(మన తెలంగాణ), ప్రధాన కార్యదర్శిగా దేవి కిరణ్(వార్త), కోశాధికారిగా జంజిరపు సంజీవ్(నవ తెలంగాణ), గౌరవ సలహాదారుగా చిలుముల వెంకటేశం(నమస్తే తెలంగాణ)లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు అంకిల్ల కనకా రెడ్డి, వడ్లకోండ శ్రీనివాస్, పాలడుగు బాల్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ గ్రామానికి చెందిన వల్లపు లక్ష్మయ్య (78) మంగళవారం రాత్రి మృతి చెందాడు. బుధవారం మర్కుక్ వివిధ పార్టీ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం గ్రామ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ రూ.5వేలు,మొర్సు శ్రీనివాస్ రెడ్డి రూ.5 వేలు,బీఆర్ఎస్ మర్కుక్ మండల పార్టీ అధ్యక్షులు మర్కుక్ కరుణాకర్ రెడ్డి రూ.5వేలు,రైతు బంధు సమితి మండలాధ్యక్షులు సాయిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రూ.5వేలు,ఎంపీటీసీ చైతన్య శంకర్ రెడ్డి రూ.5వేలు, మండల బిజెపి నాయకులు రూ. 5 వేలు,ఎర్రకుంట శ్రీనివాస్ రూ.5వేలు,తడిసిన వెంకట్ రెడ్డి రూ.2,500,ఎర్రకుంట పాండు రూ.2వేలు అర్థికసాయం అందజేశారు. వారితో పాటు సీనియర్ నాయకులు సాయిని మహేష్ , పాపోల్ల రాజు,రమేష్, ప్రవీణ్, నర్సింలు, చల్ల నాగరాజు, నర్సింలు, తదితరులున్నారు.

మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి



నవతెలంగాణ-బెజ్జంకి

వినాయక నవరాత్రోత్సవాలకు మండలంలోని అయా గ్రామాల్లో ఏర్పాటుచేసే మండపాల నిర్వహణకు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్ఐ నరేందర్ రెడ్డి బుధవారం హెచ్చరించారు. నిర్వహణదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం పోలీస్ శాఖ రుపోందించిన ప్రత్యేక పోర్టల్ యందు మండపాల వివరాలు నమోదు చేసి అనుమతి మేరకు ఏర్పాటు చేసుకోవాలని నిబందనలు ఉల్లంఘుస్తే చట్టపరమైన చర్యలు చేపడుతామని ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపారు.

ఉప్పరపల్లిలో అంగడి ప్రారంభం



నవతెలంగాణ-దౌల్తాబాద్

దౌల్తాబాద్ మండల పరిధిలో ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతనంగా కూరగాయల సంతను ప్రారంభించిన వైస్ ఎంపీపీ అల్లి శేఖర్ రెడ్డి సర్పంచ్ శ్రీ చిత్తారి గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి బుధవారం ఉప్పరపల్లి గ్రామంలో కూరగాయల అంగడిని ద్వారా చుట్టుపక్క గ్రామాల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వారన్నారు అదే మాదిరిగా గతంలో ఉప్పరపల్లి గువ్వలేగి పోన్ పల్లి గ్రామాలలో రైతులు పండించిన కూరగాయలను దౌల్తాబాద్ వెళ్లి అమ్మకు వచ్చి పరిస్థితి ఏర్పడేది అన్నారు కానీ ఈ కూరగాయల అంగడి ద్వారా రైతులు ఉప్పరపల్లి గ్రామంలో అమ్ముకోవడానికి వీలుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిషోర్ యాదవ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు లింగం గౌడ్, ఉమ్మడి మండల వ్యవసాయ పాలకవర్గ సభ్యులు రామ గౌని నాగరాజు గౌడ్ తోపాటు పాల్గొన్నారు.

చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



నవతెలంగాణ-మిరు దొడ్డి

చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. ఆటలో ఓడిన గెలిచిన విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని చాటుకోవాలని సూచించారు. సిద్ధిపేట జిల్లా అక్బర్ పేట-భూంపల్లి మండల కేంద్రంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో క్రీడలను ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రారంభించారు. కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ వెంకటయ్య, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కర చారి, ఎంపీపీ సాయిలు, జడ్పిటిసి రవీందర్ రెడ్డి, ఎంపీపీ గజ్జల సాయిలు జెడ్పిటిసి లక్ష్మి లింగం ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కర చారి సర్పంచ్ లు బార్ నరసింహులు , భాగ్యలక్ష్మి వెంకటయ్య శ్రీనివాస్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

చిరుధాన్యాలలో పోషక విలువలు



నవతెలంగాణ కొండపాక

చిరుధాన్యాలలో పోషక విలువలు, బలవర్ధకమైన ఆహారం అందుతుందని కుకునూరు పల్లి సర్పంచ్ పొల్కంపల్లి జయంతి నరేందర్ అన్నారు. బుధవారం కుకునూరుపల్లి అంగన్ వాడి కేంద్రంలో పోషణ మాస ఉత్సవాల్లో భాగంగా చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. తల్లులు, గర్భిణీలు, బాలింతలు చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. అంగన్ వాడి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ సంధ్య, ఎంపీటీసీ సభ్యులు భూములు గౌడ్, మెడికల్ ఆఫీసర్ ఫర్ జీనా బేగం ఆరోగ్య సిబ్బంది అంగన్ వాడి సిబ్బంది పాల్గొన్నారు.

కారుకు నిప్పంటించిన గుర్తు తెలియని దుండగులు



నవతెలంగాణ-మిరు దొడ్డి

ఇంటి ముందు నిలిపి ఉంచిన కారుపై గుర్తు తెలియని దుండగులు దుండగులు పెట్రోల్ పోసి నిప్పంటించారు. అర్ధరాత్రి ఒక్కసారిగా మంటలు ఎగిసిపడడంతో గ్రహించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామానికి చెందిన కరికే రాజశేఖర్ తన ఇంటి ముందు రోజు మాదిరిగానే కారును నిలిపి ఉంచడం జరిగిందన్నారు. అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు పెట్రోల్ పోసి నిప్పంటించారని వాపోయారు. మంటలు ఎగిసిపడంతో వెంటనే నిద్రలోంచి లేచి చూసేసరికి దట్టమైన మంటలతో కారు పూర్తిగా దగ్ధం కావడం జరుగుతుందన్నారు. మంటలను ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని తెలిపారు. గ్రామానికి చెందిన వ్యక్తులతో గత కొద్ది రోజుల క్రితం ఇంటి స్థలం విషయంలో గొడవ జరిగిందని అది దృష్టిలో పెట్టుకొని వారి చేసుంటారని బాధితులు ఆరోపిస్తున్నారు. కారు మంటలు పూర్తిస్థాయిలో దగ్ధం కావడంతో పోలీసులకు బాధితులు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మంటల్లో కాలిపోయిన కారును పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

జిల్లాలో 1,64,895 మంది రైతులకు రుణమాఫీ

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



నవతెలంగాణ-సిద్దిపట కలెక్టరేట్

సిద్దిపేట జిల్లాలో 1,64,895 మంది రైతులకు రూ.1271.22 కోట్ల రుణమాఫీ వర్తించనుందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు గరిమా అగర్వాల్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ కార్యాలయంలో బ్యాంకర్లు, వ్యవసాయశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. రైతు రుణమాఫీ 2018పై సమీక్షించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ శ్రీనాథ్, ఆదాస్, ఏఓలు, పిడి మెప్మా హనుమంతరెడ్డి, ఏపీజీవీబీ రీజినల్ మేనేజర్ ఆశాలత, యుబిఐ రీజనల్ హెడ్ వికాస్, ఎస్‌బిఐ ఆర్ఓ అధికారి జయంత్ , ఇతర బ్యాంకు అధికారులు, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి బ్యాంకర్ల కమిటీలో మంత్రుల సమీక్షకు ముందు నిర్ణీత గడువులోగా పెండింగ్‌ను పూర్తి చేయాలని, ఆదివారం నాటికి పరిస్థితిని మెరుగుపరచాలని లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్‌ను ఆదేశించారు.

మృతుల కుటుంబాలకు వైస్ ఎంపీపీ ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని లద్నూరు గ్రామానికి చెందిన మానేపల్లి నరసయ్య మృతి చెందడంతో మృతిని కుటుంబానికి వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం 5 వేలు,సర్పంచ్ జీడి కంటి సుదర్శన్ 2000 రూపాయల ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన ఇమ్మడి నరసయ్య మృతి చెందడంతో సర్పంచ్ 2000 రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నంద శ్రీనివాస్,ఉప సర్పంచ్ బెడద కుమారస్వామి, కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ కాసర్ల కనకరాజు, మానేపల్లి సత్తయ్య, మానపల్లి ప్రభాకర్, రాజు, జీడి కటి రవిరాజు, కాసర్ల రవి, తదితరులు పాల్గొన్నారు

బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడిగా కిష్టమ్మగారి సుభాష్ రెడ్డి నియామకం



నవతెలంగాణ- దుబ్బాక

బిజెపి దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు కిష్టమ్మగారి సుభాష్ రెడ్డి నియామకమయ్యారు.బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రఘునందన్ రావు చేతుల మీదుగా సుభాష్ రెడ్డికి ఈ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే రఘునందన్ రావు,జిల్లాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.బిజెపి నాయకులు అంబటి బాలేష్ గౌడ్, కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

15 16 ఎస్ జి ఎఫ్ క్రీడలు

నవతెలంగాణ-సిద్దిపేట: సిద్దిపేట (అర్బన్) మండలం ఎస్ జి ఎఫ్ క్రీడలు 15,16న స్థానిక డిగ్రీకాలేజీ మైదానం లో నిర్వహించబడునని ఎంఈఓ యాదవ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అండర్ 14, అండర్ 17 బాలురు, బాలికలకు కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ ఈవెంట్ లలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బాలికలకు సెప్టెంబర్ 15 న,బాలురకు సెప్టెంబర్ 16న నిర్వహించబడునని ఆసక్తి గల విద్యార్థులు హాజరు కావాలని సూచించారు.